


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 46 | ఆదివారం 15 - 02 -2026 | పేజీలు : 12 | వెల-3


## అమెరికాలో ఆచూకీ లేకుండా పోయిన భారతీయ విద్యార్థి

- అమెరికాలో ఉన్నత చదువులకు వెళ్లిన భారత విద్యార్థి అదృశ్యం
- కాలిఫోర్నియా బర్కిలీ యూనివర్సిటీ విద్యార్థి సాకేత్ మిస్సింగ్
- ఐదు రోజులుగా కొనసాగుతున్న గాలింపు చర్యలు.. లభించని ఆచూకీ
- రంగంలోకి దిగిన భారత కాన్సులేట్.. అధికారులతో సంప్రదింపులు


# శ్రీ మహానందీశ్వరస్వామి వారి దేవస్థానము

మహానంది నంద్యాల జిల్లా 2026 మహా శివరాత్రి బ్ర హ్మోత్సవముల ఆహ్వానము



2026-మహాశివరాత్రి వార్షిక బ్రహోమూత్సవములు తేది: 13.02.2026 నుండి 18.02.2026 వరకు అత్యంత వైభవముగా జరుగును.

కార్యక్రమము వివరములు

| తేది: & వారము | ఉదయం | సాయంత్రం | రాత్రి |
|---|---|---|---|
| 13-02-2026 శుక్ర వారం | | ధ్వజారోహణం | మయూర వాహన సేవ |
| 14-02-2026 శని వారము | సూర్యప్రభ వాహన సేవ | | సింహ వాహన సేవ |
| 15-02-2026 ఆది వారము | రావణ వాహన సేవ | | నంది వాహన సేవ |
| మహాశివరాతి : రాత్రి గం. 10:00ల నుండి లింగోధ్భవ కాల మహారుద్రాభిషేకము తెల్లవారురుఝాము గం.4:00ల నుండి శ్రీ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవము | | | |
| 16-02-2026 సోమ వారం | శేష వాహన సేవ | | పుష్ప పల్లకి సేవ |
| 17-02-2026 మంగళ వారం | అశ్వ వాహన సేవ | రథోత్సవము | పుష్పశయనోత్సవము |
| 18-02-2026 బుధ వారం | మహాపూర్ణాహుతి & నాగబలి పూజ | త్రిశూల స్నానము ధ్వజ అవరోహణం | తెప్పోత్సవం |



మహానందీశ్వరస్వామి దేవస్థానము



ఎన్. శ్రీనివాస రెడ్డి
కార్యనిర్వహణాధికారి

కావున భక్తులు లక్షలాదిగా తరలి వచ్చి శివరాత్రి బ్రహోమూత్సవములను ప్రత్యక్షముగా వీక్షించి సకల ఐశ్వర్యములను పొందగలరని కోరుచున్నాము. మరియు దేవస్థానము నందు నిర్మించబోవు వసతి గదులు, కాటేజీలు నిర్మించుటకు మరియు దేవస్థానము నందలి నిత్యాన్నదాన పథకమునకుగాను మహోన్నత మహారాజ పోషకులు రూ.1,00,116/-మహారాజ పోషకులు రూ.51,116/-. రాజ పోషకులు రూ.25,116/- పోషకులు రూ.5,116/- విరాళములుగా చెల్లించి శ్రీ స్వామి అమ్మవార్ల అనుగ్రహామునకు పాత్రులు కావలసినదిగా కోరుచున్నాము.


# దేశ భద్రతను కాంగ్రెస్ ప్రమాదంలో పడేస్తుంది



## అసోంకు కీలకం కానున్న రాబోయే ఐదేళ్లు ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు

కాంగ్రెస్ ఎల్లప్పుడూ దేశ భద్రతను ప్రమాదంలో పడేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. దేశాన్ని ముక్కలు చేయాలని కలలు కనేవారిని, ఈశాన్య ప్రాంతాన్ని భారత్ నుంచి వేరు చేయాలని నినాదాలు చేసేవారిని హస్తం పార్టీ సమర్థిస్తుందని విమర్శించారు. దేశాన్ని విభజించాలనుకునేవారే కాంగ్రెస్ ఆరాధకులుగా మారుతారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ముస్లిం లీగ్ దేశాన్ని విభజించిందని, ఇప్పుడు నేటి కాంగ్రెస్ 'ముస్లిం లీగ్ మావోయిస్టు కాంగ్రెస్'గా మారిందని దుయ్యబట్టారు.

# ఉగ్రదాడులకు కాంగ్రెస్ జవాబివ్వలేదు



## మోదీ ప్రభుత్వం వాళ్ల ఇంటికెళ్లి కొట్టింది కేంద్ర హోమంత్రి అమిత్? షా విమర్శలు

కేంద్ర హోమంత్రి అమిత్? షా శనివారం కాంగ్రెస్?పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్? పాలనలో ఉగ్రదాడులకు సరైన సమాధానం దొరకలేదని, మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సర్జికల్? స్ట్రైక్స్?, ఆపరేషన్? సిందూర్?తో

# అమెరికా ఒప్పందంతో రైతులకు తీవ్ర నష్టం







# శ్రీ ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వానం

శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం, యాగంటి క్షేత్రం, బనగానపల్లె మండలం

## 14- 02-2026 శనివారం నుండి 18-02-2026 బుధవారము వరకు కార్యక్రమ వివరాలు:

15-02-2025వ తేది ఆదివారం: మహాశివరాత్రి : ఉదయం 4 గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు, కుంకుమార్చన, సహస్రనామావళి శ్రీమతి బి.సి.ఇందిరారెడ్డి, శ్రీ బి.సి.జనార్ధన్ రెడ్డి గార్లు ఆర్ & బి.ఐ & ఐ శాఖ మంత్రి వర్యులు, బనగానపల్లె దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహించబడును. రాత్రి 12 గంటలకు "లింగోద్భావ" కాల ప్రత్యేక పూజలు, తెల్లవారుజామున 4.30 ని॥లకు (అనగా తెల్లవారితే సోమవారం 16-02-2026) శ్రీ స్వామి వార్ల "కళ్యాణ మహోత్సవము" జరుగును. కళ్యాణ సమయమున కానుకలు సమర్పించుకొని స్వామి వారి కృపకు పాత్రులగదురని కోరుచున్నాము. రాత్రి 7 గంటల నుండి రేలా రే రేలా మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడును.

16-02-2025 వ తేది సోమవారం : ఉత్సవ కార్యక్రమములు సాయంత్రం 4 గంటలకు "నందికోల ఉత్సవము"

17-02-2025 వ తేది మంగళవారం : సాయంత్రం 4 గంటలకు "శ్రీ స్వామివార్ల రథోత్సవము" జరుపబడును. "జక్కభజన కార్యక్రమము నిర్వహించబడను.

18-02-2025 వ తేది బుధవారం : ఉదయం 5 గంటల నుండి రుద్రాభిషేకము, కుంకుమార్చన జరుపబడును. ఉదయం 9 గం॥ శ్రీ స్వామి వార్లకు శివదీక్ష విరమణ, పూర్ణహుతి, నాగవల్లి, వసంతోత్సవము, తెప్పోత్సవము మరియు సాయంత్రం 4.గం॥ నుండి ధ్వజారోహణం జరుగును. కావున భక్తాదులు శ్రీ స్వామి వారి సేవలో పాల్గొని తరించండి.



శ్రీ బి.సి.జనార్ధన్ రెడ్డి
రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి



శ్రీ డి.పాండురంగారెడ్డి
ఆలయ కార్యనిర్వణాధికారి



శ్రీ బి. మౌళీశ్వరరెడ్డి
ఆలయ ఛైర్మన్, శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం, యాగంటి

మరియు పాలకమండలి సభ్యులు

# అమెరికా ఒప్పందంతో రైతులకు తీవ్ర నష్టం

**వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారు**

**ఒప్పందంపై భ్రమలు కల్పిస్తున్న ప్రధాని మోదీ**

**కాంగ్రెస్ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ**

అమెరికాతో మోదీ సర్కార్ చేసుకున్న ఒప్పందం కారణంగా దేశంలో వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ఆరోపించారు. ప్రధాని, ఆయన కేబినెట్ మంత్రులు ప్రజల్లో భ్రమలు కల్పిస్తున్నారని ఆయన ఎక్స్‌లో దుయ్యబట్టారు. అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకుంటేనే, భారత వస్త్ర పరిశ్రమకు సుంకాల మినహాయింపు ఉంటుందనే విషయాన్ని ఎందుకు దాచారని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ కూడా భారత్ నుంచి పత్తి దిగుమతులను నిలిపివేసే సంకేతాలు ఇస్తోందని, తద్వారా రైతులకు నష్టం జరుగుతుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దూరదృష్టి గల ప్రభుత్వం అయితే పత్తి రైతులు, టెక్స్‌టైల్ ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా ఒప్పందం చేసుకునేదని రాహుల్ అన్నారు. భారత్‌లోని టెక్స్‌టైల్ రంగం 5 కోట్ల కుటుంబాలకు ఉపాధినిస్తోంది. నరేంద్ర మోదీ అమెరికాతో చేసుకున్న ఒప్పందం భారత టెక్స్‌టైల్ రంగాన్ని అంతం చేస్తుంది. ఈ విషయం నరేంద్ర మోదీకి, మొత్తం భారతదేశానికి తెలుసు. అదే నేను పార్లమెంటులో చెప్పాను. బంగ్లాదేశ్‌కు 0% పన్ను, భారత్‌కు 18% పన్ను విధిస్తున్నారు. అందువల్ల భారత టెక్స్‌టైల్ పరిశ్రమను బంగ్లాదేశ్ టెక్స్‌టైల్ పరిశ్రమ దెబ్బతీస్తుంది. మనకు కూడా ఆ రాయితీ కావాలంటే అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకోవాలని కేంద్రమంత్రి ఒకరు చెప్పారు. కానీ అసలు నిజం ఏమిటంటే మన పత్తి బంగ్లాదేశ్‌కు వెళ్తుంది. మన పత్తి ద్వారానే భారత్‌లో టెక్స్‌టైల్ మిల్లులు నడుస్తున్నాయి. ఒకవేళ మనం బంగ్లాదేశ్ లాగా అమెరికా పత్తిపై ఆధారపడితే మన దేశంలో పత్తి రైతులు, వస్త్ర పరిశ్రమ నాశనమైపోతాయి. ఒకవేళ మనం అమెరికా పత్తిని దిగుమతి చేసుకోకపోతే మన టెక్స్‌టైల్ పరిశ్రమ దెబ్బతింటుంది. ఇదే అసలు నిజం. పీయూష్ గోయల్ అబద్ధాలు చెప్పవద్దు. అందుకే 'సరెండర్' అంటున్నాను. ఎందుకంటే ఈ ఒప్పందం వల్ల పత్తి రైతు నష్టపోతాడని అన్నారు. ఒకవేళ మోదీ ప్రభుత్వం జాతీయ ప్రయోజనాల కోసం ఆలోచించి ఉంటే పత్తి రైతులు, వస్త్ర ఎగుమతిదారుల శ్రేయస్సును రక్షించే విధంగా చర్చలు జరిపి ఉండేదని రాహుల్? గాంధీ వ్యాఖ్యానించారు. మోదీ, ఆయన ప్రభుత్వం కలిసి రెండు రంగాలకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారని ? ఆరోపించారు.

ఈ ఒప్పందం కారణంగా పత్తి, వస్త్ర పరిశ్రమ రంగాలపై ఆధారపడి ఉన్న కోట్లాది మంది భారతీయుల కుటుంబాలను నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభం అనే గొయ్యిలోకి నెట్టివేశారని రాహుల్? గాంధీ విమర్శించారు. గత వారం భారత్?-అమెరికా మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. అయితే, ఈ ఒప్పందంలో యూఎస్? పారిశ్రామిక వస్తువులు, విస్తృత శ్రేణి ఆహార, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలను తొలగించడం లేదా తగ్గించడం వంటివి ఆ ఒప్పందంలో ఉన్నాయి. వీటిలో పశుగ్రాసం కోసం ఎర్ర జొన్న, చెట్ల గింజలు, తాజా ప్రాసెస్ చేసిన పండ్లు, సోయాబీన్ నూనె, వైన్, స్పిరిట్స్, అదనపు ఉత్పత్తులు ఉన్నాయి. ప్రతిగా, యునైటెడ్ స్టేట్స్ వస్త్రాలు, తోలు, పాదరక్షలు, ప్లాస్టిక్, రబ్బరు, సేంద్రీయ రసాయనాలు, గృహాలంకరణ, చేతివృత్తుల ఉత్పత్తులు వంటి ఎంపిక చేసిన భారతీయ వస్తువులపై

18 శాతం సుంకాలను వర్తింపజే యనుంది. అయితే ఒప్పందం పూర్తిగా అమల్లోకి వచ్చిన తర్వాత, జెనరిక్ ఫార్మాస్యూటికల్స్, రత్నాలు, వజ్రాలు, విమాన భాగాలు వంటి వస్తువులపై అమెరికా విధించిన సుంకాలు తొలగిపోనున్నాయి.

## రైతుభరోసా విడుదలకు రంగం సిద్ధం

తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే రైతులకు శుభవార్త చెప్పనుంది. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది. యాసంగి సీజన్‌కు సంబంధించి.. రైతు భరోసా నిధుల విడుదలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎకరానికి రూ.6,000 చొప్పున అర్హులైన రైతులకు ఈ సాయాన్ని అందించనున్నారు. ఇందుకు ఫిబ్రవరి 17 తేదీని ముహూర్తంగా నిర్ణయం చేసినట్లు తెలుస్తోంది. రైతు భరోసా నిధుల విడుదలతో పాటు స్థానిక ఎన్నికలకు సంబంధించిన అంశాలపై సిఎం రేవతం చర్చించే అవకాశం ఉంది. అలాగే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు కూడా ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల విజయం తర్వాత కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనేందుకు ప్రణాళికలు రచిస్తోంది.

## కరీంనగర్‌లో బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయం

**మేయర్ పదవి కోసం కాంగ్రెస్, ఎంఐఎంతో జట్లు**

**తాజా పరిస్థితులపై ఆరా తీస్తున్న కేంద్రమంత్రి బండి**

కరీంనగర్‌లో మేయర్ పదవి కోసం ప్రధాన పార్టీల మధ్య రాజకీయ పరిణామాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. 'మేయర్' పదవి కోసం బీఆర్ఎస్ తన సిద్ధాంతాలను పక్కన పెట్టి కాంగ్రెస్, ఎంఐఎం కుమ్మక్కైనట్లు ప్రచారం సాగుతోంది. భారతీయ జనతా పార్టీని ఓడించేందుకు మూడు పార్టీలు ఒక్కటైనట్లు సమాచారం. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం కలిసి బీజేపీని ఓడించేందుకు వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇండిపెండెంట్ కార్పొరేటర్‌ను మేయర్ అభ్యర్థిగా నిలబెట్టేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు మద్దతు ఇవ్వాలని నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలు శుక్రవారం రాత్రి సదరు కార్పొరేటర్‌తో సమావేశమయ్యారు. అదే సమయంలో బీఆర్ఎస్ నేతలు కూడా కార్పొరేటర్‌తో రహస్యంగా చర్చలు జరిపినట్లు సమాచారం. ఇండిపెండెంట్లు, ఇతర కార్పొరేటర్లు, బీజేపీ సభ్యుల మద్దతు కోసం ఆఫర్లు ఇవ్వాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు సంకేతాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. తనకు మేయర్‌గా మద్దతిస్తే ఆర్థిక సహాయం కూడా అందిస్తానని కూడా ఆ ఇండిపెండెంట్ కార్పొరేటర్ సంప్రదింపులు జరుపుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ పరిణామాలను కమలం పార్టీ తీవ్రంగా పరిగణిస్తోంది. తమ పార్టీ కార్పొరేటర్లను ప్రలోభాలకు గురిచేయడాన్ని ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్యగా బీజేపీ అభివర్ణిస్తోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం మధ్య రహస్య ఒప్పందం ఉందని, ఇది ప్రజలను మోసం చేయడమేనని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ మొత్తం ఎపిసోడ్‌పై కేంద్రమంత్రి, బీజేపీ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ విపక్షాల డ్రామాలను ఆధారాలతో సహా ఎండగట్టేందుకు ఆయన సిద్ధమవుతున్నట్లు సమాచారం. కరీంనగర్ మేయర్ పీఠం చుట్టూ జరుగుతున్న ఈ పరిణామాలు కేవలం ఒక నగరానికి పరిమితం కాకుండా, రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీసేలా ఉన్నాయి. బండి సంజయ్ మీడియా సమావేశం తర్వాత ఈ వ్యవహారం మలుపులు తిరిగే అవకాశం ఉంది.

## జాతీయ రహదారిపై విమాన ల్యాండింగ్ సౌకర్యం

**అసోంలో ల్యాండ్ అయిన ప్రధాని మోదీ విమానం**

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. అస్సాం పర్యటన నిమిత్తం అక్కడకు చేరుకున్నారు. దిబ్రూగఢ్ – మోరాన్ జాతీయ రహదారిపై నిర్మించిన అత్యవసర ల్యాండింగ్ ఫెసిలిటీ రోడ్డుపై మోదీ ప్రయాణించిన ప్రత్యేక విమానం దిగింది. దీంతో అస్సాంలో చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైనట్టయింది. ఆ తర్వాత.. మోదీ ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఏర్పాటుచేసిన యుద్ధ, రవాణా, ఎయిర్‌క్రాఫ్ట్‌ల వైమానిక ప్రదర్శనను వీక్షించారు. ఈ ఈఎల్ఎఫ్ గురించి ఎక్స్ వేదికగా ప్రత్యేక పోస్ట్ చేశారు. క్లిష్ట సమయంలో సహాయ కార్యకలాపాలకు, అత్యవసర ప్రతిస్పందనకు ఈ ఫెసిలిటీ కీలకం కానుందని పేర్కొన్నారు మోదీ. ఈశాన్య భారతదేశంలో ఏర్పాటుచేసిన ఈ ఎమ్జ్గం÷న్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ(ఇఒఈ).. చైనా సరిహద్దుకు 300 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇటీవల నిర్మించిన 4.2 కిలోమీటర్ల ఈ హైవేపై రఫేల్, సుఖోయ్ వంటి యుద్ధ విమానాలను ల్యాండ్ చేయవచ్చు. అంతేకాకుండా.. అత్యవసర పరిస్థితుల్లో సైనిక, పౌర విమానాలను దింపేందుకూ ఇది ఉపయుక్తం కానుంది. దిబ్రూగఢ్ ఎయిర్‌పోర్ట్, చబువా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్లలో కార్యకలాపాలు నిర్వహించలేని సందర్భాల్లో దీనిని ప్రత్యామ్నాయంగా ఉపయోగించుకోవచ్చు. దీంతో సరిహద్దు ప్రాంతాల్లో ఏమైనా ఉద్రిక్తతలు నెలకొన్నప్పుడు.. భారత వాయుసేన వేగంగా స్పందించేందుకూ మార్గం సుగమం కానుంది. టేకాఫ్, ల్యాండింగ్ రెండింటికీ అనుకూలంగా ఈ ఫెసిలిటీని డిజైన్ చేశారు. పశ్చిమ, ఉత్తర, మధ్య భారతంలో ఇప్పటికే ఈ ఈఎల్ఎఫ్‌లు ఉన్నాయి.

## జగిత్యాలలో విచిత్ర పరిస్థితి

**జీవన్ రెడ్డి, సంజయ్‌ల పోటాపోటీ క్యాంపులు**

మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవి కోసం రెండు పార్టీలు ప్రయత్నాలు చేయటం చూస్తుంటాం. కానీ, జగిత్యాలలో మాత్రం విచిత్ర పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ పార్టీకే చెందిన జీవన్‌రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన తమ అభ్యర్థులతో వేర్వేరుగా క్యాంపులు ఏర్పాటు చేశారు. శుక్రవారమే కాంగ్రెస్ బీ ఫాం మీద గెలుపొందిన నేతలు, స్వతంత్రులు, ఎంఐఎం కౌన్సిలర్లతో కలిపి 23 మందితో ఎమ్మెల్యే సంజయ్ క్యాంపునకు బయలు దేరగా.. శనివారం తన వర్గంలోని 14 మంది కౌన్సిలర్లతో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి హైదరాబాద్ చేరుకున్నారు. రెండు వర్గాలు క్యాంపు రాజకీయాలు మొదలు పెట్టడంతో జగిత్యాల మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవి ఎన్నికపై ఉత్కంఠ నెలకొంది. ఈ పదవి కోసం నలుగురు పోటీ పడుతుండగా.. జీవన్‌రెడ్డి వర్గానికి వరిస్తుందా లేక సంజయ్ వర్గానికా అనేది పెద్ద ప్రశ్నగా మారింది. అయితే, ఛైర్‌పర్సన్ పదవి ఎంపికపై కాంగ్రెస్ అధిష్ఠానం ఇప్పటికే దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

## పాతబస్తీలో రాత్రివేళ పోలీసుల సోదాలు

భాగ్యనగరంలో శాంతిభద్రతలను కాపాడటమే లక్ష్యంగా చార్మినార్ జోన్ పోలీసులు శనివారం రాత్రి భారీ 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్ నిర్వహించారు. డీసీపీ కిరణ్ ఖరే స్వయంగా పర్యవేక్షించిన ఈ సోదాల్లో రౌడీ షీటర్ల ఇళ్లను జల్లెడ పట్టారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో సుమారు 300 మందికి పైగా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ నుంచి ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు, ఏసీపీ పర్యవేక్షణలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఏకకాలంలో దాడులు నిర్వహించారు. చార్మినార్ జోన్ వ్యాప్తంగా ఉన్న దాదాపు 90 మందికి పైగా రౌడీ షీటర్ల ఇళ్లలో తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా రెయిన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత సోదాలు జరిగాయి. ఈ సోదాల్లో మారణాయుధాలు, గంజాయి, ఇతర నిషిద్ధ పదార్థాల కోసం పోలీసులు ప్రతి మూలనూ గాలించారు. నేర ప్రవృత్తి కలిగిన వారు తమ పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు

## శైవక్షేత్రాలకు భక్తుల రాక

## శ్రీశైలంలో పెరిగిన రద్దీ

మహాశివరాత్రి ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాల్లోని శైవ క్షేత్రాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. శైవ క్షేత్రాలకు భక్తులు చేరుకుంటున్నారు. ముఖ్యంగా ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలంలో భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు పోలీస్ యంత్రాంగం, భక్తులను క్షేత్రాలకు చేర్చేందుకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. శ్రీశైల మల్లికార్జున స్వామికి నిర్వహించే అత్యంత పవిత్రమైన 'పాగాలంకరణ' ఘట్టాన్ని వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ స్వయంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ పరిసరాలను సీసీ కెమెరాల ద్వారా కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి నిరంతరం పర్యవేక్షించాలని డీఐజీ ఆదేశించారు. క్యూ లైన్లలో భక్తులకు తాగునీరు, వైద్య సహాయం అందేలా చూడాలని, ఎండ తీవ్రత దృష్ట్యా ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని సూచించారు. వాహనాల పార్కింగ్ విషయంలో భక్తులకు ఇబ్బంది కలగకుండా అదనపు సిబ్బందిని నియమించి, ట్రాఫిక్ క్రమబద్ధీకరించాలని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం నుంచి ప్రముఖ శైవ క్షేత్రాలకు వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. మచిలీపట్నం డిపో మేనేజర్ బస్టాండ్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రసిద్ధ క్షేత్రాలైన పెదకళ్లేపల్లికి 15 బస్సులు, ఐలూరుకు 10 ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తెచ్చారు. భక్తులపై అదనపు భారం పడకుండా, స్పెషల్ బస్సుల్లో కూడా సాధారణ ఛార్జీలనే వసూలు చేస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. బస్సుల ఫిట్‌నెస్‌ను స్వయంగా పరిశీలించిన డిపో మేనేజర్.. ప్రయాణికుల భద్రత విషయంలో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. గ్యారేజీలో ఉన్న బస్సుల కండిషన్‌ను తనిఖీ చేశారు.

## ఎక్కువ మంది విద్యార్థులకు అసెంబ్లీ చూసే ఛాన్స్

## వారిలో అవగాహన కోసమే కార్యక్రమం: స్పీకర్

విద్యార్థులకు అసెంబ్లీని చూసే అవకాశం కల్పిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. శనివారం అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మీడియాతో స్పీకర్ మాటామంతి నిర్వహించారు. ఇప్పటివరకు 700 మందికి పైగా విద్యార్థులు అసెంబ్లీని వీక్షించారని సభాపతి తెలిపారు. మరో రెండు రోజుల్లోనే 200లకు పైగా పాఠశాలల నుంచి దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. వీలైనంత ఎక్కువ మంది విద్యార్థులకు ఈ అవకాశం కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీని చూసిన కొంతమంది విద్యార్థులు.. తాము భవిష్యత్తులో ఎమ్మెల్యేలు అవుతామనే ఆకాంక్ష వ్యక్తం చేస్తున్నారని స్పీకర్ ఆనందం వ్యక్తం చేశారు. డాక్టర్లు, ఇంజినీర్లు కావడమే కాకుండా నేటితరం విద్యార్థులు రాజకీయాలపై ఆలోచించాల్సిన అవసరముందని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు అసెంబ్లీ చూసే అవకాశం కల్పించడం వెనుక ఉద్దేశం నెరవేరుతున్నందుకు తృప్తిగా ఉందన్నారు. పాఠశాలల్లో మాక్ అసెంబ్లీల నిర్వహణ పెరగడం శుభపరిణామమని స్పీకర్ కొనియాడారు. గత రాత్రి మంత్రి నారా లోకేశ్‌తో జరిగిన సమావేశం ఆత్మీయ వాతావరణంలో సాగిందని చెప్పారు. అందరూ ఒక కుటుంబ సభ్యుల్లా సరదాగా గడిపామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాటించే డైట్ పాటిస్తే ఎవరైనా బరువు తగ్గిపోతారని తెలిపారు. మంత్రి లోకేశ్ ఇప్పటికే బాగా తగ్గారని, ఇంకా ఎక్కువ తగ్గొద్దని సూచించానని స్పీకర్ వ్యాఖ్యానించారు. మంత్రి అచ్చెన్నాయుడు కూడా ఎక్కువగా బరువు తగ్గారని, అది మంచిది కాదని హెచ్చరించానని ఆయన చెప్పారు.

## మున్సిపాలిటీలను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

తెలంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని సిఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. వాటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. మనపట్ల ప్రజల నమ్మకం పెరిగేలా అభివృద్ధి సాగాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నేతలతో సమావేశమయ్యారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఎన్నికల ఫలితాలపై విశ్లేషణ చేయడమే కాకుండా.. నిజామాబాద్, కొత్తగూడెం కార్పొరేషన్లలో మేయర్ పీఠాలను కైవసం చేసుకునే వ్యూహాలపై దిశానిర్దేశర చేశారు. మంచి ఫలితాలు సాధించారని మంత్రులు, సీనియర్ నేతలను అభినందించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నమ్మకాన్ని కల్పించామన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరింత ముందుకెళ్లాలన్నారు. సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. ఫలితాలను బేరీజు వేసుకుని మరింతగా పార్టీని పటిష్టం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. హంగ్ అసెంబ్లీలు ఉన్నచోట వాటిని దక్కించుకునేలా వ్యూహాత్మకంగా కదలాలని అన్నారు. ఇందులో మంత్రులు, పిసిసి చీఫ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మంచి ఫలితాలు వచ్చినా, నిజామాబాద్, కొత్తగూడెంలలో మేయర్ పదవులను దక్కించుకోవడంపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. నిజామాబాద్‌లో మేయర్ పీఠం దక్కించుకునేందుకు ఎంఐఎం పార్టీతో చర్చలు జరపాలని పీసీసీ చీఫ్‌కు సీఎం రేవంత్ సూచించారు. కొత్తగూడెంలో స్వతంత్ర అభ్యర్థులు, ఇతర చిన్న పార్టీల మద్దతు కూడగట్టి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని నిర్ణయించారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై మంత్రులను, కార్యకర్తలను అభినందిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'గత ప్రభుత్వం పదేళ్లలో చేయలేని పనులను మా ప్రజా ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే చేసి చూపించింది. మా సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజలకున్న నమ్మకమే ఈ విజయానికి పునాది' అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రులందరూ కలిసికట్టుగా పనిచేయడం వల్లే ఈ స్థాయిలో ఫలితాలు వచ్చాయని ఆయన కొనియాడారు. ఎన్నికల విజయం కేవలం ఆరంభం మాత్రమేనని, అసలైన అభివృద్ధి ఇప్పుడే మొదలవ్వాలని మంత్రులకు సీఎం సూచించారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని అధికారులకు, మంత్రులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి పనులను, సంక్షేమ ఫలాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని.. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో వచ్చే అన్ని ఎన్నికలనూ ఎదుర్కోవాలని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇదిలావుంటే సీఎం రేవంత్‌రెడ్డితో సీపీఐ నేత పల్లా వెంకట్‌రెడ్డి సమావేశమయ్యారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు, తాజా పరిణామాలు, కొత్తగూడెం కార్పొరేషన్ గురించి చర్చించారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ కూటమి (కాంగ్రెస్-22, సీపీఎం-1) 23 డివిజన్లలో విజయం సాధించింది. సీపీఐకి 22, బీఆర్ఎస్-8, భాజపా-1, స్వతంత్రులు 6 డివిజన్లలో గెలుపొందారు. స్వతంత్రుల్లో ఒకరు సీపీఐ నాయకుడు .

# దేశ భద్రతను కాంగ్రెస్ ప్రమాదంలో పడేస్తుంది

అందుకే కాంగ్రెస్ పట్ల అసోం ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అసోంలోని గువాహటిలో జరిగిన ర్యాలీలో ఈ మేరకు మోదీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అసోం ఆకలితో అలమటించిందని ప్రధాని మోదీ ఆరోపించారు. అలాగే భయం గుప్పిట్లో ఉందన్నారు.

**ఈశాన్య ప్రాంతాన్ని అష్టలక్ష్మిగా పరిగణిస్తున్నాం!** అభివృద్ధి కోసం నిధులు ఇవ్వకుండా తప్పించుకునే హస్తం పార్టీ అసోంను అభివృద్ధి చేయగలదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో కేంద్రం నుంచి అసోం పన్ను వాటాగా రూ.10,000 కోట్లు మాత్రమే అందుకునేదన్నారు. ఇప్పుడు బీజేపీ సర్కార్ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కన్నా 5 రెట్లు ఎక్కువను పన్ను వాటాగా అందుకుంటోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విస్మరించిన ఈశాన్య ప్రాంతాలకు తాము భక్తితో సేవ చేస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ అసంతృప్తికి అతిపెద్ద కారణం ఓటు బ్యాంకు రాజకీయాలే. హస్తం పార్టీ ఎప్పుడూ అసోంను ఎన్నికల కోణంలోనే చూసింది. ఆ పార్టీ హయాంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు అసోంకు చేరడానికి సంవత్సరాల కాలం పట్టింది. కానీ బీజేపీ ఎల్లప్పుడూ అసోం, ఈశాన్య ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూనే ఉంది. కొంతకాలం క్రితం దేశంలో మొట్టమొదటి స్లీపర్ వందే భారత్ రైలు అసోం నుంచే ప్రారంభమైంది. సెమీకండక్టర్ రంగంలో అసోం వృద్ధి ఇంజిన్‌గా మారుతోంది. ఇక్కడ తయారయ్యే చిప్‌ల గురించి అసోం టీ లాగా ప్రపంచవ్యాప్తంగా చర్చించుకునే రోజు ఎంతో దూరంలో లేదు. ఆ రాష్ట్ర వృద్ధి ప్రయాణాన్ని చాయ్ నుంచి చిప్స్ వరకు చూడవచ్చని అన్నారు. కాంగ్రెస్ హయాంలో 3జీ, 4జీ టెక్నాలజీ వచ్చిందని, అలాగే 2+ స్కామ్ కూడా వచ్చిందని మోదీ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ దశాబ్దాల పాలనలో ఎయిమ్స్‌ల గురించి పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో అసోంలో హింస, వేర్పాటువాదం ఉండేదన్నారు. అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ నేతృత్వంలో ఎన్?డీఏ సర్కార్ శాంతి, శ్రేయస్సు, వేగవంతమైన అభివృద్ధి అనే సంకల్పంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఒకప్పుడు బాంబు పేలుళ్లతో దద్దరిల్లిన అసోంలో ఇప్పుడు శాంతి నెలకొందన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఈశాన్య ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసిందని మోదీ మండిపడ్డారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్?డీఏ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని అష్టలక్ష్మిగా పరిగణిస్తుందని అన్నారు. అసోంలో మౌలిక సదుపాయాల పెంపుదలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కాంగ్రెస్ భారత్‌ను ఒక దేశంగా పరిగణించడానికి కూడా నిరాకరిస్తుందని, భారతమాత పట్ల కనీస గౌరవం కూడా చూపదని ఆరోపించారు. బీజేపీ కార్యకర్తగా ఉండటం తన జీవితంలోని గొప్ప గౌరవం అన్నారు. "2014 నాటికి దేశంలో కేవలం 6 ఎయిమ్స్‌లు మాత్రమే ఉన్నాయి. ఆ ఏడాదే దేశానికి సేవ చేసే అవకాశాన్ని ప్రజలు నాకు ఇచ్చారు. ఆ తర్వాత కాలంలో ఎయిమ్స్‌ల సంఖ్య భారీగా పెరిగింది. బీజేపీ సర్కార్ గువాహటిలో ఎయిమ్స్‌ను ఏర్పాటు చేసింది. నిన్ననే 'పీఎం-రాహత్' పథకానికి ఆమోదం తెలిపాం. దేశంలోని ఏ ప్రాంతంలోనైనా, ఎవరైనా ప్రమాదంలో గాయపడితే కేంద్ర ప్రభుత్వం రూ.1.5 లక్షల వరకు ఉచిత చికిత్సను అందిస్తుంది. గత 11 ఏళ్లలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల కోసం అసోంకు కేంద్ర ప్రభుత్వం రూ.5.5 లక్షల కోట్లకు పైగా నిధులను కేటాయించింది. ఈశాన్య ప్రాంతాల కనెక్టివిటీని మరింత బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాం. కనెక్టివిటీ పెరిగే కొద్దీ ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. ఇటీవల గువాహటిలో పరీక్ష పే చర్చ కార్యక్రమం జరిగింది. బ్రహ్మపుత్ర నదిపై క్రూయిజ్‌లో విద్యార్థులతో నేను చర్చించాను. రాబోయే ఐదేళ్లు అసోంకు చాలా కీలకం." అని మోదీ పేర్కొన్నారు. అసోం అభివృద్ధిలో, ప్రజల జీవితాల్లో బ్రహ్మపుత్ర నదిది ప్రముఖ పాత్ర అని మోదీ పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ 70 ఏళ్ల పాలనలో బ్రహ్మపుత్ర నదిని దాటడం ఎల్లప్పుడూ పెద్ద సవాలుగా ఉండదేదని ఆరోపించారు. దాదాపు 7 దశాబ్దాల పాలనలో ఆ పార్టీ బ్రహ్మపుత్ర నదిపై కేవలం 3 వంతెనలను మాత్రమే నిర్మించాయన్నారు. గత 10-11 ఏళ్లలో బీజేపీ సర్కార్ బ్రహ్మపుత్ర నదిపై ఐదు పెద్ద వంతెనలను పూర్తి చేసిందని తెలిపారు. కాంగ్రెస్ అసోంకు సమస్యలను మాత్రమే ఇచ్చిందని, బీజేపీ మాత్రం వాటికి పరిష్కారాలను చూపిందన్నారు.

## ఉగ్రదాడులకు కాంగ్రెస్ జవాబివ్వలేదు

ఉగ్రవాదులకు గట్టి సమాధానం చెప్పిందని? వ్యాఖ్యానించారు. 2019 ఫిబ్రవరి 14 జరిగిన పుల్వామా ఉగ్రదాడిని ఉటంకిస్తూ, ప్రతీకారం తీర్చుకునే కొత్త సంప్రదాయానికి మోదీ శ్రీకారం చుట్టారని షా పేర్కొన్నారు. యూపీఏ పాలనలో పాకిస్థాన్?? ఉగ్రవాదులు, భారత సైనికులపై తీవ్ర స్థాయిలో దాడులు జరిపారని ఆరోపించారు. కానీ మోదీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మన సైనికులు, శత్రువుల భూభాగంలోకి చొచ్చుకెళ్లి ఉగ్రవాదులను అంతమొందించారని చెప్పారు. కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలోని కారైకల్‌లో జరిగిన బీజేపీ బహిరంగ సభలో అమిత్ షా ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పుల్వామా ఉగ్రదాడిలో మరణించిన 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లకు నివాళులర్పించారు. పుల్వామా ఉగ్ర దాడిలో ప్రాణాలు అర్పించిన సైనికులకు నివాళులు అర్పిస్తున్నాను. కాంగ్రెస్ పాలనలో, పాకిస్థాన్ ఉగ్రవాదులు ప్రతిరోజూ మన సైనికులపై దాడి చేసేవారు. దీనిపై దేశ ప్రధానమంత్రి, హోంమంత్రి లేదా రక్షణ మంత్రి నుంచి ఎటువంటి స్పందన ఉండేది కాదు. కానీ పుల్వామా దాడికి ప్రతీకారంగా మోదీ ప్రభుత్వం వైమానిక దాడులు చేసింది. పాకిస్థాన్ గగనతలంలోకి ప్రవేశించి, ఉగ్రవాద స్థావరాలను మట్టికరిపించింది. ప్రధాని మోదీ హయాంలో మొదట సర్జికల్ స్ట్రైక్, ఆపరేషన్ సిందూర్?తో పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇచ్చిందని అన్నారు. మరోవైపు, పుదుచ్చేరిలోని బీజేపీ బహిరంగ సభలో పాల్గొన్న అమిత్? షా ఆ ప్రాంత అభివృద్ధి గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల ముందుకు రావడానికి రెండు లక్ష్యాలు ఉన్నాయని? షా పేర్కొన్నారు. అందులో మొదటిది మోదీ, రంగ స్వామి నాయకత్వంలోని డబుల్ ఇంజిన్ సర్కార్? సాధించిన విజయాలను ప్రజల ముందు ఉంచడానికని, రెండోది అవినీతి శక్తులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఖూూ - ×చీణ× కూటమిల ముసుగును బయటపెట్టడానికని షా వ్యాఖ్యానించారు. ఐదు సంవత్సరాల క్రితం, పుదుచ్చేరి ప్రజలు ప్రధాని మోదీ, రంగస్వామి నాయకత్వంలో ఇక్కడ ఎన్?డీఏ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. భారత్?ను సుసంపన్నంగా, సురక్షితంగా మార్చడానికి ప్రధాని మోదీ కృషి చేశారు. పుదుచ్చేరి ప్రజలు ఎన్?డీఏ, బీజేపీ, రంగస్వామి, ప్రధాని మోదీపై తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో, పుదుచ్చేరి ప్రజలు 44% ఓట్లను గెలుచుకుంది. కానీ ఈసారి బీజేపీ, ఎఐఎన్?ఆర్?సీ, ఎఐఎడీఎంకే కూటమి 60% ఓట్లతో సీట్లను గెలుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే పుదుచ్చేరిలో ఎన్?డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధానంగా మూడు పనులు చేసింది. అందులో మొదటిది అవినీతిని అంతం చేయడం, రెండోది పుదుచ్చేరిని స్వయంప్రతిపత్తి కలిగిన కేంద్రపాలిత ప్రాంతంగా మార్చడం, మూడోది పుదుచ్చేరికి రాజకీయ స్థిరత్వాన్ని తీసుకురావడం వంటి పనులు చేసింది." అని అమిత్? షా పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, 2019 ఫిబ్రవరి 14న జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా ప్రాంతంలో సీఆర్పీఎఫ్ జవాన్లపై జరిగిన ఉగ్రదాడిని ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. జవాన్ల ప్రాణ త్యాగాన్ని భారత్ ఎన్నటికీ మరిచిపోదన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి తమ ప్రాణాలు సైతం పణంగా పెట్టే మన భద్రతా దళాలకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందన్నారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద శత్రువని, దానిని పూర్తిగా నిర్మూలించేందుకు భారత్ కట్టుబడి ఉందని మోదీ పేర్కొన్నారు.

## శ్రీనివాస మంగాపురంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం శ్రీనివాస మంగాపురంలో శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఏడోరోజు శనివారం వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామివారు సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి తిరువీధుల్లో విహరించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

## దేశం కోసం పోరాడిన వారికి విజయం అంకితం

## భారత్‌తో అసవరం మేరకు సంబంధాలు: తారిఖ్

ప్రజాస్వామ్యం కోసం పోరాడిన వారికోసం ఈ విజయాన్ని అంకితమిస్తున్నట్లు కాబోయే ప్రధాని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ ఛైర్మన్ తారిఖ్ రెహమాన్ అన్నారు. . సార్వత్రిక ఎన్నికల్లో విజయం తర్వాత తొలి ప్రసంగం చేశారు. దేశ ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం అని వెల్లడించారు. ఈ విజయం బంగ్లాదేశ్‌కు చెందుతుంది. ఇప్పుడు మనమంతా స్వేచ్ఛను పొందాం. హక్కులకు అసలైన అర్థాన్ని తిరిగి సంపాదించుకున్నాం. బంగ్లాదేశ్, ప్రజల ప్రయోజనాలే దేశ విదేశాంగ విధానాన్ని నిర్ణయిస్తాయని వెల్లడించారు. భారత్, చైనా వంటి ప్రాంతీయశక్తులతో సంబంధాల్లో సమతుల్యత పాటిస్తామని గతంలో తారిఖ్ వెల్లడించారు. ఇటీవల కాలంలో భారత్, బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. అయితే జమాత్-ఏ-ఇస్లామీ పార్టీని తారిఖ్ దూరం పెట్టడంతో.. మనదేశంతో రెహమాన్ సానుకూలంగా వ్యవహరించే అవకాశం ఉందనే అభిప్రాయం ఉంది. అలాగే భారత్ ప్రయోజనాలను గౌరవిస్తామని స్వయంగా ఆయనే గతంలో వెల్లడించారు. రెండు దేశాల నిర్ణయాలపై ఆధారపడి తమ బంధం కొనసాగుతుందని చెప్పారు. ఇదిలా ఉంటే..

# శ్రీశైలం పాతాళ గంగ వద్ద ఏర్పాటుచేసిన బందోబస్తును ఏర్పాట్లను పరిశీలన..





మెట్ల మార్గం ద్వారా వెళ్లే భక్తులు జాగ్రత్తగా ఉండాలి....

నదిలో బోటు నడిపే నిర్వాహకులు తప్పనిసరిగా భద్రత ప్రమాణాలు పాటించాలి.....

ప్రయాణికులు తప్పనిసరిగా లైఫ్ జాకెట్ వేసుకోవాలి....

నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు...

జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్

**శ్రీశైలం ఫిబ్రవరి 14(నంది పత్రిక)** మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలంలో పాతాళగంగ పరిసర ప్రాంతాలలో ఏర్పాటుచేసిన బందోబస్తును లిజిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ గారు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు పాతాళగంగ మెట్ల మార్గం ద్వారా స్వయంగా పర్యటిస్తూ సంబంధిత అధికారులకు నిర్వహించవలసిన విధులపై పలు సూచనలు చేయడం జరిగింది. పుణ్యస్నానాలు ఆచరించే ప్రదేశం వరకు చేరుకున్న అనంతరం అక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడుతూ భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నందున మెట్ల మార్గం ద్వారా భక్తులు జాగ్రత్తగా వెళ్లాలని మరియు పుణ్యస్నానాలు ఆచరించు భక్తులు అధికారులు ఏర్పాటు చేసిన భద్రతా నిబంధనలు ఉల్లంఘించి ముందుకు వెళ్లరాలని శబ్ద యంత్రం (మైక్)ద్వారా భక్తులకు తెలియజేయాలన్నారు. బోట్ల ద్వారా ప్రయాణికులను విహారయాత్రకు తీసుకువెళ్లే బోటు నిర్వాహకులు తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలు పాటించాలి. ప్రతి ఒక్క ప్రయాణికుని భద్రత ,రక్షణ దృష్టిలో ఉంచుకోవాలి. లైఫ్ జాకెట్ వేసుకున్న తర్వాతనే ప్రయాణం చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది.







# శ్రీశైలంలో ప్రశాంతంగా స్వామి, అమ్మవార్ల దర్శనాలు...

## నంద్యాల ఎస్పీ సునీల్ షోరాణ్



**శ్రీశైలం ఫిబ్రవరి 14(నంది పత్రిక)** దేవస్థాన కమాండ్ కంట్రోల్ నుంచి నిరంతరం పర్యవేక్షణ... భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ప్రశాంతంగా దర్శన ఏర్పాట్లు.... ఎస్పీ నిన్న సుమారు 84,000 భక్తులు స్వామి అమ్మవారిని దర్శనం చేసుకున్న భక్తులు వీరిలో 32,543 శివ స్వాములు ఉన్నారు. వీరందరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శనం కల్పించడం జరిగింది. అటవీమార్గం ద్వారా (కైలాష్ మార్గంలో) పాదయాత్రగా వేలాదిగా భక్తులు తరలి వస్తున్నారు వీరికి అన్నిరకాల వసతులను కల్పించాం.... భక్తులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా తాగునీరు, భోజన వసతులు, పార్కింగ్ ప్రదేశాలు, తాత్కాలిక విశ్రాంతి కేంద్రాలు, వైద్య శిబిరాలు తదితర సౌకర్యాల ఏర్పాటు... మహాశివరాత్రి రోజు పాకాల అంకరణకు అన్ని భద్రతా చర్యలు తీసుకోవడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అందరికీ స్వామి, అమ్మవార్ల దర్శనం జరిగేలా పటిష్ట ఏర్పాట్లు.. జజ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ..

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 14:** బండి ఆత్మకూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని అన్నసతర సంఘం ఓంకార పుణ్యక్షేత్రంలో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. ఫిబ్రవరి 15 తేదీ నుండి మూడు రోజులపాటు కులమతాలకు అతీతంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు అన్న సత్ర సంఘం గౌరవ అధ్యక్షులు చంద్రశేఖరయ్య,అధ్యక్షులు భీమీశెట్టి నాగయ్య, కార్యదర్శి మామిడి వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. ఆర్యవైశ్య సంఘం తో పాటు ఇతర పరిసర ప్రాంతాల ఆర్యవైశ్యుల నుండి విరాళాలు సేకరించి ఓంకార క్షేత్రంలో అన్నదానాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్యవైశ్య సంఘం విజ్ఞప్తి చేసింది. 15వ తేదీ ఉదయం సంఘం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, కూచిపూడి భరతనాట్య నృత్య ప్రదర్శనలను కూడా ఏర్పాటు చేస్తామని భక్తులందరూ పాల్గొని ఓంకార సిద్దేశ్వర స్వామి కృపకు పాత్రులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

# చంద్రశేఖర్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన కోట్ల సుజాతమ్మ



**నందిపత్రిక - ప్యాపిలి** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జక్కసానికుంట్ల మహేష్ యాదవ్ తండ్రి చంద్రశేఖర్ రెడ్డి మరణం వారి కుటుంబానికి తీరని లోటు అని డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పేర్కొన్నారు. శనివారం జక్కసానిగుంట్ల గ్రామానికి చేరుకున్న ఆమె, చంద్రశేఖర్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టకాలంలో పార్టీ అండగా ఉంటుందని మహేష్ యాదవ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ యాదవ్, సీమ సుధాకర్ రెడ్డి, బావిపల్లి సతీష్, రామ్మోహన్ యాదవ్, నల్ల మేకలపల్లి రాజశేఖర్, కోదండ రామయ్య యాదవ్, ఆదిరెడ్డి, నాగేశ్వరరావు, కొత్తకోట ధనుంజయ, ప్రకాష్ యాదవ్ పాల్గొన్నారు

# ఫార్మర్ వేర్హౌస్ గోడౌన్ సీజ్

## 5 కోట్ల ధాన్యం ప్రశ్నార్థకం. - విలవిల్లాడుతున్న రైతన్నలు.



**శిరివెళ్ల (నంది పత్రిక) :** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో ఉన్నటువంటి పి పీ ఎస్ రాజ కమాల్ రూరల్ ఫార్మర్ వేర్హౌస్ గోదామును బ్యాంక్ అధికారులు సీజ్ చేశారు. సీజ్ చేసిన గోదాములో సుమారు 5 కోట్ల విలువచేసే వరి ధాన్యం నిలువ ఉన్నదని ధాన్యం సంబంధించిన రైతన్నలు ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు పది రోజులుగా వేర్ హౌస్ గోదాంలో వెంటిలేషన్ లేకపోవడం పిచ్చికారి చేయకపోవడం చెదల పురుగులు బ్యాక్టీరియా దరిచేరకుండా నివారించే మాత్రలు వేయకపోవడం తదితర మెయిన్టెనెన్స్ సంరక్షణ పద్ధతులు అవలంబించకపోవడం పట్ల ధాన్యం నాణ్యత ప్రమాణాలు ఎక్కడ దెబ్బతింటాయోనని రైతన్నలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పురుగు పట్టి నాన్యత తగ్గి మద్దతు ధర అందకపోతే బాధ్యత ఎవరు వహిస్తారాని రైతులు ప్రశ్నించారు. బంగారు నగలు పొలాలు తాకట్టు పెట్టి అప్పులు చేసి పంటల సాగు చేసి ధాన్యాన్ని గోదాములో నిలువ చేస్తే యాల్లూరు కెనరా బ్యాంక్ మేనేజర్ మరియు పైస్థాయి బ్యాంక్ అధికారులు గోదాము యజమాని అప్పు ఉన్నాడని గోడౌన్లో ఉన్నటువంటి ధాన్యం ఏమవుతుందోనని ఆలోచించకుండా వ్యక్తిగత నోటీసులు ఇవ్వకుండా సీజ్ చేసిన తరువాత దండోరా మరియు నోటీసు సామాజిక మాధ్యమాలలో సోషల్ మీడియాలో సమాచారం చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ గారు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి గోదాములో ధాన్యం నిలువచేసిన రైతులకు వ్యక్తిగతంగా ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా సీజ్ చేసిన బ్యాంక్ అధికారులతో చర్చించి ఐదు కోట్ల విలువ చేసే ధాన్యాన్ని కాపాడి ఆరుగాలం కష్టపడే రైతన్నలకు న్యాయం చేయాలని రైతులు పత్రికా ప్రకటనతో పాటు వ్యక్తిగతంగా వివరించారు.

# రైతులకు నష్టం జరగకుండా బ్యాంక్ అధికారులు చర్యలు తీసుకోవాలి.,: డి గుర్రప్ప.



**శిరివెళ్ల (నంది పత్రిక):** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల పి పీ ఎస్ రాజ్ కమల్ వేర్ హౌస్ గోదాములో నిలువచేసిన రైతులు నష్టపోకుండా యాలూరు కెనరా బ్యాంక్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోటపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ భర్త యువ రైతు అయినటువంటి డి గుర్రప్ప శనివారం విలేకరులతో పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శిరివెళ్ల మెట్ట వద్ద గల తన వ్యక్తిగత ఆఫీసులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గోదాము సీజ్ చేసిన బ్యాంక్ అధికారులు గోడౌన్లో ఉన్నటువంటి ధాన్యం నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా పురుగులు వైరస్ల బారిన పడకుండా తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కొందరు రైతులు 200 నుండి 500 కు పైగా స్టాకు పెట్టుకున్నారని మరికొందరు చిన్న సన్నకారు ఎస్సి ఎస్టీ బడుగు బలహీన పేద మధ్యతరగతి పేద రైతులు గోదాములో ధాన్యం నిలువ చేసుకున్నారని తెలిపారు. పేద రైతులు నష్టపోకుండా బ్యాంక్ అధికారులతో పాటు సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మాధవరెడ్డి, మధు ఇతర రైతులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా ముమ్మరంగా పారిశుద్ధ్యం పనులు :

## సర్పంచ్ డి హుస్సేన్ బి. గుర్రప్ప



**శిరివెళ్ల (నంది పత్రిక):-** సిరివెళ్ల మండల కేంద్రంలోని కోటపాడు గ్రామ పంచాయతీలో ముమ్మరంగా పారిశుద్ధ్యం పనులు నిర్వహించినట్లు సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప పేర్కొన్నారు. ఫిబ్రవరి 15 ఆదివారం జరగనున్న మహాశివరాత్రి మహోత్సవాలను దృష్టిలో పెట్టుకొని గ్రామంలో ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా చెత్తాచెదారం పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాల పరిశుభ్రతకు చర్యలు తీసుకున్నామన్నారు. వీధి వీధినా బ్లీచింగ్ పౌడర్ చల్లి శుభ్రం చేసినట్లు తెలియజేశారు. పలు దుకాణం దారులు నివాస ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ సూచించారు. గ్రామ ప్రజల ఆరోగ్య సంక్షేమంతో పాటు ఆర్థిక చైతన్యానికి కృషి చేస్తున్నట్లు గ్రామ ప్రజలు అందరూ అభివృద్ధి చెందితే గ్రామం వేగవంతంగా ప్రగతి పథంలో కొనసాగుతుందన్న అభిప్రాయాన్ని డి.గుర్రప్ప పేర్కొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీ



**పోరుమామిళ్ల, ఫిబ్రవరి 14(నంది పత్రిక):** ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాల్లో భాగంగా పోరుమామిళ్ల పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల నందు, హై స్కూల్ విద్యార్థులకు ఛత్రపతి శివాజీ జీవిత చరిత్రపై శివాజీ స్ఫూర్తి సమితి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీ నిర్వహించారు. పోరుమామిళ్ల పట్టణంలోని వివిధ స్కూల్స్ నుండి 130 మంది విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీలో పాల్గొన్నారు. పరీక్ష అనంతరం విద్యార్థులు పుల్వామా దాడి లో అమరులైన జవాలను గుర్తు చేసుకుంటూ వారికి నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. 19వ తేదీ గురువారం జరగబోయే ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి ఉత్సవాల, కార్యక్రమంలో ఈ వ్యాస రచన పోటీలో ఉత్తమ విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ఇవ్వబడతాయని నిర్వాహకులు, గాయకవాడ సుబ్బు జి , బెల్లంకొండ ఫణి రావు ఉండేల శ్రీనివాసులు రెడ్డి, నాగేంద్ర, శ్రీనివాసులు రెడ్డి, గాయక వాడ వంశి, సెట్టెం సాయి,తెలియజేశారు.

# దుర్గమ్మ సన్నిధిలో ఏపీ ఎస్ ఎస్ డి సి చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి




**నంది పత్రిక -డోన్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి శనివారం విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు మర్యాదపూర్వక స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం సుబ్బారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు ఆయనకు వేద ఆశీర్వచనం అందజేయగా, ఆలయ అధికారులు అమ్మవారి శేషవస్త్రం,తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈదర్శన కార్యక్రమంలో చైర్మన్ సుబ్బారెడ్డి తో పాటు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ధర్మవరం మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి, సీనియర్ టిడిపి నాయకులు శేషావళి చౌదరి ఇతర ముఖ్య అనుచరులు పాల్గొన్నారు. వీరందరికీ ఆలయ మర్యాదలతో దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి దర్శనం అనంతరం సుబ్బారెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్రంలోని రైతు లోకం పాడిపంటలతో వర్ధిల్లాలని, ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెబ్‌ల్యాండ్ నమోదు కోసం స్పందనకు వెళ్లిన బొజ్జ రాముడు న్యాయం చేయాలని విజ్ఞప్తి



**పోరుమామిళ్ల ఫిబ్రవరి 14 (నంది పత్రిక):** కలసపాడు, మండలం, ముదిరెడ్డిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బొజ్జ రాముడు (తండ్రి: కొండయ్య) తన కుటుంబానికి చెందిన భూమిని వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయాలని స్పందన కార్యక్రమంలో దరఖాస్తు చేసినప్పటికీ ఇప్పటివరకు పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**వివరాల్లోకి వెళితే...** పోరుమామిళ్ల మండలం అక్కలరెడ్డిపల్లి గ్రామ పొలము సర్వే నంబర్ 1632/ూ లో ఉన్న మొత్తం ఎకర డెబ్బై రెండు ( 1.72 )సెంట్ల భూమిలో, తన తండ్రి వాటాగా వచ్చిన 0.25 సెంట్ల భూమిపై గౌరవ జూనియర్ సివిల్ కోర్టు, బద్వేలు ద్వారా హక్కు పొందినట్లు బొజ్జ రాముడు తెలిపారు. ఆ మేరకు తన తల్లి పేరున వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయాలంటూ 07-08-2023 తేదీన స్పందన కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారికి దరఖాస్తు చేశానని చెప్పారు. మండల రెవెన్యూ కార్యాలయ రికార్డుల ప్రకారం ఈ భూమి పట్టా భూమిగా నమోదై ఉందని అధికారులు గుర్తించారు. ఈ భూమిని గతంలో బొజ్జ రాముడి తాత తిరుమలయ్య గారు 1967 సంవత్సరంలో కొనుగోలు చేసినట్లు రికార్డులు సూచిస్తున్నాయి. అనంతరం కొంత భూమిని ఇతరులకు విక్రయించినట్లు విచారణలో వెలుగులోకి వచ్చింది. భూమిపై ప్రస్తుతం నివాస గృహాలు ఉండటంతో, పూర్తి స్థాయి విచారణ నిర్వహించేందుకు సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. సమగ్ర విచారణ అనంతరం పూర్తి నివేదికను



రెవెన్యూ డివిజనల్ అధికారికి సమర్పించనున్నట్లు పేర్కొన్నారు.

అయితే తనకు న్యాయబద్ధంగా వచ్చిన భూమిని ఇప్పటికీ వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని బొజ్జ రాముడు వాపోయారు. కావున అధికారులు వెంటనే స్పందించి తన భూమిని వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేసి న్యాయం చేయాలని ఆయన కోరారు.

# ఘనంగా మాస్టర్స్ బ్యాడ్మింటన్ పోటీలు

### రాష్ట్రస్థాయికి 24 మంది క్రీడాకారుల ఎంపిక

### విజేతలకు ట్రోఫీల బహూకరణ



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 14. (నంది పత్రిక ):** నంద్యాల నగరంలోని నంది ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి కర్నూల్ జిల్లాస్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ పోటీలు శనివారం రాత్రి ముగిశాయి. ఈ పోటీల ముగింపు, బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘం ఉపాధ్యక్షులు కే వంశీధర్ ముఖ్య అతిథిగా సిఐ వేణుగోపాల్ విచ్చేసి విజేతలకు బహుమతులు, ట్రోఫీలు బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయసు పెరిగేకొద్దీ ఆరోగ్యంగా ఉండేందుకు ఏదో ఒక క్రీడను ఎంపిక చేసుకుని ఆడాలని సూచించారు. జిల్లాలో ఎక్కువ మంది బ్యాడ్మింటన్ క్రీడ ఆడుతుండటం ఆహ్వానించదగ్గ విషయం. చాలా మంది క్రీడాకారులు యువ క్రీడాకారులకు దీటుగా చక్కటి ప్రదర్శనతో రాణించారన్నారు. అదే స్ఫూర్తిని రాష్ట్రస్థాయి పోటీల్లో కనబరచాలని సూచించారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఫిబ్రవరి 28న విజయనగరం లో నిర్వ హించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్యాడ్మింటన్ సంఘం ఉపాధ్యక్షుడు శేషి రెడ్డి, సంజీవ రెడ్డి పాల్గొన్నారు.రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో బ్యాడ్మింటన్ సంఘం ప్రతినిధులు మరియు కోచ్ నాగార్జున పాల్గొన్నారు.




# దేశం గర్వించదగ్గ నేత... దామోదరం సంజీవయ్య

### జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు

### ఘనంగా దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105 జయంతి మహోత్సవం

**కడప, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 14 నంది పత్రిక:** దళిత కుటుంబంలో జన్మించి.. ముఖ్యమంత్రి పదవిని అధిరోహించిన దామోదరం సంజీవయ్య యావత్ భారత దేశానికే ఆదర్శం అని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105 జయంతి వేడుకలు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా.. జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు తోపాటు.. ఎస్డీసి వెంకటపతి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతీ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు కోసం జీవితాన్ని అంకితం చేసిన నిష్కళంక, నిస్వార్థ, నిరడంబరా నేత దామోదరం సంజీవయ్య అని ప్రశంశించారు. దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ఒక దళిత కుటుంబంలో జన్మించి అత్యున్నత పదవులను అధిరోహించడం భారత దేశం మొత్తం గర్వించదగ్గ విషయం అన్నారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి మన రాయలసీమ ప్రాంతంలోని కర్నూలు జిల్లా కేంద్రానికి సమీపంలోని పెద్దపాడు గ్రామంలో 1921 జనవరి 14న జన్మించారన్నారు. అతి చిన్న వయసులో (38 ఏళ్లలో) దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా 1960 జనవరి 11న భాద్యతలు స్వీకరించారన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా భారత ప్రజాస్వామ్య చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారన్నారు. లక్ష్య సాధనతోనే.. ఉన్నత స్థానాన్ని అధిరోహించగలరని, కులం, మతం, వర్గం ఇవేవీ... ప్రతిభకు ప్రమాణికాలు కావని తెలిపారు.



దేశంలోనే వృద్ధులకు పెన్షన్ పథకాన్ని అమలు చేసిన మొట్టమొదటి ముఖ్యమంత్రిగా కూడా ఆయన ప్రసిద్ధికెక్కారన్నారు. రాష్ట్ర మంత్రిగా ఆయన సుపరిపాలనానుభవాన్ని గుర్తించిన ప్రభుత్వం వివిధ శాఖలకు ఆయనకు మంత్రిగా బాధ్యతలను రెట్టింపు చేసిందన్నారు. ఇలా అంచెలంచెలుగా ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి పదవిని అధిరోహించిన నాయకుడుగా దామోదరం సంజీవయ్య దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఎస్డీసి వెంకటపతి మాట్లాడుతూ.. మానవ విలువలకు పెద్దపీట వేసిన దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం అని, ఆయన దళిత.ప్రజల మేల్కొలుపుకు ఆదర్శ మూర్తి ఆన్నారు. కార్యక్రమంలో ముందుగా.. వేదికను అలంకరించిన ప్రముఖులు, ప్రత్యేక అతిధులు దామోదరం సంజీవయ్య చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళ్ళు అర్పించారు. తదనంతరం..

**జ్యోతి ప్రజ్వలన, ప్రార్థనా గీతంతో... సభ కొనసాగింది.** కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, సాంఘిక సంక్షేమ శాఖ ఉద్యోగులు, కలెక్టరేట్ సెక్షన్ల సూపరింటెండెంట్లు, సిబ్బంది,దళితనాయకులు,పలువురువిద్యార్థులు హాజరైయ్యారు.

# రక్తదానం దానం చేస్తున్న పి.ఎ.సి.ఎస్. చైర్మన్ దేశం సత్య నారాయణ రెడ్డి మరియు మాజీ సైనికుడు ఐటిడిపి అధ్యక్షులు బి.వి.ఎన్. రాజు




**నంది పత్రిక గడివేముల** వీర జవానుల గుర్తుగా రక్తదాన శిబిరం ఏ.బీ.వీ.పీ. వారి ఆధ్వర్యంలోఈరోజు గడివేముల లో 14 ఫిబ్రవరి రోజున పుల్వామా ఉగ్ర దాడిలో అశువులు బాసిన వీర జవానుల ప్రాణాలకు గుర్తుగా,గడివేముల గ్రామంలో ఏబీవీపీ వారి ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గడివేముల పి.ఎ.సి.ఎస్. చైర్మన్ దేశం సత్య నారాయణ రెడ్డి. మరియు ఏబీవీపీ నందికొట్కూరు కన్వీనర్ భాను ప్రకాశ్ రెడ్డి , తిరుపతి, ఏబీవీపీ మండల కన్వీనర్ భరత సెషన్, జమలుద్దీన్, ధనుజయ,టీడీపీ యువ నాయకులు దేశం శివ నాగిరెడ్డి , షఫీ, సుందర్ రెడ్డి, సుమంత్, ప్రవీణ్, అబ్దుల్లా,టీడీపీ సీనియర్ నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు

# సాగు చేస్తున్న భూమి కంపెనీకిడ రోడ్డున పడే పరిస్థితిలో రైతులు



### సోలార్ ప్రాజెక్ట్ కేటాయింపుతో భూమి కోల్పోతున్న రైతులు

**పోరుమామిళ్ల ఫిబ్రవరి 14 (నంది పత్రిక ):** పోరుమామిళ్ల మండలం చెర్లోపల్లి పొలం సర్వే నంబర్ 670 పరిధిలోని భూముల విషయంలో తీవ్రమైన వివాదం నెలకొంది. ఈ సర్వే నంబర్‌లో మొత్తం 183 ఎకరాల భూమి ఉండగా, ఇందులో 1611,1612,1613 సర్వే నంబర్లలో 15 మందికి పట్టాలు, డీపారాలు, ఆన్లైన్ రికార్డులు కలవని రైతులు తెలిపారు. అయితే ఇప్పటివరకు ఈ భూమికి సంబంధించి సబ్‌డివిజన్ జరగలేదని వెల్లడించారు. సబ్‌డివిజన్ కోసం అప్పట్లో అధికారులకు వినతిపత్రం కూడా సమర్పించినట్లు పేర్కొన్నారు. ఇదే సర్వే నంబర్‌పై 1615/2 అనే నంబర్‌తో మిలటరీ పట్టాలు ఫోర్జరీ చేసి, పాస్‌బుక్స్, డీపారాలు సృష్టించుకున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని అప్పటి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, కలెక్టర్ స్పందించి "డిస్ప్యూట్ నమోదు చేయాలి" అని ఆదేశించినప్పటికీ, కేవలం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయడం తప్ప డిస్ప్యూట్ నమోదు చేయలేదని తెలిపారు. ప్రస్తుతం ఈ వ్యవహారం కోర్టులో నడుస్తున్నట్లు రైతులు చెప్పారు.ఇటీవల 202324 సంవత్సరాలలో "భూమిని సాగు చేసుకుంటున్న రైతులకు భూమి మీద హక్కు అని " చెప్పి, గత ప్రభుత్వం సుమారు 40 మందికి అసైన్మెంట్ హోదా కల్పించినట్లు వారు ఆరోపించారు. దీంతో ఒకవైపు పట్టాలు, మరోవైపు అసైన్మెంట్ పేరుతో రికార్డుల్లో తీవ్రమైన గందరగోళం ఏర్పడిందని తెలిపారు.ఈ పరిస్థితుల్లో తాజాగా రెవెన్యూ అధికారులు దాదాపు 50 ఎకరాల భూమిని ఒక మెగా సోలార్ కంపెనీకి అప్పగించినట్లు రైతులు వాపోయారు. తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని ఒక్కసారిగా



కోల్పోయే పరిస్థితి రావడంతో రైతులుఎ లబోదిబోమంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూమిపై సాగు చేస్తున్న రైతులకు న్యాయం చేయకుండా, కంపెనీలకు కేటాయింపులు చేయడం అన్యాయమని వారు విమర్శించారు. ఫోర్జరీ పట్టాలపై సమగ్ర విచారణ జరిపి, అసలైన హక్కుదారులకు భూములు అప్పగించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. పై అధికారులు వెంటనే జోక్యం చేసుకుని ఈ వ్యవహారంపై స్పష్టమైన నిర్ణయం తీసుకుని రైతులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.ల

# ప్రమాదం జరిగితే బాధ్యులేవరు... బెత్తెడు స్థలం...

### బారెడు పరికరాలతో ఎగ్జిబిషన్.... అధికారుల పర్యవేక్షణ లోపం...



**నంద్యాల ప్రతినిధి,ఫిబ్రవరి 14 (నంది పత్రిక):-** .ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపు కోవాలసిన ఆనంద క్షణాలు ఆఖరి క్షణాలుగా మారనున్నాయ. మహానంది పుణ్యక్షేత్రం లో ప్రారంభం కానున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా లక్షల సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం వుంది, ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే ఎగ్జిబిషన్ ఏర్పాటుకు దేవస్థానం అధికారులు కాంట్రాక్టర్ కు అనుమతినిచ్చారు. అయితే అధికారు అనుమతి ఇచ్చిన స్థలంలో చిన్న చిన్న పరికరాలతో ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసుకోవచ్చు.కానీ కొద్ది పాటి స్థలంలో భారీ పరికరా లతో ఏర్పాటు చేయడంతో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం వుందని పలువురు చర్చించు కుంటున్నారు.స్థానిక అధికారులు ఏమి ఎరుగనట్లు అటువైపు చూడకపోవడం పలువిమర్శలకు తావిస్తుంది. గతంలో జెయింట్ వీల్ నుంచి కిందపడి చనిపోయిన సంఘటన కూడా చోటుచేసుకుంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.



# సామాజిక సమానత్వం, దళితుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహాయోధుడు స్వర్గీయ దామోదరం సంజీవయ్య



### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 14 నంది పత్రిక** దామోదరం సంజీవయ్య 105వ జయంతోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయము నందు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి దామోదరం సంజీవయ్య చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి, చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సామాజిక సమానత్వం, దళితుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహా యోధుడు దామోదరం సంజీవయ్య అన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలన్నారు. ఆయన సాధారణ కుటుంబం నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన గొప్ప ప్రజానాయకుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు. దామోదరం సంజీవయ్య 14 ఫిబ్రవరి 1921 కర్నూలు జిల్లా పెద్దపాడు గ్రామంలో జన్మించారన్నారు. మద్రాస్ విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం చదివి న్యాయవాదిగా తన వృత్తిని ప్రారంభించారన్నారు. భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. అయన శాసనసభ్యుడిగా ఎన్నికై వివిధ మంత్రిత్వ శాఖల్లో పనిచేశారన్నారు. ఆయన పాలనలో పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేశారన్నారు. సాధారణ కుటుంబం నుంచి దేశ స్థాయికి ఎదిగిన మహోన్నత నాయకుడని, దామోదరం సంజీవయ్య సేవలను స్మరించుకుంటూ వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన సంక్షేమ వసతి గృహాల అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలలో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులు మధ్యలో డ్రాప్ అవుట్స్ కాకుండా చూడాలన్నారు. సంక్షేమ వసతి గృహాలలో ప్రవేశాలు నూరు శాతం ఉండేవిధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల విద్య, ఆరోగ్య అంశాలపై దృష్టి పెట్టి బాధ్యతాయుతంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్.వి అరుణ కుమారి, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఏవి సూరిబాబు, వసతిగృహాల సంక్షేమ అధికారులు, సూపరింటెండెంట్ సత్యనారాయణ, సిబ్బంది, పాల్గొన్నారు.



# భక్తులు సేవే భగవంతుని సేవగా భావించాలి, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి





**పాలకొల్లు క్షీర రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఏర్పాట్లు పరిశీలన, అధికారులతో సమీక్ష**

**ఆలయ పరిసరాలు సుందరంగా కనిపించాలి**

**ఆలయానికి కిలోమీటరు దూరం వరకు ఆధ్యాత్మిక భావం కనిపించేలా ఏర్పాటు చేయాలి**

**దాతలు ఇచ్చిన ప్రసాదాలు, అన్నదానం భక్తులు స్వీకరించేందుకు తగిన ఏర్పాటు చేయాలి**

**అధికారులు ఆదేశాలు**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

పాలకొల్లు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 14 నంది పత్రిక పంచారామ క్షేత్రాలు ఒకటైన పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలోని ప్రసిద్ధి చెందిన క్షీర రామలింగేశ్వర స్వామి ఆలయంను శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సందర్శించి శివరాత్రి సందర్భంగా ఏర్పాట్లపై సమీక్షించారు. తొలుత ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన పూజారులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించి స్వామివారి చిత్రపటాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కి బహుకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మహాశివరాత్రి సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఆలయ ఈవో ఛాంబర్ నందు ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ భక్తుల సేవే భగవంతుని సేవగా భావించి భక్తులకు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. ఆలయ పరిసరాలు సుందరంగా కనిపించాలని అన్నారు. ఆలయానికి కిలోమీటర్ దూరం వరకు ఆధ్యాత్మిక భావం కనిపించేలా ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. దాతలు అందజేసిన అన్న, ప్రసాదాలు భక్తులు స్వీకరించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ ప్రాంగణం, క్యూలైన్లు, దర్శనం మార్గాలు, ప్రసాదం పంపిణీ కేంద్రాలు, త్రాగునీటి సదుపాయం, శానిటేషన్, వైద్య శిబిరాలు, అగ్నిమాపక ఏర్పాట్లు, రాత్రి సమయాల్లో ఎటువంటి విద్యుత్ అవరోధం లేకుండా జనరేటర్ ఏర్పాటు, విద్యుత్ అలంకరణ తదితర అంశాలను చేయాలని అధికారులను ఆదేశించారు. భారీగా భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా రోడ్లకు ఇరువైపులా షాపులు, ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ శాఖ అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భక్తులు భద్రతకు సీసీ కెమెరాలు పర్యవేక్షణ ఉండాలన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో జరుపుకునేలా అన్ని విధాల చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రత్యేకంగా మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయాలని, అన్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకునేలా అధికారులు అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, శ్రద్ధతో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ముందుగా పాలకొల్లు మండలం శివ దేవుని చిక్కాల శివ దేవ స్వామి ఆలయంను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించి ఆలయ తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. శివరాత్రి ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు తీసుకోవాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంలో ఆర్డీవో దాసిరాజు, డీఎస్పీ డా. శ్రీ వేద, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ హరి సూర్య ప్రకాష్, తహసీల్దార్ వై.దుర్గా కిషోర్ మున్సిపల్ కమిషనర్ విజయ సారధి, ఆలయ ఈవో ముచ్చర్ల శ్రీనివాస్, దేవస్థానం చైర్మన్ మీసాల రాము, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# పంచారామాలలో ఒకటైన సోమేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలి...





**ప్రతి భక్తునికి స్వామివారి దర్శనం కల్పించాలి**

**క్యూ లైన్ లో వచ్చిన పెద్దవారికి అల్పాహారం, పిల్లలకు పాలు,**

**భక్తులకు తాగునీరు అందజేయాలి**

**క్యూలైన్లలో ఏ విధమైన తోపులాట, గందరగోళం లేని విధంగా పోలీస్ బందోబస్తు నిర్వహించాలి**

**కలెక్టర్ చదలవాడ నాగరాణి.**

భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 14 నంది పత్రిక మహాశివరాత్రి సందర్భంగా రేపు (ఆదివారం) భీమవరం సోమేశ్వర స్వామి దేవాలయానికి వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనానికి వస్తారని అంచనాలకు తగినట్టుగా చేసిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆలయ ప్రాంగణానికి చేరుకుని చేపట్టిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు.

ఆలయ ప్రాంగణంలో పరిశుభ్రత పాటించాలని, క్యూలైన్లు ఉన్నవారికి మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయాలని, దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిభక్తునికి సంతృప్తికరమైన దర్శనం అందేలా దేవాదాయ, పోలీస్ శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. ఒకేసారి భక్తులు పెద్ద ఎత్తున రావడం, గందరగోళ పరిస్థితులు ఏర్పడడం వంటివి లేకుండా ఒక క్రమ పద్ధతిలో నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముందుగా సోమేశ్వర స్వామి, పార్వతి దేవి, అన్నపూర్ణమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయ ప్రధాన అర్చకులు సోంబాబు, రామకృష్ణ, వేద పండితులు ప్రత్యేక పూజలు చేయించి స్వామి వార్ల ఆశీర్వాదం అందించారు. ఆలయం తరఫున ధర్మకర్తల మండలి చైర్మన్ చింతలపాటి బంగార్రాజు, సభ్యులు స్వామివారి చిత్రపటం, శేష వస్త్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, డి.ఎస్పీ రఘువీర్ విష్ణు,

పురపాలక కమిషనర్ రామచంద్రారెడ్డి, సహాయ కమిషనర్ రాంబాబు, తహసిల్దార్ ఆర్.రాంబాబు, సిఐ ఎం.నాగరాజు, దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు.

నందికొట్కూరు ఫిబ్రవరి 14( మంది పత్రిక) మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలను పురస్కరించుకొని శనివారం పివి రావు మాల మహానాడు కార్యాలయంలో అధ్యక్షులు డాక్టర్ డి.వెంకటేష్ నాయకులతో కలిసి సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పివి రావు మాల మహానాడు అధ్యక్షులు డా. వెంకటేష్ మాట్లాడుతూ సమాజంలో నిరుపేదల, అన్నగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఆంధ్రప్రదేశ్కు రెండో ముఖ్యమంత్రిగా ప్రజలకు ఆయన అందించిన పరిపాలన సేవలు మరువలేన్నారు. ముఖ్యంగా పారిశ్రామిక అభివృద్ధి, తెలుగు భాష వాడుకను మరింతగా పెంచే విధంగా కృషి, భూ సంస్కరణ అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అంతే విధంగా రైతన్నల కోసం సాగునీటి ప్రాజెక్టులను గాజులదిన్నె వరదరాజుల స్వామి ప్రాజెక్టును ప్రారంభించి సాగునీరు అందించారన్న విషయం ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఎవరు మరువలేదన్నారు. ఆయన చేసిన ప్రజాసేవ అందరికీ ఆదర్శనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పివి రావు మాల మహానాడు నాయకులు బండారు శ్రీనివాసులు, ఆరే రాజు, మిద్దె స్వాములు,కళ్యాణ్, గురుమూర్తి, మునిపాటి అశోక్, మధు, మల్ రెడ్డి రవికుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## నిరుపేదల హక్కుల కోసం పోరాడిన మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ఆదర్శం జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



ఏలూరు, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి, 14 : నంది పత్రిక నిరుపేదల హక్కులకోసం పోరాడిన దామోదరం సంజీవయ్య జీవితం ప్రతీ ఒక్కరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతోత్సవాలు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏలూరు కలెక్టరేట్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాసేవకు కట్టుబడి పనిచేసిన మహానేత అని కొనియాడారు. భారత స్వాతంత్రోద్యమంలో దామోదరం సంజీవయ్య పాత్ర ప్రముఖమైనదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఆదర్శప్రాయమని తెలిపారు. సాధారణ కుటుంబం నుంచి దేశ స్థాయికి ఎదిగిన మహోన్నత నాయకుడని, దామోదరం సంజీవయ్య సేవలను స్మరించుకుంటూ వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.ఎమ్.జె. అభిషేక్ గౌడ, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, సాంఘిక సంక్షేమ శాఖాధికారి విశ్వమోహన్ రెడ్డి, వివిధ షెడ్యూల్డ్ కులాల, తెగల సంక్షేమ సంఘాల నాయకులు, ప్రభృతులు పాల్గొన్నారు.



## దామోదర సంజీవయ్య 105 వ జయంతి.



బేతంచెర్ల ఫిబ్రవరి 14 ( నంది పత్రిక ). ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,దళిత నేత దామోదరం సంజీవయ్య 105వ జయంతిని పురస్కరించుకొని, బేతంచెర్లపట్టణం నందుగల,ఆర్ & బి గెస్ట్ హౌస్ లో,మాల మహా నాడు నాయకులు రాయలసీమ జిల్లా అధ్యక్షులు మాల మహానాడు జేఏసీ, బొల్లి మద్దిలేటి, పబ్బతి రామ సుబ్బయ్య, దాసరి మునుస్వామి,ఎద్దుల సుధాకర్, చంద్ర శేఖర్,భాష కాసిం మరియు దళిత నాయకులు కలిసి, శనివారం నాడు ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత దామోదరం సంజీవయ్య 105 వ జయంతి కార్యక్రమం ను నిర్వహించి, ఆయన చిత్ర ఫటానికి పూలమాల వేసి, ఆయన నిరాడంబరతను కొనియాడారు.ఆంధ్ర రాష్ట్రనికి ఆయన చేసిన సేవలను స్మరించుకొని, దామోదరం సంజీవయ్య కు ఘనంగా నివాళులు అర్పించారు.

## భావితరాలకు మార్గదర్శకులు 'సంజీవయ్య'



జూపాడుబంగ్లా: ఫిబ్రవరి :14: ( నంది పత్రిక) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి, తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105 వ జయంతి సందర్భంగా శనివారం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రంలోని దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన నేర్పిన నైతిక విలువలను పాటించాలని సూచించారు. 38వ ఏటనే తొలి దళిత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఏకైక వ్యక్తిగా సంజీవయ్య గుర్తింపు పొందాలని తెలిపారు. తన చివరి క్షణం వరకు బడుగు బలహీన వర్గాల కోసం రాష్ట్ర సర్వతో ముఖ భివృద్ధికి పాటుపడిన దార్శినికుడ ని ఉమ్మడి రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి దామోదర సంజీవని కొనియాడారు. లక్షలాది బంజర భూములను బంగారు భూములుగా మలిచిన మహానీయుడని సంజీవయ్య అని పేర్కొన్నారు. సంజీవయ్యను నేటితరం రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ హెల్ప్ యూ తో అధ్యక్షుడు గోపాల్, బాల నారాయణ గౌడ్, నక్క మల్లయ్య, శాలు భాష ,మన్సూర్ భాష, వెంకటస్వామి, బాదుల్లా, గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం, డిప్యూటి సిఎంల ఫోటోల మార్ఫింగ్ రాజశేఖర్ అనే వ్యక్తిపై కేసు నమోదు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లపై జరుగుతున్న సామాజిక మాధ్యమాల దుష్ప్రచారంపై విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. రాష్ట్రంలోని అత్యున్నత పదవుల్లో ఉన్న వ్యక్తులపై సోషల్ మీడియా వేదికగా అసభ్యకరమైన లేదా తప్పుదోవ పట్టించే రీతిలో పోస్టులు పెట్టినట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. ఈ క్రమంలో సీఎం, డిప్యూటీ సీఎం ఫొటోలను మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేసిన వ్యక్తిపై సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. రాజశేఖర్ రావు అనే వ్యక్తి సీఎం, డిప్యూటీ సీఎం ఫొటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో ప్రచారం

# రైతన్నా మీకోసం పంచసూత్రాలతో వ్యవసాయానికి ఊపిరి

**- రైతును "రాజు" గా నిలబెట్టే దిశగా 202627 వ్యవసాయ, అనుబంధ శాఖల బడ్జెట్**

**- స్వర్ణాంధ్ర2047 లక్ష్యంతో అగ్రిటెక్, నీటి భద్రతపై ఫోకస్**

**- వ్యవసాయం లాభసాటి అయితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది**

**- యువతను వ్యవసాయం వైపు తిప్పేలా లాభదాయక వృత్తిగా మార్పు**

**- డిమాండ్ ఆధారిత పంటల వైపు ప్రోత్సాహం**

**- పోలవరం నుంచి వెలిగొండ వరకు ప్రాజెక్టుల పూర్తి లక్ష్యం**

**- ఖరీఫ్ ముందస్తు సాగు, తుఫానుల ప్రభావం తగ్గింపు లక్ష్యం**

**- రూ.53,752.12 కోట్లతో బడ్జెట్ ను ప్రకటించిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**అమరావతి, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 14: నంది పత్రిక** "రైతన్నా మీకోసం" కార్యక్రమంలో భాగంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే పంచసూత్రాల అమలుతో రాష్ట్ర వ్యవసాయానికి కొత్త ఊపిరి పోస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అసెంబ్లీలో తెలిపారు. శనివారం శాసనసభలో 202627 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున వ్యవసాయ & అనుబంధ శాఖలకు మొత్తం రూ.53,752.12 కోట్లు బడ్జెట్ ప్రతిపాదిస్తున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, 62 శాతం జనాభా వ్యవసాయ,అనుబంధ రంగాలపై ఆధారపడిన రాష్ట్రంలో రైతును "రాజు"గా నిలబెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర- 2047 విజన్‌లో 'ఫార్మర్స్ అగ్రిటెక్' కీలక సూత్రంగా తీసుకొని ౹ూ×, ×శీ, డ్రోన్లు, రోబోటిక్స్, ఉపగ్రహ సాంకేతికతతో వ్యవసాయాన్ని అధిక ఆదాయ రంగంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. డిమాండ్ మార్పులకు అనుగుణంగా పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహిస్తూ, పురుగు మందులు,ఎరువుల అవశేషాలు లేని అధిక పోషక విలువల పంటల సాగే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పంట కోత అనంతర నష్టాలు తగ్గించి విలువ జోడింపు పెంచడం, గిట్టుబాటు ధరల కల్పన, ప్రకృతి వ్యవసాయం విస్తరణ, రైతు సేవా కేంద్రాల స్థాయిలో పంట ప్రణాళిక అమలు వంటి చర్యలతో రైతు ఆదాయం పెంచేందుకు కట్టుబడి ఉన్నామన్నారు.

**వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది** వ్యవసాయ ప్రధానమైన మన రాష్ట్రంలో 62 శాతం జనాభా, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలపై ఆధారపడి ఉన్నారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటేనే రాష్ట్రం ఆర్థికంగా సుభిక్షముగా ఉంటుంది. రాష్ట్ర ఆర్థిక సౌధానికి మూల స్తంభంగా నిలిచిన వ్యవసాయ రంగాన్ని మరింత పటిష్ఠం చేసి, రైతును "రాజుగా" నిలబెట్టాలనే సంకల్పంతో, ముఖ్యమంత్రి నాయకత్వంలో చీణూ ప్రభుత్వంలో వ్యవసాయ, అనుబంధ శాఖలు మరింత పురోగతి సాధిస్తున్నాయి. యువత వ్యవసాయం వైపు మరలాలి అంటే, వ్యవసాయం లాభదాయక వృత్తిగా మారాలి. అందుకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "స్వర్ణాంధ్ర 2047" సాధన కోసం రూపొందించిన పది సూత్రాలలో వ్యవసాయ రంగానికి సంబంధించి "ఫార్మర్స్ అగ్రిటెక" ముఖ్యమైన సూత్రంగా ఉంది. డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డ్రోన్లు, రోబోటిక్స్, ఉపగ్రహ ఆధారిత వ్యవస్థల వంటి ఆధునిక సాంకేతికతల ద్వారా, వ్యవసాయాన్ని లాభదాయకంగా మరియు అధిక ఆదాయ రంగంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేస్తున్నారు. **డిమాండ్ ఆధారిత పంటలు, పోషక విలువలు, ప్రకృతి వ్యవసాయం**

ఆహారపు అలవాట్లలో వచ్చిన మార్పుల ఆధారంగా, డిమాండ్ ఆధారిత పంటలను రైతులు సాగు చేసేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒకప్పుడు ప్రజలకి మూడు పూటలా తిండి దొరికితే చాలు, ఆ ప్రభుత్వాలు అత్యంత ప్రభావవంతమైన ప్రభుత్వాలుగా భావించబడేవి. కానీ నేడు అంతకుమించి, మన విజనరీ సీఎం పురుగుమందులు, ఎరువుల అవశేషాలు లేని, అధిక పోషక విలువలు కలిగిన పంటలను సాగుచేసే ప్రధాన లక్ష్యంతో వ్యవసాయ రంగాన్ని నడిపించడం జరుగుతోంది. అందుకు, ప్రకృతి వ్యవసాయం, డిజిటల్ పద్ధతులు పాటించడం, సాంప్రదాయ పంటల నుండి అధిక ఆదాయం చేకూర్చే పంటల సాగువైపు పంటల మార్పిడి ప్రోత్సహించడం, పండిన పంటకి గిట్టుబాటు ధర కల్పించడం, పంట కోత అనంతర నష్టాలను తగ్గించడం, తద్వారా అధిక విలువ జోడించడం ఈ ప్రభుత్వం యొక్క ప్రాధాన్యాలుగా స్వీకరించాం. **సాగునీటి భద్రత, ప్రాజెక్టుల పూర్తి దిశగా** చేతికి వచ్చే పంటను కాపాడుకోవడానికి చినుకు కోసం రైతు ఆకాశం వైపు ఆశగా చూసే దౌర్భాగ్యం పోవాలి. వ్యవసాయం ఋతుపవనాలతో జూదం అనే నానుడి పోవాలి. అందుకు మా విజనరీ సీఎం గారి ముందుచూపుతో అటు స్థిరమైన సాగునీటి సౌకర్యాల కల్పన మరియు బిందు సేద్యం పై ప్రత్యేక దృష్టిసారించాం. పోలవరం, పట్టిసీమ, హంద్రీనీవా, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, వంశధార-నాగావళి అనుసంధానం, తోటపల్లి, మహేంద్రతనయ, చింతలపూడి ఎత్తిపోతల పథకం, వంశధార ఫేజ్-×&××, శ్రీశైలం, ధవళేశ్వరం గేట్ల పునరుద్ధరణ, వెలిగొండ, తారకరామతీర్థసాగరం వంటి ప్రాజెక్టులు పూర్తి చేసి, ప్రతి ఎకరాకీ సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాము.

**రాష్ట్ర వ్యవసాయ రంగ ప్రగతి... కీలక గణాంకాలు** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 17,62,357 కోట్ల రూపాయలు కాగా వ్యవసాయ రంగం వాటాగా 33.20 శాతం తో 5,39,454 కోట్ల రూపాయలు అందించింది. భారతదేశం యొక్క వ్యవసాయం వృద్ధి రేటు 0.80 శాతం కాగా, మనరాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలవలన, మనరాష్ట్ర వ్యవసాయరంగ వృద్ధి రేటు 7.83 శాతంగా నమోదయింది. దేశ వ్యవసాయరంగ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాటా 10 శాతం అని గర్వంగా తెలియజేస్తున్నాను.

**1. వ్యవసాయ శాఖ** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర +ూణూకి వ్యవసాయం 57406 కోట్ల రూపాయలు (2025-26 మొదటి ముందస్తు అంచనా ప్రస్తుత ధరలలో) అందించింది. వృద్ధి రేటు పరంగా చూస్తే 3.91 శాతంగా నమోదయింది. స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనలో భాగంగా, ఈ రంగంలో 15 శాతం వార్షిక వృద్ధిని సాధించేందుకు 11 వ్యవసాయ పంటలను గ్రోత్ ఇంజన్లుగా గుర్తించాం. ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి ఇరవై వేల చొప్పున "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన" పథకం క్రింద, 2025-26లో రెండవ విడత వరకు 46.86 లక్షల మంది రైతు కుటుంబాలకు 6,309.44 కోట్ల రూపాయలు చెల్లించాం. 2026-27కు గాను 6,600 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో ప్రతిపాదించాం. ధాన్యం సేకరణకు సంబంధించిన పాత బకాయిలు 1,674.47 కోట్ల రూపాయలను చెల్లించి రైతులను ఆదుకున్నాము. గత ప్రభుత్వంలో, రైతుకు ఉన్న చేదు అనుభవాలను తొలగించి, 2025-26 సీజన్లో 51 లక్షల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంతో పనిచేశాము. 11.02.2026 నాటికి 10,571 కోట్ల రూపాయలను 7,31,957 మంది రైతుల ఖాతాల్లో జమ చేశాము. అందులో 55 శాతం డబ్బులు 8 గంటలలోపు, 38 శాతం డబ్బులు 8 నుంచి 24 గంటలలో జమ చేశాము. "రైతన్నా మీకోసం" కార్యక్రమంలో రైతుకి ఆదాయం పెంచేలా, రైతుసేవా కేంద్ర స్థాయిలో ప్రస్తుత రబీ, రాబోయే ఖరీఫ్, రబీ మూడు సీజన్లకు పంట ప్రణాళికను తయారు చేసి అమలు చేయడం జరుగుతుంది. కృష్ణా, గోదావరి డెల్టాలలో ఖరీఫ్ సాగు కాలాన్ని ముందుకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాము. దీనికి రైతుల సహకారం అవసరం. తద్వారా, కోత కాలంలో పంటలు తుఫానుల నుండి రక్షించబడతాయి. భూసారాన్ని అంచనా వేయడానికి ఆరు లక్షల భూసార పరీక్ష పత్రాలను పంపిణీ చేశాం.1,250 మెట్రిక్ టన్నుల సూక్ష్మపోషకాలను ఉచితంగా సరఫరా చేశాం. "పొలం పిలుస్తోంది" కార్యక్రమం ద్వారా 18 లక్షల మంది రైతులకు విస్తరణ సేవలు అందించాం. ఇప్పటివరకు 310 కోట్ల రూపాయలు పెట్టుబడి రాయితీ రైతులకు చెల్లించాము. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా 50 శాతం రాయితీతో 136.62 కోట్ల రూపాయల విలువైన వ్యవసాయ యంత్రాలను సరఫరా చేస్తున్నాము. 80 శాతం రాయితీతో 90.4కోట్ల రూపాయలతో 1,130 కిసాన్ డ్రోన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాము. ౹ూ౹ూ.×.వీ.౹ూ.2.౹ూ యాప్ ద్వారా వ్యవసాయ యంత్ర పరికరాలు అద్దె ప్రాతిపదికన రైతులే స్వయంగా పొందే అవకాశం కల్పించాం. 2026-27 బడ్జెట్‌లో వ్యవసాయ యాంత్రీకరణకు మొత్తం 139.65 కోట్ల రూపాయలు ప్రతిపాదించాం. గత సంవత్సరం 182 కోట్ల రూపాయల రాయితీతో నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశాం. 2026-27లో విత్తన రాయితీకి 240 కోట్ల రూపాయలు ప్రతిపాదించాం. 2025-26లో 37.53 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు సరఫరా చేయగా, 2026-27లో ఎరువుల బఫర్ స్టాక్ నిర్వహణకు 40 కోట్ల రూపాయలు ప్రతిపాదించాం. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తూ, సేంద్రీయ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహిస్తున్నాము. ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్‌ల నిర్వహణకు 4.66 కోట్ల రూపాయలను ప్రతిపాదించాం. వరి పంట దిగుబడిని శాస్త్రీయంగా అంచనా వేయడానికి ఉపగ్రహ సాంకేతిక సాయంతో "జూ-టెక్ విధానాన్ని రాష్ట్రం లోని 10 జిల్లాలలో అమలు చేస్తున్నాము. 2026-27లో పంటల బీమా పథకం అమలు కొరకు 250 కోట్ల రూపాయలను ప్రతిపాదించాం 8,489 రైతు సేవా కేంద్రాల నిర్వహణకు 2026-27లో 15.68 కోట్ల రూపాయలను ప్రతిపాదించాం, వడ్డీ లేని రుణాల పథకానికి 250 కోట్ల రూపాయలను ప్రతిపాదించాం.

**స్మార్ట్ & ప్రెసిషన్ అగ్రికల్చర్** వ-పంట ౹ూజూజూలో తీసుకు వచ్చిన కొత్త ఫీచర్ల ద్వారా రైతు తమకు తామే పంట నమోదు చేసుకోవడానికి, ధృవీకరించుకోవడానికి, ఫిర్యాదులు చేయడానికి అవకాశం కల్పించాం. భవిష్యత్తులో రైతులకు సంబంధించిన అన్ని పథకాలను పారదర్శకంగా అందించడానికి, ప్రతీ రైతుకు ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా ఒక విశిష్ట గుర్తింపు సంఖ్యను ఇస్తున్నాము. దీనిద్వారా ఇప్పటికి 46.59 లక్షల మంది రైతుల వివరాలు నమోదు చేశాము. ప్రకృతి వ్యవసాయంలో ఆంధ్రప్రదేశ్ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచింది. పురుగు మందులు, ఎరువుల అవశేషాలు లేని అధిక పోషకాహార విలువ కలిగిన ఆహార ధాన్యాలు అందించడానికి, రైతుకు అధిక ఆదాయం కల్పించడానికి, ప్రకృతి వ్యవసాయాన్ని గత దశాబ్ద కాలంగా మన ప్రభుత్వం ప్రోత్సహిస్తూ వస్తోంది. నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ పథకం సాయంతో రాష్ట్రంలోని అన్ని మండలాల పరిధిలో 8,357 గ్రామాల్లో ౹ూ్యా.జ.చీ.ఖీ (ఱూ కమ్యూనిటీ బేస్డ్ నేచురల్ ఫార్మింగ్) కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఉత్తమ ప్రకృతి వ్యవసాయ విధానాలు అవలంబిస్తున్న 12,319 మంది ఛాంపియన్ రైతులను క్షేత్ర స్థాయి రైతు శిక్షకులుగా తయారు చేశాం. వారిలో 66 శాతం మంది మహిళలు ఉండడం విశేషం. ప్రకృతి వ్యవసాయ ఉపకరణాలు అందుబాటులో ఉంచడానికి 1,712 బయో సెంటర్లు ఏర్పాటు చేశాం. 2.83 లక్షల మంది రైతులు, 3.55 లక్షల ఎకరాలలో రసాయన రహిత ౹ూ2ూ వ్యవసాయాన్ని అనుసరించారు.10.38 లక్షల మంది ప్రకృతి వ్యవసాయ రైతులు౹ూ+ూ సర్టిఫికేషన్లో నమోదు చేసుకున్నారు. 33 వేల మంది రైతులు స్కోప్-ఆర్గానిక్ ధృవీకరణ పత్రాన్ని పొందారు.2026-27లో ౹ూజచీఖీ మొత్తం బడ్జెట్ ప్రతిపాదనలు-208.05 కోట్ల రూపాయలు. రైతు సంక్షేమానికి, రాష్ట్ర ఆర్థిక ప్రగతికి కీలకంగా నిలుస్తున్న వ్యవసాయ శాఖకు 2026-27 వార్షిక బడ్జెట్‌లో మొత్తం రూ 12,152.32 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

**2. ఉద్యాన శాఖ:** పంట పండించే రైతుకు స్థిరమైన ఆదాయ భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. దీనికి ఉద్యాన పంటలే కీలకం. సంప్రదాయ సాగు నుంచి అధిక ఆదాయం ఇచ్చే ఉద్యాన పంటల వైపు రైతులను ప్రోత్సహించడంలో ఉద్యానశాఖ నిబద్ధతతో పనిచేస్తోంది. ఉత్పత్తి, ఉత్పాదకత, నాణ్యత పెంపుపై దృష్టి సారించి ఉద్యాన రంగాన్ని ప్రభుత్వం ప్రాధాన్య శాఖగా గుర్తించింది. రాష్ట్ర +ూణూకి ఉద్యాన శాఖ రూ. 1,52,952 కోట్లు సమకూరుస్తోంది. పండ్ల ఉత్పత్తిలో 15.6 శాతం వాటాతో ఆంధ్రప్రదేశ్ దేశంలో మొదటి స్థానంలో ఉంది. ఆయిల్ పామ్, బొప్పాయి, నిమ్మ, కోకో, టమోటా, కొబ్బరి ఉత్పాదకతలో రాష్ట్రం ప్రథమ స్థానంలో, మిరపలో రెండో స్థానంలో నిలిచింది. 2016 లో ముఖ్యమంత్రి చొరవతో అరటి ఎగుమతులు ప్రారంభమై, ప్రస్తుతం 1.2 లక్షల మెట్రిక్ టన్నుల ఎగుమతులతో రాష్ట్రం ప్రపంచ అరటి మార్కెట్లో ప్రత్యేక గుర్తింపు పొందింది. రైతుల ఆదాయం పెంచేందుకు కొబ్బరి, పామాయిల్ తోటల్లో కోకో వంటి అంతర పంటలను ప్రోత్సహిస్తున్నాం. పామాయిల్ తోటల పెంపకానికి 2026-27లో 204 కోట్ల రూపాయలు ప్రతిపాదించాం. పశ్చిమ గోదావరి జిల్లాను కోకో హబ్‌గా అభివృద్ధి చేసి, కోకో సిటీ ఏర్పాటు చేసి చాక్లెట్ పరిశ్రమలను రాష్ట్రంలో నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటున్నాం. సూక్ష్మసేద్యం అమలులో దేశంలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. ప్రభుత్వం ఏర్పడిన తరువాత 5.5 లక్షల ఎకరాలను కొత్తగా సూక్ష్మసేద్య పరిధిలోకి తీసుకొచ్చాం. 202627 నాటికి మరో 3.75 లక్షల ఎకరాల లక్ష్యం పెట్టుకున్నాం. ఆటోమేషన్ విధానంతో 18,750 ఎకరాలకు ఈ ఏడాది సబ్సిడీ అందించి, నీరుఎరువుల ఆదాతో పాటు రైతుకు అధిక ఆదాయం కల్పిస్తున్నాం. పంటల వైవిధ్యం ద్వారా 202627 లో సంప్రదాయ పంటల నుంచి ఉద్యాన, వాణిజ్య పంటల కిందకు 5 లక్షల ఎకరాలు మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 2026-27లో సమగ్ర ఉద్యాన అభివృద్ధి పథకానికి 176.50 కోట్ల రూపాయలు ప్రతిపాదించాం. రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు లక్ష కోట్ల విలువైన ప్రాజెక్టును ప్రైవేటు పెట్టుబడులు, కేంద్ర సహకారంతో అమలు చేయడానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఇందులో ప్రభుత్వ వాటా రూ. 30 వేల కోట్లు కాగా, ఉద్యాన అభివృద్ధికి రూ. 15 వేల కోట్లు వెచ్చించనున్నారు. ఎనిమిది రాయలసీమ జిల్లాలతో పాటు ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో 22 ప్రధాన ఉద్యాన పంటలపై దృష్టి సారించి, నాణ్యమైన మొక్కల సరఫరా నుంచి ఎగుమతుల వరకు సమగ్ర అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉద్యాన విస్తీర్ణాన్ని 8.4 లక్షల హెక్టార్ల నుంచి 14.4 లక్షల హెక్టార్లకు పెంచడం లక్ష్యం. రాబోయే మూడు సంవత్సరాలలో 6 లక్షల హెక్టార్లు, ప్రతి సంవత్సరం 2 లక్షల హెక్టార్ల చొప్పున విస్తరణ జరుగుతుంది. సూక్ష్మసేద్యం, కోత అనంతర మౌలిక వసతులు, మార్కెటింగ్, బ్రాండింగ్, ప్రాసెసింగ్, ఎగుమతుల ప్రోత్సాహం ద్వారా రైతు ఆదాయం పెంపే ఈ ప్రాజెక్టు లక్ష్యం. 202627 లో ఉద్యానశాఖకు రూ. 1,123.86 కోట్ల బడ్జెట్ ను ప్రతిపాదిస్తూ, రైతు సంక్షేమం మరియు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి ఉద్యాన రంగాన్ని అభివృద్ధి చేస్తున్నాం.

**3. పట్టుపరిశ్రమ శాఖ** సాంప్రదాయంగా పట్టు ఉత్పత్తిచేసే రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ రెండవ అతి పెద్ద రాష్ట్రం. రాష్ట్రంలో 1.52 లక్షల ఎకరాల్లో పట్టు సాగు చేస్తున్నారు. 2025-26లో 90 శాతం రాయితీతో షెడ్యూల్డ్ తెగల పట్టు రైతులకు 2.98 కోట్ల రూపాయలు, షెడ్యూల్డ్ కులాల పట్టు రైతులకు 1.92 కోట్ల రూపాయలు ఖర్చు చేయడమైనది. 2026-27లో పట్టుపరిశ్రమకు 95.87 కోట్ల రూపాయలు బడ్జెట్ లో ప్రతిపాదించాం.



**4. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ:** "రైతు శ్రమ దోపిడీకి గురి కాకూడదు, ఆయన శ్రమ సంపదగా మారాలి." మార్కెటింగ్ శాఖ రైతులకు సరైన ధర కల్పించడానికి, ధరలు స్థిరీకరించడానికి కృషి చేస్తోంది. రాష్ట్రంలో మొత్తం 129 రైతు బజార్లు ఉన్నాయి, మరో 11 రైతు బజార్లు పురోగతిలో ఉన్నాయి. డిజిటల్ రైతు బజార్లను ప్రారంభించి ఇంటివద్దకే నాణ్యమైన కూరగాయలను సరసమైన ధరలకు సరఫరా చేస్తున్నాము. ప్రస్తుతం మార్కెట్లో టమాటా ధరలు తగ్గటంతో రైతులను ఆదుకోవడం కోసం నో లాస్-నో ప్రాఫిట్ క్రింద టమాటాలను సేకరించి రైతుబజార్లలో అమ్ముతున్నాము. దీనికి అదనంగా 8 జిల్లాలలో ప్రధాన పట్టణాలలో మొబైల్ రైతుబజార్ల ద్వారా టమాటా అమ్మకాల్ని ప్రారంభించాము. రాష్ట్రంలో 5 ప్రాంతాలలో అనగా (1) విశాఖపట్నంలో వీఌూ కాలనీ, (2) గోపాలపట్నం, (3) విజయవాడ, (4) గుంటూరు, (5) తిరుపతి లలో౹ూూ పద్ధతిలో అత్యాధునిక రైతు బజార్లను నిర్మిస్తున్నాము. ఇందులో వినియోగదారులకు అవసరమైన ఆధునిక సదుపాయాలు, కోల్డు స్టోరేజిలు, డిజిటల్ యాప్ ద్వారా లావాదేవీలు మొదలగు సదుపాయాలు కల్పిస్తాము. రాష్ట్రంలో 5.92 కోట్ల రూపాయలతో 25 రైతు బజార్లను ఆధునికీకరణ చేపట్టడంతో మొట్టమొదటిసారిగా ఈ రైతు బజార్లకు ×ూూ సర్టిఫికేషన్ లభించింది. గత 20 నెలల్లో రాష్ట్రంలో ఏ పంట ధర తగ్గినా..ఏ ఒక్క రైతూ నష్టపోకూడదన్న లక్ష్యంతో ధరల స్థిరీకరణకు గత బడ్జెట్‌లో 300 కోట్ల రూపాయలు పెట్టినప్పటికీ, దాదాపు రెట్టింపుగా 588 కోట్ల రూపాయలు ఖర్చుచేసి సుమారు లక్ష మంది రైతులను ప్రభుత్వం ఆదుకుంది. ఇది రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను తెలియపరచుచున్నది. ఇందులో తోతాపూరి మామిడి రైతులకు 190 కోట్ల రూపాయలు, కడప కర్నూలు ఉల్లి రైతుల నుంచి ఉల్లి కొనుగోలుకు 17.56 కోట్ల రూపాయలు, ఉల్లి పంట నష్ట పరిహారం కింద హెక్టారుకు రూ.25 వేలు ఉన్న పరిహారాన్ని 50 వేల రూపాయలకు పెంచి ఉల్లి రైతులకు 128.33 కోట్ల రూపాయలు చెల్లించాము. అలాగే, పొగాకు రైతులకు 240 కోట్ల రూపాయలు, కోకో రైతులకు 12 కోట్ల రూపాయలు చెల్లించాము. 2026-27లో ధరల స్థిరీకరణ నిధి కింద 500 కోట్ల రూపాయలను ప్రతిపాదించాం, కానీ అవసరమైతే అదనంగా ఎంతైనా ఖర్చుపెట్టడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. 2026-27లో మార్కెటింగ్ శాఖకు 515.39 కోట్ల రూపాయల బడ్జెట్ ప్రతిపాదిస్తున్నాం.

**5. సహకార శాఖ:** రాష్ట్రంలో 2021 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలలో (౹ూజూ) 2017 సంఘాలు 62.34 కోట్ల రూపాయల వ్యయంతో వ-౹ూజూ గా మార్పుచెందాయి.ఇవి డిజిటల్ విధానంలో రోజు వారీ లావాదేవీలను నిర్వహిస్తున్నాయి. వ్యవసాయ మౌలిక సదుపాయాలు నిధి (ఱూ×ఖీ)తో౹ూజూలను బహుళ ప్రయోజన సౌకర్య కేంద్రాలుగా మారుస్తున్నాము. 4.37 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యంతో 780 గోదాములు నిర్మించబడ్డాయి. 2026-27 సంవత్సరానికి సహకారశాఖకు రూ. 209.30 కోట్ల బడ్జెట్ ప్రతిపాదిస్తున్నాం.

**6. పశుసంవర్ధక శాఖ:** రైతులకు వ్యవసాయ ఆదాయంతో పాటు, పాడితో అదనపు ఆదాయం చేకూరుతుంది. మన రాష్ట్రం అపారమైన పశువనరులకు ఆలవాలం. ప్రపంచ ప్రసిద్ది చెందిన ఒంగోలు, పుంగనూరు గోజాతులు, శ్రేష్టమైన నెల్లూరు, మాచెర్ల జాతి గొర్రెలు, ఆశిల్ జాతి కోళ్ళు సైతం మన రాష్ట్రంలో ఉండడం మనకు గర్వకారణం. గౌరవ ముఖ్యమంత్రిగారి ప్రోత్సాహంతో పశుపోషకులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ 2026-27 నాటికి దేశంలో పాలు, మాంసం, గుడ్ల ఉత్పత్తిలో మొదటి మూడు స్థానాల్లో నిలవాలని మన ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఈ ప్రభుత్వం వచ్చాక, 13,750 పశుఆరోగ్య శిబిరాలను నిర్వహించి 7.34 లక్షల పశువులకు చికిత్స అందించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 26.55 లక్షలకు పైగా కృత్రిమ గర్భధారణలు చేశాము. లింగ నిర్ధారిత వీర్య నాళికల పంపిణీ ద్వారా 9,793 పెయ్య దూడలు ఉత్పత్తి చేయడం జరిగింది. పశువుల ఆరోగ్య పరిరక్షణకు ఈ సంవత్సరంలో 3.68 కోట్ల వ్యాధి నిరోధక టీకాలు వేశాం. అలాగే 1.71 కోట్ల గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు వేసి పశు సంపద ఆరోగ్యాన్ని మరింత బలోపేతం చేశాము. పశువుల పోషణకు 1,826 మెట్రిక్ టన్నుల నాణ్యమైన పశుగ్రాస విత్తనాలు, అలాగే 10,007 మెట్రిక్ టన్నుల పశు దాణాను సరఫరా చేయడం జరిగింది. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో 36,016 గోకులాలు మంజూరు చేశాము. బహువార్షిక పశుగ్రాసం సాగు పథకం ద్వారా 8,193 ఎకరాలలో పశుగ్రాసాలను అందుబాటులోకి తెచ్చాము.

**2026-27 ఆర్థిక సంవత్సరంలో ప్రతిపాదనలు:** షెడ్యూల్డు కులాలు / షెడ్యూల్డు తెగలు, పేద పశుపోషకులకు 50,000 గోకులాలను నిర్మించాలని ప్రతిపాదించాం. నూరు శాతం రాయితీపై 2.65 లక్షల ఎకరాలలో బహువార్షిక పశుగ్రాసాల అభివృద్ధికి ప్రతిపాదించాము. వీధి పశువులకు రక్షణ కొరకు 10 లక్షల రూపాయల యూనిట్ ఖరీదుతో జిల్లాకు ఐదు చొప్పున ఉపాధి హామీ నిధుల అనుసంధానంతో గోశాలలను నిర్మించాలని, ప్రతిపాదించాము. పశుగ్రాస భద్రతకొరకు 22 కోట్ల రూపాయలు ప్రతిపాదించాం. రాయితీపై పాలు పితుకు యంత్రాలు, గడ్డి కత్తిరించు యంత్రాలు, మాగుడు గడ్డి తయారీ యంత్రాలు, పశు దాణా, మాగుడుగడ్డి, పశుగ్రాస విత్తనాలు, ఖనిజ లవణ మిశ్రమాలు సరఫరా చేయడం జరుగుతుంది. పశువులు/జీవాలు మరణించినట్లైతే పరిహారం చెల్లించడం జరుగుతుంది. దీని ఆధారంగా పశుబీమా ఇతర పథకాలు వర్తిస్తాయి. 2026-27లో పశుసంవర్ధక శాఖకు 1121.26 కోట్ల రూపాయల బడ్జెట్ ప్రతిపాదించాం.

**7. మత్స్యశాఖ:** చేపల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ 29 శాతం వాటాతో, సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో 34 శాతం (21,246 కోట్ల రూపాయలు) వాటాతో దేశంలో ప్రథమ స్థానంలో ఉంది. సుమారు 75 శాతం రొయ్యల ఉత్పత్తి మన రాష్ట్రం నుంచి జరుగుతోంది. 2025-26కు 66.62 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యానికిగాను జనవరి 2026 నాటికి 53.25 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధించబడింది. 2025-26 సంవత్సరానికి మత్స్యరంగంలో 19 శాతం వృద్ధి రేటు సాధించగలమని అంచనా వేయడమైంది. 2026-27 కి 20 శాతం వృద్ధి రేటు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. జోన్, నాన్ జోనింగ్ తో సంబంధం లేకుండా అర్హులైన ఆక్వా రైతులకు యూనిట్ కు రూ.1.50పైసలు చొప్పున విద్యుత్ సరఫరా చేస్తున్నాము. 2025-26 సంవత్సరంలో (జనవరి 2025 వరకు) ఆక్వా కల్చర్ రైతులకు విద్యుత్ సబ్సిడీగా 627 కోట్ల రూపాయలు ఖర్చు చేయబడింది. 2026-27 సంవత్సరానికి అవసరమైన సబ్సిడీ మొత్తం 1,145 కోట్ల రూపాయలు. ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటివరకు 2705 కొత్త ఆక్వా కనెక్షన్లు ఇవ్వబడ్డాయి. సముద్ర మత్స్య అభివృద్ధి:

"మత్స్యకార సేవ" పథకం కింద వేట నిషేధ కాల భృతిని కుటుంబానికి 10 వేలు నుండి 20 వేల రూపాయలకు పెంచి 1,21,433 కుటుంబాలకు 242.86 కోట్ల రూపాయలు విడుదల చేశాం. డీజిల్ సబ్సిడీగా 50 కోట్ల రూపాయలతో 21,574 పడవలకు లబ్ది చేకూరింది. భద్రత కోసం 4,274 పడవలకు ట్రాన్స్‌పాండర్లు ఏర్పాటు చేసి 27,626 మత్స్యకారులకు రక్షణ కల్పించాం.౹ూవీమ్ కింద 823 పడవ యూనిట్లు సరఫరా చేశాం. జీవవైవిధ్య పెంపు కోసం 22 కృత్రిమ రీఫ్‌లు 7.7 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేశాము. ఫేజ్-××లో 162 యూనిట్లకు 50.22 కోట్ల రూపాయలు మంజూరు చేయబడింది.. అత్యంత లాభదాయకమైన సముద్ర నాచు సాగుకు 7 పైలెట్ ప్రాజెక్టులను ప్రారంభించి 1440 మహిళా ౹ూ౦+ లకు శిక్షణ ఇచ్చాము. భవిష్యత్తులో దీనిని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తాము. ఆక్వాకల్చర్ అభివృద్ధి: బాపట్ల జిల్లాలో 88.08 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్క్ నిర్మాణంలో ఉంది. ఖీూూతో కలిసి +జుఖీ-8 కింద 110 కోట్ల రూపాయలతో ఐదేళ్ల ప్రాజెక్టు అమలు చేయనున్నారు. మంచినీటి మత్స్య అభివృద్ధి: 481.78 లక్షల చేప పిల్లలను 3,458 జలాశయాల్లో విడుదల చేయడంతో 2.17 లక్షల మత్స్యకారులకు లబ్ది చేకూరింది. 102 ౹ూఖీజూ లను ఖీఖీూలుగా తయారుచేసాము. 2026-27 ప్రతిపాదనలు: చేప పిల్లల విడుదల, ఐస్ బాక్సులు, ఫిష్ సీడ్ ఫామ్‌ల నిర్వహణ, పడవల మరమ్మతులు, ఏరేటర్లు, కోల్డు స్టోరేజ్‌లు, చెరువుల ఆటోమేషన్ వంటి కార్యక్రమాలు ప్రతిపాదించాం. జూూ౹ూవీమ్: హ్యాచరీలు,బయోఫ్లాక్ యూనిట్లు, ఐస్ ప్లాంట్లు, ఫీడ్ మిల్లులు, హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, కృత్రిమ రీఫ్‌లకు గాను 398 కోట్ల రూపాయిలను ప్రతిపాదించాం.౹ూవీమ్-×× క్రింద కొత్త బోట్లు, వలలు, ఇంజన్లు సరఫరా చేయటానికి చర్యలు తీసుకుంటున్నాము. 2026-27లో మత్స్య రంగ అభివృద్ధికి మొత్తం 523.525 కోట్ల రూపాయిలను ప్రతిపాదించాం.

**8. ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం:** వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో సాంప్రదాయ విద్య మరియు పరిశోధనలో మార్పులు తీసుకువస్తూ క్లాసు రూము అభ్యసనాన్ని తగ్గిస్తూ క్షేత్రస్థాయి అభ్యసనానికి ప్రాధాన్యత ఇస్తున్నాము. అధిక దిగుబడి ఇచ్చే కొత్త వంగడాల పరిశోధనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాము. వ్యవసాయ డ్రోన్ పైలెట్ శిక్షణలో డి.జి.సి.ఎ. ధృవీకరణను పొందిన మొదటి వ్యవసాయ విశ్వవిద్యాలయం. ఇప్పటి వరకు 534మంది డ్రోన్ పైలెట్‌లకు శిక్షణ ఇచ్చాం. కుప్పం, బాపట్ల, పల్నాడు,విజయనగరంలో కొత్త కృషి విజ్ఞాన కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలను ఐ.సి.ఎ.ఆర్.కు పంపించాం. 2026-27లో ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కోసం రూ.504.11 కోట్లు బడ్జెట్ ప్రతిపాదించబడ్డాయి.

**9. డాక్టర్ వైఎసఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం:** నూతన పరిశోధన ప్రాజెక్టుల కొరకు 10.86 కోట్ల రూపాయలతో 11 తేనెటీగల అభివృద్ధి ప్రాజెక్టులను చేపడుతున్నాము.అరకు కాఫీ ప్రొడక్షన్ అండ్ వాల్యూ ఎడిషన్, కోకో బీన్స్ ప్రాసెసింగ్ అండ్ చాక్లెట్ మేకింగ్, వాల్యుయేషన్ ఆఫ్ బనానా సూడో స్టెమ్ మొదలైన కార్యక్రమాలు చేస్తున్నాము. నాణ్యమైన మొక్కల, విత్తనాల అభివృద్ధి కొరకు, కొబ్బరి (22346), టిష్యూకల్చర్ అరటి (10495), కోకో (74345), అంటు మామిడి మొక్కలు (1930), అంటు జీడిమామిడి మొక్కలు (26151) మొదలగు అధిక దిగుబడిని ఇచ్చే మొక్కలను రైతులకు సరఫరా చేశాం. ఆర్.కే.వి.వై. ప్రాజెక్టు కింద విశ్వవిద్యాలయం పరిధిలో13.13 కోట్ల రూపాయలతో నూతన కార్యక్రమాలు చేపట్టాము. 2026-27లో డాక్టర్ వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం కోసం బడ్జెట్ రూ.97.99 కోట్లు ప్రతిపాదించబడ్డాయి.

**10. శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం:** దేశంలోనే మొట్టమొదటిగా పశుసంవర్ధక డిప్లొమా కోర్సును ఈ విశ్వ విద్యాలయంలో ప్రారంభించాం. రేబిస్ వ్యాధిని గుర్తించడానికి అత్యాధునిక పరిశోధన శాలను విశ్వవిద్యాలయానికి కేటాయించబడినది. ఈ విశ్వవిద్యాలయానికి 2025-26 సంవత్సరానికి 113.04 కోట్ల రూపాయిలు వివిధ విభాగాల అభివృద్ధికి కేటాయించబడింది. సుమారు 208 లక్షల ఒంగోలు జాతి, 132 లక్ష పుంగనూరు జాతి వీర్యనాళికలు, 900 వనరాజా కోళ్ళను రైతులకు అందజేసాము. స్వజాతి పశువులు అంతరించి పోకుండా, వాటి ద్వారా ఎక్కువ పాలు ఉత్పత్తి చేసేవిధంగా తయారు చేయడానికి పశువైద్యవిశ్వవిద్యాలయం, తిరుమల తిరుపతి దేవస్థానముతో ఒప్పందం కుదుర్చుకుంది. 2026-27లో శ్రీ వేంకటేశ్వరపశువైద్య విశ్వవిద్యాలయంకోసం బడ్జెట్ రూ.163.01 కోట్లు ప్రతిపాదించబడ్డాయి.

**11. ఆంధ్రప్రదేశ్ మత్స్య విశ్వవిద్యాలయం:** విశ్వవిద్యాలయ ప్రధాన లక్ష్యం మత్స్య మరియు ఆక్వాసాగురంగాలలో నాణ్యమైన వృత్తిపర విద్యను అందించడం, మరియు పరిశోధనలను ప్రోత్సహించడం. రాష్ట్రంలో =ాఖ లకు సాంకేతిక సాయం అందించడం. 2026-27లో ఆంధ్రప్రదేశ్ మత్స్య విశ్వవిద్యాలయంకోసం రూ.39.20 కోట్లు బడ్జెట్ ప్రతిపాదించబడ్డాయి.

**12. విద్యుత్:** ఆంధ్రప్రదేశ్ ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకం రాష్ట్రంలో 22.5 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు రోజుకు 9 గంటలపాటు నిరంతర పగటి ఉచిత విద్యుత్ సరఫరా అందించబడుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (31 డిసెంబర్ 2025 నాటికి) ఈ పథకానికి 13,241.17 కోట్ల రూపాయల సబ్సిడీ వ్యయం జరిగింది. ఈ పథకం కింద గ్రామీణ ఉద్యాన నర్సరీలు, చెరకు రైతులకు కూడా ఉచిత విద్యుత్ అందించబడుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 68,988 కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం జరిగింది. 2026-27లో విద్యుత్ సబ్సిడీ అవసరాలకు 13,722.00 కోట్ల రూపాయలు ప్రతిపాదించాం.

**14. ఎన్.టి.ఆర్ జలసిరి:** 2026-27లో ఎన్.టి.ఆర్ జలసిరి కార్యక్రమం కోసం బోర్లను ఉచితంగా వేయడానికి మోటార్లను ఉచితంగా పంపిణీ చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసాము.

**15. నీటి వనరుల శాఖ:** రైతన్నా మీ కోసం కార్యక్రమంలోని పంచ సూత్రాలలో మొదటిదైన "నీటి భద్రత"కు అధిక ప్రాధాన్యతనిస్తూ అసంపూర్తిగా ఉన్న సాగునీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి, అవసరమైన చోట కాలువల పూడిక తీతకు నీటి వనరులశాఖ చర్యలు తీసుకుంటుంది.

సాగు నీటి పారుదల ప్రాజెక్టుల నిర్వహణకు 2026-27లో రూ.14,276.89 కోట్లు ప్రతిపాదిస్తున్నాం. మొత్తం వ్యవసాయ & అనుబంధ శాఖల బడ్జెట్ ప్రతిపాదన రాష్ట్ర ప్రభుత్వం తరపున వ్యవసాయ మరియు అనుబంధ శాఖల బడ్జెట్ 2026-27 సంవత్సరానికి గాను మొత్తం రూ.53,752.12 కోట్లు ప్రతిపాదిస్తున్నాను అని మంత్రి అచ్చెన్నాయుడు అసెంబ్లీలో తెలిపారు.

# శివరాత్రి రోజున 1.50 లక్షల మంది భక్తుల దర్శనానికి విస్తృత ఏర్పాట్లు








## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**శ్రీశైలం / నంద్యాల, ఫిబ్రవరి 13 :-(నంది పత్రిక)** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివరాత్రి రోజున సుమారు 1.50 లక్షల మంది భక్తులు శ్రీశైలానికి తరలివచ్చే అవకాశమున్న నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి తెలిపారు. శనివారం నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల దృష్ట్యా ఆలయ ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాలను ఆమె స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శివరాత్రి రోజున సుమారు 20 గంటల వ్యవధిలో భక్తులు ప్రశాంతంగా, సౌకర్యవంతంగా దర్శనం చేసుకునే విధంగా సమగ్ర ప్రణాళిక అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. భక్తులు అర్ధగంట వ్యవధిలోనే శ్రీ శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం లో స్వామివారి, అమ్మవార్ల దర్శనం పూర్తి చేసుకునేలా క్యూలైన్లు, భద్రతా ఏర్పాట్లు, ప్రసాద పంపిణీ వ్యవస్థలను సమర్థవంతంగా ఏర్పాటు చేశామని తెలిపారు. దర్శనం అనంతరం భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. శుక్రవారం రోజున దాదాపు 80 వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకోవడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వామివారి ప్రసాదం, దేవస్థాన భోజన వసతి అందించి సాఫీగా నిర్వహించగలిగామని కలెక్టర్ వివరించారు. బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు భక్తులు ఇదే విధంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే దృష్ట్యా టోల్ గేట్ రుసుము మినహాయింపు, రాత్రి వేళల్లో ప్రయాణాలకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. అటవీ మార్గంలో పాదయాత్రగా వచ్చే భక్తుల సౌకర్యార్థం 13 ప్రాంతాల్లో త్రాగునీరు, అన్నదానం, వైద్య సేవలు, చలువ పందిళ్లు తదితర సదుపాయాలతో స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

అటవీ మార్గంలో ఎవరైనా అస్వస్థతకు గురైతే వెంటనే చికిత్స అందించేందుకు 7 అంబులెన్సులు, వైద్య సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అవసరమైతే స్ట్రెచర్ల ద్వారా సమీప ఆసుపత్రులకు తరలించే చర్యలు కూడా చేపట్టినట్లు చెప్పారు. అటవీ ప్రాంతంలో ప్రయాణించే భక్తులు తగు జాగ్రత్తలు పాటిస్తూ శివనామస్మరణతో దర్శనం పూర్తి చేసుకుని సురక్షితంగా స్వస్థలాలకు చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.





# శ్రీశైలం దేవస్థానంలో ఏర్పాట్లను పరిశీలించిన దేవదాయ కమిషనరు





**శ్రీశైలం ఫిబ్రవరి 14(నంది పత్రిక)** మహాశివరాత్రి ఏర్పాట్లను దేవదాయ కమిషనరు శ్రీ కె. రామచంద్రమోహన్ పరిశీలించారు. ఆలయ ప్రాంగణం, క్యూలైన్లు మొదలైనవాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిశీలనలో చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ శ్రీ ఎస్.ఎస్. అజాద్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనరువారు మాట్లాడుతూ క్యూలైన్లలో ఎటువంటి తొక్కిసలాట లేకుండా ఉండేందుకుగాను పోలీస్‌శాఖ సమన్వయంతో తగు ఏర్పాట్లు ఉండాలన్నారు. అలాగే తగినస్థాయిలో సెక్యూరిటీ సిబ్బందిని మరియు శివసేవకులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. క్యూకాంప్లెక్స్‌లోనూ నిరంతరం అల్పాహారం, మంచినీరు, బిస్కెట్లు మొదలైనవాటిని అందజేస్తుండాలన్నారు. క్యూలైన్లలో కూడా నిరంతరం మంచినీటిని అందజేస్తుండాలన్నారు. క్యూలైనులో ఏర్పాటు చేయబడిన వాటర్ పాయింట్లకు నిరంతరం నీటిసరఫరా ఉండాలన్నారు. క్యూలైన్లలో అవాంఛనీయ సంఘటనలు నిరోధించేందుకు మరియు అత్యవసర సమయాలలో వినియోగించుకునేందుకు క్యూలైన్లలో ఏర్పాటు చేయబడిన అత్యవసర గేట్లు ( ఎమర్జెన్సీ ఎగ్జిట్ గేట్లు) సజావుగా పనిచేసేవిధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా క్యూకాంప్లెక్స్‌లోని శౌచాలయాల శుభ్రతపట్ల ప్రత్యేకశ్రద్ధ కనబర్చాలన్నారు. అన్నీ శౌచాలయాలలో కూడా ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతరం నీటిసరఫరా ఏర్పాటు ఉండాలన్నారు. శివదీక్షా భక్తులకు ప్రత్యేక క్యూలైన్లలో కూడా మంచినీరు ఉండాలన్నారు. ఇంకా కమిషనరు వారు మాట్లాడుతూ భక్తులు అధికసమయం క్యూలైన్లలో వేచివుండకుండా త్వరితంగా ప్రసాదాలను అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా భక్తులు ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్నప్రసాదవితరణ జరుగుతుండాలన్నారు. ఆయావంటకాలన్నీ రుచికరంగా ఉండేందుకు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. అన్నప్రసాదాలను స్వీకరించేందుకు వచ్చిన భక్తులు అధికసమయం వేచివుండకుండా వుండేందుకు తగు చర్యలు చేపట్టాలని కూడా ఆదేశించారు. ఇందుకుగాను అన్నదానమందిరంలోని ఆయా భోజనశాలలో తగు ముందస్తు ఏర్పాట్లు ఉండాలన్నారు. అన్నప్రసాద వితరణ సమయములో సంబంధిత అధికారులు ప్రతి హాలులో కూడా అన్నప్రసాద వితరణ సజావుగా జరిగేటట్లు పర్యవేక్షిస్తుండాలన్నారు. ప్రతి హాలును కూడా ప్రత్యేకంగా సిబ్బందిలో ఒకరు నిరంతరం పర్యవేక్షిస్తుండాలన్నారు. అన్నదాన మందిరములో శుచీ శుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు.

ఎప్పటికప్పుడు అన్నదాన మందిరాన్ని శుభ్రపరుస్తుండాలని సిబ్బందిని ఆదేశించారు. క్షేత్రపరిధిలో పారిశుద్ధ్యంపైకూడా ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలన్నారు. చెత్తాచెదారాలను ఎప్పటికప్పుడు తొలగించేవిధంగా పర్యవేక్షక సిబ్బంది తగు చర్యలు చేపట్టాలన్నారు. అన్ని శౌచాలయాలకు నిరంతరం నీటిసరఫరా ఉండేవిధంగా తగు ఏర్పాట్లు ఉండాలన్నారు. శౌచాలయాలు కూడా ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తుండాలన్నారు. ముఖ్యంగా సిబ్బంది అందరు కూడా భక్తులతో మర్యాదగా మెలగాలన్నారు. భక్తులు అడిగిన సమాచారాన్ని శివసేవకులు, సిబ్బంది ఓపికగా అందిస్తుండాలన్నారు. ఆలయ సమాచార వ్యవస్థద్వారా నిరంతరం భక్తులకు సమాచారాన్ని తెలియజేస్తుండాలన్నారు.





## బిజెపితో బిఆర్ఎస్ పొత్తులకు తెర

మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తుకు తొలి అడుగు పడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కంచుకోట ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ బలహీన పడిందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీతో పొత్తు పెట్టుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయని అన్నారు. కమ్యూనిస్టులను తోక పార్టీగా అభివర్ణించిన బీఆర్ఎస్.. ఇప్పుడు సీపీఐకు మద్దతు ఇస్తానంటోందని వ్యాఖ్యలు చేశారు. తోక పార్టీలకే.. బీఆర్ఎస్ తోక పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. సీపీఐ అడగకుండానే.. కొత్తగూడెంలో సీపీఐకు కేటీఆర్ ఓపెన్ ఆఫర్ ఇవ్వటం దిగజారుడే అని చెప్పుకొచ్చారు. కేసీఆర్, బీఆర్ఎస్‌ను అసెంబ్లీలో కూనంనేని సాంబశివరావు ఎన్ని మాటలు అన్నారో కేటీఆర్‌కు గుర్తు లేదా అని కవిత ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కూనంనేని ఆరోపణలను కేటీఆర్ ఒప్పుకున్నట్లేనా అని కవిత నిలదీశారు. కార్మికుల కోసం సీపీఐకు మద్దతు అంటోన్న కేటీఆర్ నయ వంచన చేసుకుంటున్నారని అన్నారు. అవసరం వచ్చినప్పుడు.. బీఆర్ఎస్‌కు కార్మికులు గుర్తొస్తారని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని మున్సిపల్ ఫలితాలు చెప్తున్నాయన్నారు. మున్సిపాలిటీలను తీర్చిదిద్దానని చెప్పుకుంటోన్న కేటీఆర్.. ఇప్పుడేమంటారని ప్రశ్నించారు. ఈ స్థానాలు రావడమే ఎక్కువ అన్నట్లు కేటీఆర్ మాట్లాడటం సిగ్గు చేటని విమర్శించారు. 'నేనే రాజు నేనే మంత్రి.. సీఎం పదవి ఆరు నెలలు బోనస్' అంటోన్న రేవంత్.. రైతుల బోనస్ గురించి మాట్లాడాలని కవిత డిమాండ్ చేశారు. జాగృతిపై కామెంట్స్ చేస్తోన్న వారికి చెప్తున్న.. ఇది జస్ట్ ట్రైలర్.. పిక్చర్ బాకీ హై' అని అన్నారు కవిత. కరీంనగర్ కార్పొరేషన్ కోసం బీజేపీ అష్టకష్టాలు పడుతోందన్నారు.

## శాంతిరామ్ ఇంజనీరింగ్ కాలేజీలో జెనరేటివ్ ఏఐ హ్యాకథాన్ ప్రోగ్రామ్ విజయవంతం



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 14. (నంది పత్రిక ):** శాంతిరామ్ ఇంజనీరింగ్ కాలేజీ, స్మార్ట్‌బ్రిడ్జ్ మరియు నాస్కామ్ ఫ్యూచర్‌స్కిల్స్ ప్రైమ్‌ల సంయుక్తాభివృద్ధిలో 'జెనరేటివ్ అఐ అంశం పైన 11-02-2026 నుండి 14-02-2026 నాలుగు రోజుల పాటు హ్యాకథాన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.ప్రోగ్రామ్‌లో మొదటి రెండు రోజులు వర్చువల్ బూట్‌క్యాంప్‌గా, చివరి రెండు రోజులు ఆన్-క్యాంపస్ మోడ్‌లో హ్యాకథాన్ నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ప్రోగ్రామ్ మేనేజర్ అక్షయ్ కుమార్ విద్యార్థులు అభివృద్ధి చేసిన ప్రాజెక్టులను సమీక్షించి విజేతలను ప్రకటించారు.శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జెనరేటివ్ అఐ కేవలం సృజనాత్మకతను పెంచడమే కాకుండా, ఉద్యోగ అవకాశాలను కూడా భారీగా పెంచుతోంది. ఐటీ డేటా సైన్స్, మార్కెటింగ్, డిజైన్, హెల్త్‌కేర్ వంటి రంగాల్లో అఐ స్పెషలిస్టులు, ప్రాంప్ట్ ఇంజనీర్లు, అఐ డెవలపర్లకు డిమాండ్ ఎక్కువగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ డాక్టర్ డేవిడ్ సుకీర్తి కుమార్ , అక్షయ్ కుమార్ ( ప్రోగ్రామ్ మేనేజర్, స్మార్ట్ బ్రిడ్జి ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్), ట్రైనింగ్ & ప్లేస్మెంట్ ఆఫీసర్ కిషోర్ నాయుడు , ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ జితేంద్ర మరియు విద్యార్థులు హాజరు అయ్యారు.




## అనిమియా పై ఉచిత రక్త పరీక్షలు



**బద్వేల్ ఫిబ్రవరి 14 (నంది పత్రిక ):** బద్వేల్ పట్టణంలోని యు పి హెచ్ సి సురేంద్రనగర్ బాలుర హైస్కూల్లో శనివారం బెంగుళూరు లోని సెయింట్ జాన్స్ మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో, విద్యార్థి, విద్యార్థులకు ఉచిత రక్త పరీక్షలు జరిగాయి, ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్య మాట్లాడుతూ, 14 నుండి 40 సంవత్సరాల వారికి రక్త పరీక్షలు ఉచితంగా చేయడం జరిగిందన్నారు. బాల బాలికలకు, స్త్రీలకు హిమేఫిలియా సికిల్ సెల్ అనీమియా, ఎర్ర రక్త కణాల అసాధారణలకు మొదలగు రక్త పరీక్షలు చేయడం హర్షినియమన్నారు. వ్యాధి నిర్ధారణ అయితే ఉచిత పరీక్ష మరియు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటసుబ్బారెడ్డి, హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్ధన్ రావు, ఏఎన్ఎం సుధా, ఉపాధ్యాయులు, ఆశలు పాల్గొన్నారు.




## బండి ఆత్మకూరులో ఉత్సవమూర్తుల గ్రామోత్సవం

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 14:** బండి ఆత్మకూరులో ఉత్సవమూర్తుల గ్రామోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా ఓంకార పుణ్యక్షేత్రానికి ఉత్సవ విగ్రహాలు చేరేముందు ముందుగా గ్రామంలో ఉత్సవాన్ని నిర్వహించారు. ప్రత్యేకించి నందికోలా అనేది శివాలయాల్లో నందీశ్వరుని సేవకు ప్రత్యేకించిన పూజా విధానం. శివపార్వతుల విగ్రహాలను గ్రామంలో ఊరేగించే ముందు ముందుగా నందికోలను ప్రదర్శించారు. నంది ధ్వజానికి మొదటి పూజ చేయడం వల్ల అడ్డంకులు తొలగి ఉత్సవాలు సమృద్ధిగా జరుగుతాయని ప్రజలలో విశ్వాసం ఉంది. ఇది ఒక రకంగా శివతాండవానికి సంబంధించినటువంటి ప్రత్యేక నృత్యం. మొదట నందికోలకు నారికేళం సమర్పించిన తర్వాతనే శివయ్యను వేడుకుంటారు కాబట్టి అదియును గాక శివయ్యకు నంది ద్వారపాలకుడు కూడా లాంటిది కాబట్టి ఆయన అంగీకారం తీసుకొని మొక్కు బడులు ఏవైనా ఉంటే చెబుతారు ఆ విధంగా శివయ్య అనుగ్రహానికి తొందరగా పాత్రులు కావడానికి ఈ నందికోలా ఉత్సవాన్ని నిర్వహించారు. భక్తుల కోరికలు తొందరగా తీరడానికి పాపాలు తొలగించడానికి ఉపయోగపడుతుందని భక్తుల యొక్క విశ్వాసం. హిందూ మతాలకు విశ్వాసంగా నందికోలకు కాషాయం జెండాను కడతారు. ఈ జెండా దుష్టశక్తుల నుండి రక్షణ ఇస్తుందని, గ్రామోత్సవం నిర్వహించే సమయంలో దుష్ట శక్తులు గ్రామ ప్రవేశం చేయకుండా ఉంటాయని,భక్తి గుర్తింపును పెంచుతుందని నమ్మకం. శివుని వాహనం ధర్మం ధైర్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఎంతో ప్రాధాన్యత కలిగిన నందికోల ఉత్సవాన్ని గ్రామంలో మేళ తాళాల మధ్య ఘనంగా నిర్వహించారు.గ్రామపెద్దలు,భక్తులు ఈ ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామోత్సవం అనంతరం ఉత్సవ విగ్రహాలు బండి ఆత్మకూరు నుండి సింగవరం సోమయాజపల్లి గ్రామాల మీదుగా ఓంకార పుణ్యక్షేత్రానికి చేరుకున్నాయి.

## ఎక్స్ అఫీషియో సభ్యులకు ఓటు హక్కు

మున్సిపల్ పరోక్ష ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన జారీ చేసింది. మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికల్లో ఎక్స్‌అఫీషియో సభ్యుల ఓటుహక్కుపై స్పష్టతనిచ్చింది. తెలంగాణ మున్సిపాలిటీస్ చట్టం-2019 ప్రకారం.. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఇతర ఎక్స్‌అఫీషియో సభ్యులకు ఓటు హక్కు తప్పనిసరి అని తెలిపింది. మున్సిపల్ పరిధిలో ఓటరుగా నమోదు కానివారు ఓటు వేసేందుకు అనర్హులని సీఈసీ స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది.

# దామోదర సంజీవయ్య 105వ జయంతి వేడుకలు

## అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య

## దామోదరం సంజీవయ్య జాతికి అందించిన సేవలు చిరస్మరణీయం

## జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్




**నంద్యాల బ్యూరో, ఫిబ్రవరి, 14(నంది పత్రిక):-** అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య అని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఉమ్మడి రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 105వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి డిఆర్ఓతో పాటు కలెక్టరేట్ ఏఓ సుభాకర్ రావు, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, దళిత సంఘాల నాయకులు, సఫాయి కర్మచార కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం వచ్చిన తర్వాత దళితుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి దామోదరం సంజీవయ్యని అన్నారు. కష్టకాలంలో విద్యాభ్యాసాన్ని కొనసాగించి అనేక సవాలను ఎదుర్కొని తొలి దళిత ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన వ్యక్తి కాకుండా భారత ప్రభుత్వంలో కార్మిక పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్నత పదవులు అలంకరించి దేశానికి అనేక సేవలందించారని కొనియాడారు. కర్నూలు జిల్లా పెదపాడు గ్రామంలో జన్మించిన తొలి రాష్ట్ర ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య దళిత పేద వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన మహనీయ వ్యక్తి అని కొనియాడారు. పేద ప్రజల జీవన ప్రమాణాల పెంపుకు ఆనాడే అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి అమలుకు కృషి చేసిన దామోదరం సంజీవయ్య చిరస్మరణీయులన్నారు. కర్నూలు జిల్లాలో నీటి వనరుల సంరక్షణకు ఆరోజుల్లోనే గాజులదిన్నె ప్రాజెక్టు, వరదరాజస్వామి గుడి ప్రాజెక్టులకు రూపకల్పన చేసి సాగు, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చేశారన్నారు. కార్మిక శాఖ మంత్రిగా, పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో అనేక వినూత్న సంస్కరణలను ప్రవేశపెట్టి కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయడంతో పాటు చిన్న, మధ్యతరహా పరిశ్రమల పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి కృషి చేశారన్నారు. నీతి, నిజాయితీ, స్వశక్తితో ఉన్నత పదవులను అధిరోహించి స్ఫూర్తిదాయకమైన వ్యక్తిగా ప్రజల్లో నిలిచారన్నారు దేశ, రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేయడంతో పాటు పేద ప్రజల జీవన ప్రమాణాల పెంపుదలకు అనేక సంస్కరణలను తీసుకొచ్చారన్నారని డిఆర్ఓ తెలిపారు. అంతకుముందు దళిత సంఘాల నాయకులు దళితుల సంక్షేమం కోసం దామోదరం సంజీవయ్య చేసిన సేవలను వివరించారు.

# తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105వ జయంతి వేడుకలు



**పాములపాడు ఫిబ్రవరి 14 (నంది పత్రిక):-** ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రానికి దళిత తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన దామోదరం సంజీవయ్య105వ జయంతిని పాములపాడులోని, సిపిఎం పార్టీ కార్యాలయంలో, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు కలబండి.అంకన్న ఆధ్వర్యంలో డివిఎంసి మెంబర్ లింగాల నాగరాజు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి.స్వామన్న, సిఐటియు మండల కార్యదర్శి మేకల రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.షేక్షాఅలీ, బీసీ సంఘం నాయకుడు జి.సాయి కృష్ణ, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వి.రామకృష్ణుడు, తదితర సంఘాల నాయకులు కలిసి సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరీ కమిటీ మెంబర్ లింగాల.నాగరాజు, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి- డి.స్వామన్న, సిఐటియు మండల కార్యదర్శి మేకల.రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.షేక్షాఅలీ, తదితర నాయకులు మాట్లాడుతూ దేశంలో దళిత తొలి ముఖ్యమంత్రిగా ఆంధ్ర రాష్ట్రానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఎన్నో రాజకీయ పదవులు చేపట్టి అనుభవించినప్పటికీ నిస్వార్థంగా, నిజాయితీగా, నిరాడంబరంగా జీవించారన్నారు. అంతే కాకుండా ఏఐసీసీ జాతీయ ఉపాధ్యక్షుడిగా, కేంద్ర మంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు. ఆయన చేసిన సేవలకు గుర్తుగా కర్నూలు జిల్లాలోని, పెద్దపాడు గ్రామంలో విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.షేక్షాఅలి, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.రామకృష్ణుడు, ఆటో కార్మిక సంఘం నాయకులు నాగేశ్వరుడు, మల్లికార్జున, బీసీ సంఘం నాయకులు- జి.సాయికృష్ణ సోషల్ మీడియా ప్రతినిధులు గోవిందు డక్కు.శ్రీకాంత్, ఎస్.షర్ఫద్దీన్ అలి, తదితరులు పాల్గొన్నారు

# నంద్యాల ఉర్దూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫేర్ వెల్ డే




**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 14 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల నందు శనివారం విద్యార్థుల వీడ్కోలు వేడుకలు (ఫేర్ వెల్ డే) అత్యంత ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారి ఆశీస్సులతో కళాశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉర్దూ కళాశాల ప్రిన్సిపల్ కరిముల్లా, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్, ఉర్దూ డిఐ అస్మద్దీన్, డీఐఈఓ సుబ్బారావు , బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సోమశేఖరప్ప, టీడీపీ నాయకులు ఎబినేజర్, నాగేశ్వరరావు, సాయిరాం, అక్బర్, సైలాబ్ మరియు అధ్యాపక బృందం విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి చెస్ విజేతలకు బహుమతి ప్రదానం

## అండర్ 9,అండర్ 7 కేటగిరిలలో నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ పోటీలు

## జిల్లా స్థాయి విజేతలు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు: డాక్టర్ రవి కృష్ణ



**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 14 ( నంది పత్రిక ).** నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎస్ ఆర్ జి చెస్ అకాడమీ లో ఏడు సంవత్సరాల లోపు మరియు తొమ్మిది సంవత్సరాల లోపు క్రీడాకారులకు నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో విజేతలకు నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ వైస్ చైర్మన్ డాక్టర్ జి.రవికృష్ణ, జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి రామ సుబ్బారెడ్డి విజేతలకు ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారు ఈ సంవత్సరం జరగబోయే రాష్ట్రస్థాయి 7 సంవత్సరాల లోపు,9 సంవత్సరాల లోపు పోటీలలో జిల్లా జట్టు తరపున పాల్గొంటారని డాక్టర్ రవికృష్ణ,రామసుబ్బారెడ్డి తెలిపారు. చిన్న వయసులోనే చదరంగం నేర్చుకుని పోటీలలో పాల్గొనడం ద్వారా, వారి ఆసక్తిని,సాధన బట్టి త్వరిత గతిన రాష్ట్ర, జాతీయ స్థాయిలలో రాణించడానికి అవకాశం ఉంటుందని అన్నారు.

**విజేతల వివరాలు:** అండర్ 7 బాలుర విభాగంలో మొదటి స్థానం తనీష్,రెండవ స్థానం వశిష్ట సాధించగా,అండర్ 9 బాలుర విభాగంలో మొదటి స్థానం వాసుదేవ్ వల్లభ,రెండవ స్థానం అచ్యుతానంద సాయి విజేతలుగా నిలిచారు. అండర్ 9 బాలికల విభాగంలో మొదటి స్థానం లక్ష్మీ గీతిక,రెండవ స్థానం మోక్షిత, మూడవ స్థానం గగనశ్రీ విజేతలుగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్టుకు ఎంపికయ్యారు.తదుపరి స్థానాలు సాధించి పతకాలు అందుకున్న వారు: మయాంక్ యాదవ్ , సుప్ర దీస్, ధనుష్ రాయల్, నరసింహారెడ్డి,తనీష్,శశాంక్, నాగచైతన్య,సరోజ్,ఆయాన్.

# శ్రీశైలం మల్లన్న ఆశీస్సుల కోసమే పాదయాత్ర

## నంద్యాల ఎంపీ శబరి




**బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 14:** కేంద్ర ప్రభుత్వంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై, నా నంద్యాల జిల్లా ప్రజలపై శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దీవెనలు ఆశీస్సులు కోసం పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు నంద్యాల పార్లమెంటు సభ్యురాలు శబరి పేర్కొన్నారు. నల్లమల లో దట్టమైన పులులకు ఆవాసమైన అభయారణ్యంలో కాలినడకన 42 కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీశైలం వెళ్తున్నట్టుగా ప్రకటించారు. శనివారం నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామంలోని శ్రీ మల్లేశ్వర స్వామికి పూజలు చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి నల్లమల అరణ్యం ప్రాంతం గుండా కాలినడకను ప్రారంభించారు. ఈ సందర్భంగా నల్లమల అడవిలోని ఓ సాయి కట్ట వద్ద శ్రీ ఆంజనేయ స్వామికి విశేష పూజల చేసిన అనంతరం ఎంపీ శబరి మాట్లాడుతూ తాను ప్రతి ఏటా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా నల్లమల్ల అభయారణ్యంలో కాలినడకన ద్వారా శ్రీశైలం చేరుకొని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శనం చేసుకుంటానని ఈ ఏడాది కూడా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని కాలినడక మొదలు పెట్టడం జరిగింది అన్నారు శ్రీశైలంలో మొదటి రోజు శివదీక్ష స్వాములపై పోలీసుల లాఠీచార్జి పై కొందరు విలేకరులు ఎంపీ బైరెడ్డి శబరిని ప్రశ్నించడం మేరకు, స్వాముల పై లాఠీ చార్జీ అనవద్దని మొదటి రోజు అంచనాకు మించి భక్తులు శ్రీశైలం రావడం వల్ల కొంత ఇబ్బంది జరిగింది వాస్తవమని భక్తులను నియంత్రణ చేయడం జరిగిందని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శ్రీశైలంలో సాఫీగా స్వామి అమ్మవాళ్ళు దర్శనం కల్పిస్తున్నారని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లను, ప్రభుత్వం పకడ్బందీగా ఏర్పాటు చేసిందని ఎంపీ శబరి వివరించారు. వెంకటాపురం నుంచి నల్లమల అరణ్యంలో లక్షలాదిమంది శివ భక్తులు శ్రీశైలం కు కాలినడకన వెళ్తున్నారని ఈ ఏడాది నల్లమలలో అభయారణ్యం లో పులుల లెక్కింపు జరుగుతున్న భక్తులకు అటవీశాఖ ఇలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసిందని ప్రభుత్వ శాఖలు దాతలు కూడా అన్నదానం ఉచిత వైద్యం తాగునీటి వసతి నల్లమల్ల ప్రాంతంలో వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని అన్నారు.

# ప్యాపిలిలో అంగన్‌వాడీలకు 'రెండో శనివారం' సెలువు!

## తాళాలు పడిన కేంద్రాలు.. పర్యవేక్షణ కరువు

## పోషకాహారం అందక చిన్నారులు, గర్భిణీలకు ఇబ్బందులు




**నంది పత్రిక-ప్యాపిలి** స్థానిక పట్టణంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు వివాదాస్పదంగా మారింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అంగన్‌వాడీ కేంద్రాలకు రెండో శనివారం అధికారిక సెలవు లేకపోయినప్పటికీ, పట్టణంలోని పలు కేంద్రాలకు శనివారం ఉదయమే తాళాలు దర్శనమిచ్చాయి. విద్యాశాఖ నిబంధనలను తమకు ఆపాదించుకుంటూ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరించడంపై స్థానికులు మండిపడుతున్నారు.

**నిలిచిన సేవలు.. ఆందోళనలో తల్లిదండ్రులు:** అంగన్‌వాడీలు మూతపడటంతో చిన్నారులకు అందాల్సిన ప్రీ-స్కూల్ విద్యతో పాటు, కీలకమైన పోషకాహార పంపిణీ నిలిచిపోయింది. ముఖ్యంగా పేద కుటుంబాలకు చెందిన గర్భిణీలు, బాలింతలకు అందాల్సిన పౌష్టికాహారం అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. "ప్రభుత్వ పాఠశాలలకు సెలవు ఉందని అంగన్‌వాడీలను మూసివేయడం ఎంతవరకు సమంజసం?" అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

**పర్యవేక్షణ లోపమే కారణమా?** క్షేత్రస్థాయిలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడం వల్లే సిబ్బంది ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సూపర్‌వైజర్లు రెగ్యులర్‌గా తనిఖీలు చేపట్టకపోవడం, నివేదికలు సరిగా లేకపోవడంతోనే కొంతమంది సిబ్బంది తమ ఇష్టానుసారంగా కేంద్రాలకు సెలవులు ప్రకటిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**అధికారులు స్పందించాలి:** చిన్నారుల ఆరోగ్యం మరియు ప్రాథమిక విద్యతో ముడిపడి ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల విషయంలో నిర్లక్ష్యం వహించడం సరికాదని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఐసిడిఎస్ అధికారులు స్పందించి, ప్యాపిలి పట్టణంలోని అంగన్‌వాడీలు నిర్ణీత సమయాల్లో తెరిచేలా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# బంజారా జాతి సంఘ సంస్కర్త సేవాలాల్ మహారాజ్ కు మాజీ ఎమ్మెల్యే నివాళి



**బనగానపల్లె ఫిబ్రవరి 14 నందిపత్రిక** బంజారా జాతి సంఘ సంస్కర్త సేవాలాలు మహారాజ్ 287 వ జయంతి సందర్భంగా బనగానపల్లె లో బంజారా నాయకుల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సేవాలాల్ మహారాజ్ కు నివాళి అర్పించారు.శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ వారి చిత్రపటానికి పూలమాల వేసి హారతి ఇచ్చి పూజలు నిర్వహించారు. కార్యక్రమం లో వైఎస్సార్సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, వైఎస్సార్సీపీ ఎస్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాండ్లావత్ శ్రీనివాస్ నాయక్, వైఎస్సార్సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి ఈశ్వర్ నాయక్, వైఎస్సార్సీపీ రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి దండు మధుబాబు,ఎస్ లక్ష్మానాయక్,రాముడు నాయక్,రాజునాయక్,రాజా నాయక్,చంద్ర నాయక్, తౌరే నాయక్, సక్రు నాయక్, కంబగిరి రాముడు నాయక్, సొమ్లా నాయక్,మనోహర్ నాయక్,రామోజీ నాయక్ పాల్గొన్నారు.

# దామోదరం సంజీవయ్యకు ఘన నివాళి




**బనగానపల్లె ఫిబ్రవరి 14నందిపత్రిక** ఆంధ్ర రాష్టంలో తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా శనివారం బనగానపల్లె పట్టణంలో మాల మహానాడు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య ఫిబ్రవరి 14వ తారీఖున 1921 వ సంవత్సరం ఉమ్మడి కర్నూలు జిల్లా పెదపాడు గ్రామంలో జన్మించారని రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జాతీయ అధ్యక్షులుగా పనిచేసే అత్యున్నత పదవులు నిర్వహించారని సంక్షేమ కార్యక్రమాలకు చిరునామగా నిలిచారని ముఖ్యమంత్రిగా 1960 నుండి 1962 వరకు 38 సంవత్సరాల అతి చిన్న వయసులో పదవి చేపట్టారని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కేంద్ర మంత్రిగా రాష్ట్ర మంత్రిగా దాదాపుగా 20 సంవత్సరాలు సేవలు అందించారని నీతి నిజాయితీకి విలువలకు మారుపేరు సంజీవయ్య ని ఆయన చేసిన సేవలను కొనియాడారు ఆయన మరణాంతరం విశాఖపట్నంలో దామోదరం సంజీవయ్య నేషనల్ అకాడమీ లా కాలేజ్ ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి మారం నాగరాజు రాయలసీమ అధ్యక్షులు బి మద్దిలేటి జిల్లా కార్యదర్శి కే శివుడు బనగానపల్లె మాల మహానాడు అధ్యక్షుడు కొత్తపేట నరసింహుడు అంబాపురం వెంకటేశు మైనార్టీ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గాజుల గౌస్ వీరా తదితరులు పాల్గొన్నారు

# బేతంచెర్లో గడ్డివాముల దగ్ధం.

**బేతంచెర్ల ఫిబ్రవరి 14( నంది పత్రిక).** బేతంచెర్ల పట్టణం లోని బలపాల పల్లె రహదారి ప్రక్కన ఉన్న సిద్ధప్ప దేవాలయం ప్రక్కన గడ్డివాములు దగ్ధం అయ్యాయి. బి ఆర్ పేట కాలనీకి చెందిన ఎల్లా కృష్ణ గడ్డివాములు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడం జరిగింది. మంటలు ఎక్కువ కావడంతో కాలనీవాసులు అదుపులోకి రాకపోవడంతో అవి పూర్తిగా కాలిపోయాయి. సుమారు 50 వేలు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు ఎల్లా కృష్ణ తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు



# మాజీ డిజిపి అరుణ బహుగుణను మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్



**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 14 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌కు శనివారం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మాజీ డిజిపి, విశ్రాంత ఐపీఎస్ అధికారిణి శ్రీమతి అరుణ బహుగుణ గారిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి నంద్యాలకు సాదర స్వాగతం పలికారు. బాధ్యతాయుతమైన ఉన్నతాధికారిగా ఆమె అందించిన సేవలను ఫయాజ్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్, ఉర్దూ డిఐ అస్మద్దీన్, కౌన్సిలర్ నాగార్జున, 38వ వార్డు టిడిపి ఇంచార్జి బుగ్గ రాముడు, 31 వ వార్డ్ టీడీపీ ఇంచార్జి దీపక్ రెడ్డి, బీసీ సాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి గోవింద నాయుడు, పుసులూరు ప్రసాద్ రెడ్డి మరియు పలువురు నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# మైనార్టీల సంక్షేమానికి రూ.6090కోట్ల భారీ బడ్జెట్

**మైనారిటీ ల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కంకణం**
**గత ఏడాది బడ్జెట్ కంటే రూ. 656 కోట్లు అదనం**
**సబ్ ప్లాన్ అమలు ద్వారా మైనారిటీ ల అభ్యున్నతికి మరింత కృషి**
**2026-2027వార్షిక బడ్జెట్ పై మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రశంసల జల్లు**
**సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి కేశవ్ కు కృతజ్ఞతలు**

నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 14 ( నంది పత్రిక ) ఆంధ్రప్రదేశ్ 2026-2027 సంవత్సరానికి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో మైనారిటీ ల సంక్షేమానికి రూ. 6090 కోట్లు కేటాయించడంపై రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రశంసల జల్లు కురిపించారు. రాష్ట్రంలోని మైనారిటీ ల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న విషయాన్ని ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రాధాన్యత కల్పించడమే ఇందుకు నిదర్శనమని శనివారం అమరావతిలో విడుదల చేసిన ప్రకటనలో మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో మైనారిటీ ల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతతో కూడిన బడ్జెట్ మొత్తాన్ని ప్రకటించడం జరిగిందన్నారు.

**అదనంగా రూ. 656 కోట్లు** మైనారిటీ ల అభివృద్ధికి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కంకణబద్ధంగా కృషి చేస్తున్నదని, 2025-2026 బడ్జెట్లో రూ. 5434 కోట్లు కేటాయించగా, 2026-2027 బడ్జెట్లో అదనంగా రూ. 656 కోట్లు కేటాయించి మొత్తం రూ. 6090 కోట్లు బడ్జెట్ కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు. మైనారిటీ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని అన్నారు. మైనారిటీ సబ్ ప్లాన్ ద్వారా ఇతర శాఖల ద్వారా మైనారిటీ లు లబ్ధి పొందేందుకు వీలుగా సబ్ ప్లాన్ కు రూ. 3133 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు.

**మైనారిటీ ల సంక్షేమానికి ప్రాధాన్యత** ప్రస్తుత బడ్జెట్లో మౌలిక వసతుల కల్పన కోసం ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం క్రింద రూ.300 కోట్లు, ముస్లిం మైనారిటీ ల స్వయం ఉపాధి, ఆర్థిక భరోసా కు రూ.183.98 కోట్లు, క్రిస్టియన్ మైనారిటీ ల స్వయం ఉపాధి, ఆర్థిక భరోసా కు రూ. 21.20 కోట్లు, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల భవన నిర్మాణాలకు రూ. 20 కోట్లు, విజయవాడ ఎంబర్కేషన్ పాయింట్ నుండి హజ్ కి వెళ్లే యాత్రికులకు ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించుటకు మరియు ఇతరత్రా హజ్ యాత్ర నిర్వహణ ఖర్చుల కోసం హజ్ కమిటీ కి రూ. 6.97 కోట్లు, మైనారిటీలకు వివిధ పోటీ పరీక్షలకు కోచింగ్ కల్పించుటకు సీ. ఈ. డి. యం. కు రూ. 3.97 కోట్లు, ఉర్దూ అకాడమీకి రూ. 7.83 కోట్లు, ఉర్దూ ఘర్ కమ్ షాదీఖానాల నిర్మాణానికి రూ. 2.85 కోట్లు, ఇమాములు, మౌజన్ల గౌరవ వేతనాలు చెల్లించుటకు రూ. 90 కోట్లు కేటాయించడం జరిగిందని అన్నారు.

**సబ్ ప్లాన్ ద్వారా మరింత లబ్ధి** మైనారిటీ సబ్ ప్లాన్ అమలు క్రింద ఇతర శాఖల ద్వారా మైనారిటీ లకు మరింత మేలు చేకూరుతుందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా రూ. 638.40 కోట్లు, ఉద్యాన శాఖ ద్వారా రూ. 57.33 కోట్లు, మత్స్యశాఖ ద్వారా రూ. 39.60 కోట్లు, ఎనర్జీ శాఖ ద్వారా రూ. 1129.21 కోట్లు, పాఠశాల విద్యాశాఖ ద్వారా రూ.631 కోట్లు, పౌరసరఫరాల శాఖ ద్వారా రూ. 294.27 కోట్లు, గృహ నిర్మాణ శాఖ ద్వారా బలహీనవర్గాల గృహ నిర్మాణం కోసం రూ. 352.87 కోట్లు, పరిశ్రమల శాఖ ద్వారా రూ. 2.64 కోట్లు, గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా రూ. 1.76 కోట్లు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ లు, సీనియర్ సిటిజన్లకు రూ. 5.19 కోట్లు లబ్ధి చేకూరుతుందని మంత్రి తెలిపారు.మైనారిటీ సబ్ ప్లాన్ ద్వారా రూ.3133కోట్లు, మైనారిటీ సంక్షేమం కు రూ. 2957కోట్లు, మొత్తం రూ.6090కోట్లు బడ్జెట్ తో 2026-2027 వార్షిక ప్రణాళిక అమలు చేయబోతున్నామని అన్నారు.రాష్ట్రంలోని మైనారిటీ ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం బడ్జెట్లో ప్రాధాన్యత ఇచ్చి నిధుల కేటాయింపు చేయడంపై మైనారిటీ వర్గాల ప్రజలందరూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు మైనార్టీ వర్గాల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.



# వరి రైతుల సేవలో బాయర్ లర్నింగ్ సెంటర్

**వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికత**





నంద్యాల బ్యూరో, ఫిబ్రవరి14(నంది పత్రిక):- రైతులకు అధిక తిరుగుబడులు సాధించేందుకు సహకరిస్తున్న బాయరు ఉత్పత్తులపై శనివారం నంద్యాలలో అవగాహన సమావేశం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి పరిసర ప గ్రామాల రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా బాయర్ ప్రతినిధులు క్యాంపెయిన్ యాక్టివేషన్ మేనేజర్ సుబ్బారెడ్డి, కస్టమర్ కనెక్ట్ మేనేజర్ ప్రవీణ్ రెడ్డి, మార్కెట్ డెవలప్మెంట్ మేనేజర్ వీరేంద్రలు మాట్లాడుతూ వరిలో సస్యరక్షణ చర్యలు ఎలా పాటించాలి బేయర్ లర్నింగ్ సెంటర్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. చీడపీడల నివారణకు కౌన్సిల్ ఆక్టివ్ ,వికోట, వయాగో, అసర్బో ,నేటిఓ వంటి ఉత్పత్తులచే మంచి నాణ్యమైన దిగుబడి రైతులందరూ సాధించాలని తెలిపారు. తదుపరి బాయర్ ఉత్పత్తులు వినియోగించిన రైతులు వారి అనుభవాలను పంచుకున్నారు. అయ్యలూరు గ్రామస్తులు, బాయర్ కంపెనీ వారు బాయర్ లర్నింగ్ సెంటర్ స్థాపించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమం ముగింపులో రైతులకు ఉత్పత్తుల వినియోగ విధానం వివరించి సాంకేతిక సలహాలు అందించారు. భవిష్యత్తులో మరిన్ని శిక్ష శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామనే నిర్వహకులు తెలిపారు.

# ముగిసిన మాస్టర్స్ బ్యాడ్మింటన్ పోటీలు

**రాష్ట్రస్థాయికి 24 మంది క్రీడాకారుల ఎంపిక**
**విజేతలకు ట్రోఫీల బహూకరణ**



నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 14 ( నంది పత్రిక ) నంద్యాల నగరంలోని నంది ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి కర్నూల్ జిల్లాస్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ పోటీలు శనివారం రాత్రి ముగిశాయి. ఈ పోటీల ముగింపు, బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘం ఉపాధ్యక్షులు కే వంశీధర్ ముఖ్య అతిథిగా జ × వేణుగోపాల్ విచ్చేసి విజేతలకు బహుమతులు, ట్రోఫీలు బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయసు పెరిగేకొద్దీ ఆరోగ్యంగా ఉండేందుకు ఏదో ఒక క్రీడను ఎంపిక చేసుకుని ఆడాలని సూచించారు. జిల్లాలో ఎక్కువ మంది బ్యాడ్మింటన్ క్రీడ ఆడుతుండటం ఆహ్వానించదగ్గ విషయం. చాలా మంది క్రీడాకారులు యువ క్రీడాకారులకు దీటుగా చక్కటి ప్రదర్శనతో రాణించారన్నారు. అదే స్ఫూర్తిని రాష్ట్రస్థాయి పోటీల్లో కనబరచాలని సూచించారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఫిబ్రవరి 28న విజయనగరం లో నిర్వ హించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్యాడ్మింటన్ సంఘం ఉపాధ్యక్షుడు శేషి రెడ్డి, సంజీవ రెడ్డి పాల్గొన్నారు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో బ్యాడ్మింటన్ సంఘం ప్రతినిధులు మరియు కోచ్ నాగార్జున పాల్గొన్నారు.

# ఘనంగా కే జి ఆర్ డిగ్రీ కళాశాల ఫెర్వల్ డే

**కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్న**
**కారస్పాండెంట్. రామచంద్రారెడ్డి**



బనగానపల్లె ఫిబ్రవరి 14నందిపత్రిక బనగానపల్లె పట్టణంలోని కంకర గురెడ్డి డిగ్రీ కళాశాలలో మూడవ సంవత్సరం డిగ్రీ పూర్తిచేసిన విద్యారులకు శనివారం కళాశాలలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల కరస్పాండెంట్ కే రామచంద్రారెడ్డి హాజరై విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో స్థిర పడి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు . కళాశాల ప్రిన్సిపల్ సదా శివానంద మూర్తి రేగటి రామకృష్ణారెడ్డి హైదరాబాదు నుంచి వచ్చిన యోగ ధ్యానం మాస్టర్ మట్ట మనోహర్ ఉపాధ్యాయుడు ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పెరెవల్ డే ను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కే జి ఆర్ విద్యాసంస్థల అధినేత కే రామచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థినీలు కష్టపడి చదువుకుని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు కళాశాలకు మంచి పేరు తేవాలని అన్నారు పరీక్షలు దగ్గర పడుతుండడంతో అందరూ శ్రద్ధగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని తెలిపారు చెడు మార్గము పోకుండా మంచి మార్గంలో నడవాలని ఆయన సూచించారు. కష్టపడి చదివితే భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు పొందవచ్చని తెలిపారు విద్యార్థులు బైకులపై హెల్మెట్ లేకుండా లైసెన్సు లేకుండా స్పీడుగా పోకూడదని తెలిపారు. అలాగే కంప్యూటర్లు కావాలని రేగటి రామకృష్ణారెడ్డి ఉపాధ్యాయుడు అలీ కరస్పాండెడ్ రామచంద్రారెడ్డి దృష్టికి తేవడం జరిగింది వెంటనే విద్యార్థిని విద్యార్థుల కోసం కళాశాలకు కంప్యూటర్లు రెండు లక్షల వ్యయంతో తేవడం జరిగింది మీరు కంప్యూటర్లు బాగా నేర్చుకుని తెలియకుంటే ఉపాధ్యాయులను ఒకసారి బదులు నాలుగు సార్లు అడిగి తెలుసుకోవాలని ఆయన అన్నారు కళాశాలకు సెల్ ఫోన్లు అవసరంలేదని తెలిపారు కళాశాల ప్రిన్సిపల్ శివానందమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థినీలు క్రమశిక్షణతో మెలిగి వచ్చే పరీక్ష ఫలితాల్లో మంచి మార్కులు తెచ్చి కేజిఆర్ కళాశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. ప్రిన్సిపల్ రేగటి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కెజిఆర్ జూనియర్ కళాశాల 2005లో కీర్తిశేషులు కంకర గురెడ్డి స్థాపించడం జరిగింది 2005లో కళాశాలలో ప్రిన్సిపాల్ గా నేను ఉండడం జరిగిందని తెలిపారు. మొదటిసారి 80 మంది విద్యార్థులతో ప్రారంభమై అంచలంచెలుగా పెరిగి 700 నుంచి 800 విద్యార్థులు విద్యార్థినీలు కెజిఆర్ కళాశాలలో ఉన్నారన్నారు. యోగ ధ్యానం మాస్టర్ మట్ట మనోహర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రతిరోజు మీ ఇంటిలో గాని ఆరు బయట గాని ఎక్కడైనా ధ్యానం చేసుకోవడం వలన మీ ఆరోగ్యము మెరుగుపడుతుందని ఏ పని అయినా సాధించవచ్చునని తెలిపారు పరీక్షల సమయం లో ధ్యానం చేసి రాస్తే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. అనంతరం కళాశాలలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పుల్వామా అమరవీరులకు ఘన నివాళి





## నంద్యాలలో పారామిలిటరీ మాజీ సైనికుల ర్యాలీ

నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 14 ( నంది పత్రిక ) నంద్యాల.. పుల్వామా ఉగ్రదాడి జరిగి ఏడేళ్లు పూర్తయిన సందర్భంగా, దేశం కోసం ప్రాణాలర్పించిన 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్ల త్యాగాలను స్మరిస్తూ నంద్యాల జిల్లా సిఏపిఫ్ (పారామిలిటరీ) మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక పద్మావతి నగర్ నుంచి శ్రీనివాస్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని సంఘీభావం తెలిపారు. 2019 ఫిబ్రవరి 14 న జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై జరిగిన ఆత్మాహుతి దాడిలో అమరులైన జవాన్ లకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ దేశ రక్షణలో పారామిలిటరీ జవాన్ల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. పుల్వామా ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని, విచ్ఛిన్నకర శక్తులను అందరూ ఏకమై ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. అమరవీరుల త్యాగం వృథా పోదని, వారి కుటుంబాలకు అండగా ఉండటం మన బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఏపీఎఫ్ నంద్యాల అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ అఫీజుల్లా, ఫక్రుద్దీన్ , డియం హుస్సేన్, సోమశేఖర్ టీడీపీ నాయకులు తాటికొండ బుగ్గ రాముడు, బింగుమల్లె శ్యామ్ సుందర్ గుప్తా మరియు పారామిలిటరీ మాజీ సైనికుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు




# పుల్వామా ఉగ్ర దాడి దేశ చరిత్రలో ఒక చీకటి రోజు: సీఐ యుగంధర్





ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 14 నంది పత్రిక జమ్మూ కాశ్మీర్ లోని పుల్వామా ఆత్మహతి ఉగ్రదాడికి ఏడేళ్ల సందర్భాన్ని పురస్కరించుకొని 2019 ఫిబ్రవరి 14వ తేదీన సాయంత్రం మూడు గంటల 30 నిమిషాలకు జమ్మూ కాశ్మీర్ లోని పుల్వామా జిల్లాలోని జాతీయ రహదారిపై అవంతి పొర వద్ద భద్రత దళాలపై జేసే మహమ్మద్ ఉగ్రవాది ఆత్మహతి దాడిలో అసువులు బాసిన 40 మంది సి ఆర్ పి ఎఫ్ అమర వీర జవానులకు అశ్రునివాళి అర్పిస్తూ సెల్యూట్ చేస్తూ బ్లాక్ డే కార్యక్రమాన్ని శనివారం నాడు ఆళ్లగడ్డ పట్టణం లోని నాలుగు రోడ్ల కూడిలి వద్ద ప్రజ్ఞ హై స్కూల్ వై పి ఎం ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయ బృందం మరియు ముఖ్య అతిథులుగా ఆళ్లగడ్డ పట్టణ సిఐ ఎం యుగంధర్ ఉయ్యాలవాడ ఎస్సై పి రామిరెడ్డి రుద్రవరం ఎస్సై జయప్ప ఆళ్లగడ్డ రూలర్ ఎస్సై వరప్రసాద్ డాక్టర్ రామ్ గోపాల్ రెడ్డి వైపిపిఎం హెచ్ఎం వీర రాఘవయ్య ప్రజ్ఞ హెచ్ఎం భాష అరుణోదయ హెచ్ఎం ఇమామ్ హుస్సేన్ ఇమ్రాన్ భాష తో కలిసి పుల్వామా ఉగ్రదాడిలో 40 మంది అమరవీర జవానుల చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులర్పించి జై జవాన్ జోహార్ జోహార్ జవాన్ భారత్ మాతాకీ వందేమాతరం జయహో భారత్ అంటూ 40 మంది సి ఆర్ పి ఎస్ జవాన్లకు పేరుపేరునా జోహార్లు తెలిపి జవాన్లు అందరికీ సెల్యూట్ చేసి దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు ఈ సందర్భంగా సిఐ యుగంధర్ మాట్లాడుతూ

దేశ సరిహద్దులో సైనికుల రక్షణ సాహసం పరాక్రమం దేశభక్తి మహోన్నతమైనవి విద్యార్థులందరూ భారత సైనికులను గౌరవించాలి మరియు రైతులను కూడా గుర్తుంచుకోవాలని తెలిపారు పుల్వామా ఉగ్రదాడి భారతదేశ చరిత్రలో ఒక చీకటి రోజుగా విషాద సంఘటనగా భారతీయుల హృదయాలలో చెరగని ముద్ర నిలిచిపోయిందన్నారు దేశ సరిహద్దుల్లో ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటూ తమ ప్రాణాలను తెగించి శత్రువుల కుట్రలను తిప్పికొడుతూ దేశ ప్రజలకు రక్షణగా నిలుస్తున్న మన భారత దేశ సైనికుల త్యాగం పోరాటం అనితర సాధ్యం అన్నారు ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షుడు టి అమీర్ భాష మాట్లాడుతూ పుల్వామా ఉగ్రదాడికి అసువులు బాసిన అమరవీర జవానుల త్యాగాలను దేశవ్యాప్తంగా స్మరించుకుంటూ బ్లాక్ డే గా నేడు జరుపుకుంటూ సైనికులే నిజమైన హీరోలు నిజమైన దేశభక్తులు విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని

భారత సైనికులుగా ఆళ్లగడ్డ ఖ్యాతిని ప్రపంచానికే చాటి చెప్పి జన్మభూమి ఋణం తీర్చుకునే అవకాశం మాత్రమే ఒక్క సైని ఒక్క సైనికుడుకు దక్కుతుంది డాక్టర్ రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సైనికుల పరాక్రమం త్యాగం ప్రేరణదాయకం విద్యార్థులు సైనికుల తీయాగలను నిత్యం స్మరించుకోవాలన్నారు

# ఆళ్లగడ్డ పట్టణ ఎస్ఐగా చిన్న పీరయ్య బాధ్యతలు స్వీకరణ



ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 14 నంది పత్రిక ఆళ్లగడ్డ అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా చిన్న చిన్న పీరయ్య శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన పట్టణ పోలీస్ స్టేషన్లో సీఐ యుగంధర్ ను మర్యాదపూర్వక కలిశారు. గతంలో ఆయన సిరివెళ్ల ఎస్ఐగా పని చేశారు.ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పై అధికారుల ఆదేశాల మేరకు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

# మహాశివరాత్రి ఉత్సవాలు

### ప్రపంచ యునెస్కోగుర్తింపు పొందిన రామప్ప దేవాలయం








**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 14( నంది పత్రిక )** ములుగు జిల్లా పాలంపేట గ్రామంలోని ప్రాచీన కట్టడ శైలికి ప్రతీకగా నిలిచిన రామప్ప దేవాలయం లో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు హాజరై పరమేశ్వరునికి ప్రత్యేక పూజలుసమర్పించనున్నారు. మహాశివరాత్రి రోజున ఉదయం 4:00 గంటల నుండి ఆలయంలో అభిషేకాలు, లింగార్చన, రుద్రపారాయణం, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం వంటి కార్యక్రమాలు జరుగుతాయి. రాత్రి జాగరణతో పాటు భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి.దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం తాగునీరు, ప్రసాదం, పార్కింగ్, వైద్య శిబిరం వంటి ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినాయి. భక్తులు శాంతి, భద్రతా నియమాలను పాటిస్తూ ఉత్సవాలలో పాల్గొనాలని ఆలయ అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరుకానున్నారు. మహాశివరాత్రి వేడుకలను విజయవంతం చేయాలని కార్యనిర్వహణ అధికారి, బిల్లా శ్రీనివాస్ మరియు దేవస్థానం కమిటీ చైర్మన్ మిల్కూరి ఐలయ్య కోరారు.

# లాయర్ స్వప్న కేసులో నిందితుల అరెస్ట్

### హత్యకు ఉప యోగించిన కార్లు, ఫోన్లు స్వాధీనం

### భూ వివాదం నేపథ్యంలోనే హత్య జరిగినట్లు

### పోలీసుల వెల్లడి

మొయినాబాద్ కేతిరెడ్డిపల్లిలో న్యాయవాది స్వప్న హత్య కేసులో పోలీసులు కీలక విషయాలు వెల్లడించారు. చేవెళ్ల కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న అడ్వకేట్ గోటికె స్వప్న ఫిబ్రవరి 4న రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ సమీపంలో దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు శనివారం మీడియా ముందు ప్రవేశపెట్టారు. న్యాయవాది స్వప్న హత్యకు భూ వివాదమే కారణమని నిర్ధారించారు. హత్యకు పాల్పడిన నలుగురు నిందితులలో ప్రధాన నిందితుడు స్వప్న సొంత అన్న గోటికె రాజు మరో ముగ్గురు సహచరులతో కలిసి హత్యకు కుట్ర చేసినట్లు ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ డీసీపీ యోగేష్ గౌతమ్ చెప్పారు. సర్వే నంబర్ 339లోని 4 ఎకరాల భూమిపై వివాదం. భూమి సర్వే కోసం వెళ్లిన సమయంలో నిందితులు స్వప్నపై దాడికి పాల్పడ్డారు. మొదటగా కారుతో ఢీకొట్టి, తర్వాత రాళ్లు,కర్రలతో దాడి చేసి అనంతరం కత్తితో గొంతు కోసి హత్య చేశారు. దీంతో ఘటన స్థలంలోనే స్వప్న మృతి చెందింది. హత్య అనంతరం ఇన్నోవా కార్, స్కూటీలో నిందితులు పరారయ్యారు. ఇన్నోవా కారు, స్కూటీ సీజ్ చేశారు. నలుగురు నిందితుల మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హత్యకు ఉపయోగించిన కొడవలిని కూడా సీజ్ చేశాం అని డీసీపీ యోగేష్ తెలిపారు. చెల్లిని చంపిన సొంత అన్న కేసులో మరో వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇప్పటికే స్వప్న అన్న రాజుతో పాటు ఇద్దరి పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. స్వప్న లొకేషన్ వివరాలు ఎప్పటికప్పుడు రాజుకు చేరవేసిన శేఖర్ అనే మరో వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. గతంలోనూ రెండు సార్లు స్వప్నను హత్య చేసేందుకు ప్రయత్నించినట్టు రాజు విచారణలో ఒప్పుకున్నాడు. ఒకసారి కారుతో మరోసారి బుల్డోజర్‌తో స్వప్నను ఢీ కొట్టించే ప్రయత్నం చేశాడు రాజు. హత్య చేసి రోడ్డు ప్రమాదంగా మలిచేందుకు ప్లాన్ చేశాడు. రెండు ఘటనల నుంచి స్వప్న తప్పించుకుంది. సీసీ కెమెరాలు లేని ప్రదేశాలు చూసి స్వప్నను వెనుక నుంచి ఢీ కొట్టేందుకు రాజు ప్లాన్ చేశాడు. ప్లాన్ సక్సెస్ చేసేందుకు తన స్నేహితులు వీరేష్, శివ, శేఖర్ సహాయం తీసుకున్నాడు. ఈ రోడ్డు ప్రమాదం కేసులను హత్యాయత్నం కేసులుగా పోలీసులు మార్చనున్నారు.

# శంఖు మీద శివయ్య సూక్ష్మ చిత్రాలు





**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 14. (నంది పత్రిక ):**నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్ మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని చిన్న శంఖు మీద చుట్టూ ఆక్రాలిక్ పెయింటింగ్స్ తో మైక్రో బ్రష్ ల ద్వారా శివుని యొక్క కొన్ని ప్రధాన అంశాలు చూపించారు. ఈ చిత్రం వేయడానికి 5 గంటల సమయం పట్టిందని అన్నారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ క్షీరసాగరమథనం అంటే అమృతం కోసం దేవతలు, రాక్షసులు మందర అనే పర్వతాన్ని కవ్వంగా చేసుకొని, సర్ప రాజైన వాసుకీని తాడుగా చేసుకొని పాల సముద్రాన్ని చిలికారు. మందర పర్వతం మునిగి పోకుండా శ్రీ మహా విష్ణువు కుర్మా (తాబేలు )అవతారం దాల్చి తన వీపుపై మోసాడు. క్షీర సాగర మథనం చేస్తున్నప్పుడు కాల కూట విషం వస్తుంది. ఇది సృష్టి మొత్తాన్ని నాశనం చేయగల భయంకరమైన విషం. అటువంటి విషాన్ని పరమ శివుడు తన శంఖం ద్వారా విషాన్ని మింగి తన గొంతులో నిలుపుకొని సృష్టి ని కాపాడుతాడు. గొంతులో విషాన్ని నిలుపుకున్నాడు కాబట్టి గొంతు దగ్గర నీలంగా మారుతుంది. అందుకే శివున్ని నీలకంఠ, గరళ కంఠ అని పిలుస్తారు. శివుడు చేసిన త్యాగం వలన సృష్టి నాశనం కాకుండా నిలిచింది. అలాగే ఈ చిత్రం లో శివ పార్వతుల అర్ధనారీశ్వర రూపాన్ని, మరియు మహా శివరాత్రి రోజునే శివ పార్వతుల వివాహం జరిగింది కాబట్టి శివ పార్వతుల వివాహం, మహా విష్ణువు, బ్రహ్మ దేవుడు, తదితరులు వున్నట్లు వేశాను. మరియు పవిత్రమైన ద్వాదశ జ్యోతిర్లింగాలు, ఓం ఆకార అక్షరాలు ఇలా శివయ్య యొక్క ప్రాధాన్యత గురించి చిన్న శంఖు లో చూపించాను. నేను శివయ్య భక్తుని కాబట్టి ప్రతి సంవత్సరం మహా శివరాత్రి రోజున వినూత్న మైన రీతిలో బొమ్మలు వేస్తువుంటాను. ఈసారి క్షీర సాగరమథనం నుండి వచ్చే కాల కూట విషాన్ని శివుడు తన శంఖం ద్వారా తన గొంతులో నిలుపుకున్నాడు కాబట్టి చిన్న శంఖులోనే ఈ సూక్ష్మ చిత్రాలన్ని వేశాను. అందరికి మహా శివరాత్రి శుభాకాంక్షలు. భక్తులందరికి ఆ పరమ శివుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను. ఓం నమఃశివాయ.

# మహాశివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయండి

### శివాలయ ఆలయ కమిటీ ములుగు



**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 14 ( నంది పత్రిక )** ములుగు పట్టణ కేంద్రంలోని నగరేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం రోజున మహాశివరాత్రి ఉత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. నగరేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు సిరికొండ బలరాం మాట్లాడుతూ స్థానిక నగరేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శివపార్వతులకు ప్రత్యేక పూజలు మరియు అభిషేకములు జరుగుతాయని తెలిపారు. సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా ఆలయ ప్రాంగణంలో జరుపబడున్నారు. జాగరణ చేసే భక్తులకు రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమాలలో హనుమకొండలోని తాండూరు రేణుక శిష్య బృందం చే కూచిపూడి, భరతనాట్యం, కళా ప్రదర్శన పేరణి శివతాండవం నిర్వహించబడును. పొన్నం రాణా ప్రతాప్ చే బిగ్ బాక్సింగ్, బంజారా రమేష్ కళాబృందం చే మిమిక్రీ, ఆర్టిస్ట్ అనుకరణ, దామెర ప్రదీప్ సాగర్ ఆధ్వర్యంలో వినసోంపైన ఆ శివయ్య భక్తి గీతాల తోపాటు స్థానిక కళాకారులచే ప్రదర్శించడం జరుగుతుందని ఆలయ కమిటీ వారు తెలిపారు

# ములుగు మున్సిపల్ పీఠం ఎవరికి వరిస్తుందో..?

**- కాంగ్రెస్‌లో నలుగురు మహిళా కౌన్సిలర్ల మధ్య పోటీ**

**- బీసీ మహిళకు రిజర్వ్ కావడంతో పెరిగిన ఆసక్తి**

**- చైర్మన్ పీఠానికి ఆశావహుల లాబీయింగ్ ముమ్మరం**

**- మంత్రి సీతక్క నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ**

**ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 14( నంది పత్రిక )** ములుగు మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక ఈ నెల 16న జరగనున్న నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీలో చైర్మన్ పీఠం కోసం పోటీ తీవ్రంగా మారింది. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలో చైర్మన్ పదవి బీసీ మహిళకు రిజర్వ్ కావడంతో కాంగ్రెస్‌కు చెందిన నలుగురు మహిళా కౌన్సిలర్లు పీఠం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. నాలుగో వార్డు నుంచి గెలిచిన గుంటోజు పావని నిరంజన్ చారి, మూడో వార్డు నుంచి గెలిచిన యాసం వసంత రవికుమార్, ఆరో వార్డు నుంచి గెలిచిన చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి, ఎనిమిదో వార్డు నుంచి గెలిచిన నల్లెల్ల స్వాతి భరత్ కుమార్‌ల మధ్య గట్టి పోటీ నెలకొంది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యం సాధించడంతో చైర్మన్ పదవి కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లడం ఖాయమైంది. మొత్తం 20 వార్డుల్లో కాంగ్రెస్ 12 స్థానాలు గెలుచుకోగా, టీఆర్ఎస్ 5, స్వతంత్రులు 2, బీజేపీ ఒక స్థానాన్ని దక్కించుకున్నాయి.

**చైర్మన్ పీఠం కోసం లాబీయింగ్ ముమ్మరం** చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు ఆశావహులు తమ తమ వర్గాల మద్దతుతో మంత్రి సీతక్కను కలుస్తూ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. నల్లెల్ల స్వాతి భరత్ కుమార్ కుటుంబానికి ప్రాంతీయంగా రాజకీయ ప్రాధాన్యం ఉండగా, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీగా పనిచేసిన వారి కుటుంబానికి పదవి ఇవ్వాలని అనుచరులు కోరుతున్నట్లు తెలిసింది. అలాగే స్వాతంత్ర్య సమరయోధుడు గుంటోజు నరసయ్య కుటుంబానికి చెందిన గుంటోజు పావని నిరంజన్ చారి కుటుంబ సభ్యులు కూడా చైర్మన్ పదవిపై ఆశలు పెట్టుకున్నారు. మంత్రి సీతక్కతో దీర్ఘకాల రాజకీయ అనుబంధం కలిగిన యాసం వసంత రవికుమార్ కుటుంబం కూడా చైర్మన్ పీఠం కోసం గట్టిగా ప్రయత్నిస్తోంది. మరోవైపు మంత్రి సీతక్కకు సన్నిహితుడిగా గుర్తింపు పొందిన నాయకుడు బిక్షపతి తన సతీమణి చంద్రకళకు చైర్మన్ పదవి ఇవ్వాలని కోరుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.



**మంత్రి నిర్ణయంపై ఆసక్తి...** చైర్మన్ ఎన్నికకు ముందు కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లను క్యాంపులో ఉంచినట్లు సమాచారం. పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని అనుసరించి చైర్మన్ ఎంపిక జరగనున్నట్లు తెలుస్తోంది. నలుగురు మహిళా కౌన్సిలర్ల మధ్య పోటీ ఉత్కంఠభరితంగా మారడంతో మంత్రి సీతక్క ఎవరికి అవకాశం కల్పిస్తారన్న దానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. సోమవారం జరగనున్న చైర్మన్ ఎన్నిక ఫలితంపై జిల్లా నాయకులు, పార్టీ కార్యకర్తలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ములుగు మున్సిపల్ పీఠం ఎవరికి దక్కుతుందన్నది రాజకీయంగా కీలకంగా మారింది.

# గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం.

### సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలసాని వేణు.



**ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 14 ( నంది పత్రిక)** గ్రామాల్లో నెలకొని వున్న సమస్యలు పరిష్కరించటమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అంతర్గత రోడ్లు, మంచినీటి వసతి, విద్యుత్తు, విద్య, వైద్యం వంటి సౌకర్యాల కల్పనకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసాని వేణు అన్నారు. శనివారం ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని బి ఆర్ కె పురం పంచాయతీలో , సిమెంట్ రోడ్ ల ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిధులు లభ్యతను బట్టి, గ్రామంలో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. ప్రభుత్వం అమలపరుస్తున్న సంక్షేమ పథకాలు, అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తామన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు ఆదేశాల మేరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి పది లక్షల రూపాయలు సిమెంట్ రోడ్ల నిర్మాణం నిమిత్తం గ్రామానికి మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ కె పురం పంచాయతీ సర్పంచ్ డర్ర రమ్య, మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ పాయం రమణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని. వేణు,కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, వార్డ్ నెంబర్ డర్ర. రవి, సీనియర్ నాయకులు జల్లిగంపల. కళాధర్ రావు, ఆంజనేయులు, నవీన్, నరసింహారావు, వెంకటేశ్వర్లు, సమ్మాలు,కాంట్రాక్టర్ గాంధర్ల. నాగేశ్వరరావు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# తొలిదశ న పార్లమెంట్ సమావేశాలు ముగింపు

పార్లమెంట్ బడ్జెట్ తొలిదశ సమావేశాలు ముగిసాయి. యధావిధిగా రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్ ప్రసంగం, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం వంటివన్నీ యథాలాపంగా ముగించేశారు. నానాటికి తీసికట్టు నాగంబొట్లు అన్నట్లుగా..ఈ సమావేశాలను కూడా మొక్కుబడిగానే ముగించేశారు. బడ్జెట్ కేటాయింపుల్లో పెద్దగా మెరుపేలమీ లేవు. ప్రభుత్వం చెబుతన్నదే చర్వితచరణంగా చెబుతున్నారు. ఇకపోతే స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం ఒకటి ఈ సమావేశాల్లో ప్రధాన అంశంగా మారింది. తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదన్నది ప్రధాన ప్రతిపక్షం ఆరోపణగా ఉంది. స్పీకర్, ప్రబుత్వానికి సంబంధించినంత వరకు ఇదో మరక లాంటిదే. చరిత్రలో ఫలానా స్పీకర్ తీరుపై అవిశ్వాసం పెట్టారని గుర్తుండిపోతుంది.నిజానికి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఎంతో ముఖ్యమైనవి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలోనే అనేక విషయాలు ప్రస్తావనకు వస్తాయి. పాలకపక్షాన్ని విపక్షాలు నిలదీస్తాయి. విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. అలాగే అవకాశం వచ్చేలా విపక్షం కూడా వ్యవహరించడం లేదు. చర్చ జరిగితే ప్రజల సమస్యలు దేశానికి తెలిసేవి. కానీ మొక్కుబడి సమావేశాలు సాగుతున్న తీరు దురదృష్టకరం. రాష్ట్రపతి ప్రసంగంపై రాజ్యసభలోనే ప్రధాని సమాదానం చెప్పి సరిపుచ్చారు. మోడీ అధికారంలోకి వచ్చాక విపక్షాల సమస్యలను ఆకళింపు చేసుకోవడమో లేదా, వారినుంచి చర్చను ఆహ్వానించడమో జరగడం లేదు. అర్థవంతమైన చర్చలను చూసి పార్లమెంట్ ఎన్నో ఏళ్లు గడిచి పోతున్నాయి. పార్లమెంటుకు ప్రధాని సమాధానం ఇవ్వకపోవడం చాలా బాధాకరం. ప్రతిపక్ష నేతగా రాహుల్ ప్రసంగానికి కూడా అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే విపక్షనేతను పార్లమెంట్‌కు అనర్హుడిని చేయాలని బిజెపి సభ్యుడు కూడా ప్రతిపాదించడం కేవలం కక్షసాధింపు చర్యగానే చూడాలి. తమ తప్పుల్ని కప్పి పుచ్చుకోవడానికి, వాటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి పాలకపక్షం చేస్తున్న ప్రయత్నాలు ఎంతోకాలం సాగవని గుర్తించాలి. అమెరికాతో ఒప్పందం కావచ్చు, యూరోపియన్ యూనియన్‌తో ఒప్పందం కావచ్చు..పార్లమెంటు చర్చించాల్సి ఉంది. ప్రభుత్వ తీసుకుంటున్న నిర్ణయాలపై చర్చ సాగాలి. కానీ అలా సాగడం లేదు. అధికార పార్టీ నేతలు అడుగడుగునా రాహుల్ గాంధీ నిలదీసి ప్రశ్నిస్తున్నారు. దానిబదులు అతను ఏం చెబుతాడో తెలుసుకుంటే బాగుండేది. రాహుల్ గాంధీ ఇస్తున్న వాయిదా తీర్మానాలు ఎలాగూ చర్చకు రావడం లేదు. కనీసం మరో విధంగా చర్చకు తీసుకునే అవకాశం గురించి రాహుల్ ఆలోచించడం లేదు. ఒకవేళ సమస్యలపై సిరయస్‌గానే చర్చ జరగాల్సి ఉంటే అందుకు అనేక రకాల మార్గాలు ఉన్నాయి. రూల్స్ పొజిషన్ ఉంది. అలా చర్చను కోరే అవకాశం సులువు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం పేర నడుస్తున్న ప్రహసనంలో ఏం జరిగిందో దేశ ప్రజలకు తెలియాలి. అమెరికా మధ్యంతర ఒప్పందం కారణంగా దాని ప్రభావం మనదేశ రైతాంగంపై పడుతుందన్న భావన ఉంది. అలాంటిదేమీ లేదని పాలకవర్గం చెబుతోంది. అవే విషయం పార్లమెంట్ వేదికగా చెప్పివుంటే బాగుండేది. దేశ ఉత్పత్తులపై సుంకాన్ని జీరో శాతానికి తేవడం అంటే.. ఇక్కడి చిన్న, సన్నకారు వ్యవసాయదారుల్ని, వ్యాపారుల్ని రోడ్డున పడేయడమేనని అంటున్నారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న అనేక సమస్యలకు పార్లమెంట్ చర్చల ద్వారా పరిష్కారం చూపాల్సి ఉంది. అమెరికాతో వాణిజ్య ఒప్పంద నిర్ణయం చిన్నవిషయం కాదు. ఇది కేవలం మోడీకి సంబంధించినది అస్సలే కాదు. పార్లమెంటును విశ్వాసం తీసుకోవాల్సింది. కీలకమైన విషయాల్లో ఈ దేశ పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోవడం అవసరం. కానీ అలా జరగడంలేదు. వాణిజ్య ఒప్పందం కోసం రష్యాతో చమురు కొనుగోళ్లు తగ్గించినా అమెరికా మనల్ని పాకిస్తాన్‌తో

సమానంగా చూడడం దురదృష్టకరం. ఇప్పుడు ప్రధానిగా ఈ దేశ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మోడీపై ఉంది. అనేక సమస్యలను చర్చించడానికి పార్లమెంట్‌కు అవకాశం కల్పించాలి. ప్రజల అనుమానాలు నివృత్తి చేయాలి. దేశ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నట్లు వస్తున్న ఆరోపణలకు సవివరమైన సమాధానం రావాల్సి ఉంది. అప్పుడే పార్లమెంట్‌కు విలువ ఉంటుంది. ఇందుకు తాము అనుగుణంగా ఉన్నామా లేమా అన్నది ఇరుపక్షాలు బేరీజు వేసుకోవాల్సి సమయం కూడా.



# అమెరికాలో భారత విద్యార్థి అదృశ్యం

అమెరికాలో భారత విద్యార్థి అదృశ్యమయ్యాడు. కర్ణాటకకు చెందిన సాకేత్ శ్రీనివాసయ్య (22) ఫిబ్రవరి 9 నుంచి కన్పించకుండా పోయాడు. దీంతో అతడి కోసం పోలీసులు గాలింపుచర్యలు చేపట్టారు.సాకేత్ బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో చదువుతున్నాడు. అతడు చివరిసారిగా క్యాంపస్‌కు కిలోమీటరు దూరంలో ఉన్న లేక్ అంజా సమీపంలో కన్పించినట్లు తెలుస్తోంది. అక్కడ అతడి పాస్‌పోర్టు, ల్యాప్‌టాప్ ఉన్న బ్యాక్‌ప్యాక్‌లను అధికారులు గుర్తించారు. అతడిని గుర్తించేందుకు స్నేహితులతో కలిసి స్థానిక అధికారులు గాలిస్తున్నారు. ఈ ఘటనపై శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. సాకేత్ కుటుంబసభ్యులతో మాట్లాడుతున్నామని, వారికి అన్నివిధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చింది. అమెరికా అధికారులతోనూ నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది.

# మున్సిపల్ ఎన్నికల్లో దౌర్జన్యాలు

## కాంగ్రెస్ అక్రమాలతో గెలుపు

## మాజీమంత్రి తలసాని శ్రీనివాసయాదవ్



మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ పలు దౌర్జన్యాలకు పాల్పడిందని, డబ్బులు, మద్యం ఏరులై పారించిందని మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.

కాంగ్రెస్ పార్టీ అబద్దాల పునాదులు మీద పుట్టి అన్ని దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని అధికారం నడిపిస్తుందని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో గుడ్డిలో మెల్లలాగా కాంగ్రెస్ గెలిచిందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ధైర్యంగా పోరాటం చేసి గెలుపొందారని కొనియాడారు. రాజకీయ వ్యవస్థలో ప్రభుత్వాలు ఎపుడు కూడా శాశ్వతం కాదు. ప్రజలు శాశ్వతం. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కి సరైన గుణపాఠం చెబుతారని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ఎక్కడ ఒక్క ప్రాజెక్ట్ నిర్మించిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఫ్రీ టికెట్ పెట్టి పురుషులకు డబుల్ రెట్లు పెంచారని ఆరోపించారు.కేసీఆర్ పాలనలో ఎన్నో అద్భుతాలు చూశారని, రాష్ట్రం సాధించడం ఒక్క అద్భుతమైన ఘట్టమని, తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని అనేక ప్రాజెక్ట్ లు నిర్మించారని తెలిపారు. గతంలో నీరు, విద్యుత్ లేక రైతులు ఇబ్బంది పడ్డారని, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడితే కేసీఆర్ పంట సహాయం చేశారని గుర్తు చేశారు.తాను టీడీపీ లో ఉన్నపుడు 5గంటలకు మించి విద్యుత్ రాకపోయేదని వివరించారు. రియల్ ఎస్టేట్ రంగం కాంగ్రెస్ ప్రభుత్వంలో కుదేలయింది ని, కేసీఆర్ హయాంలో భూముల ధరలు ఆకాశాన్ని అంటితే కాంగ్రెస్ హయాంలో భూముల ధరలు పడిపోయాయని అన్నారు. సిద్దిపేటను హరీష్ రావు బాగా అభివృద్ధి చేశారని ప్రశంసించారు.

# అత్తాపూర్‌లో అడ్వకేట్ దారుణ హత్య

## కిరాతకంగా హత్య చేసిన బావమరుదులు

నగరంలోని అత్తాపూర్‌లో అడ్వకేట్ మహమ్మద్ ఖదీర్ దారుణ హత్యకు గురయ్యారు. సులేమాన్ నగర్‌లోని తన సొంత ఆఫీసులో అడ్వకేట్‌పై కత్తులతో దాడి చేశారు. ఖదీర్‌ను మొదటి భార్య తమ్ముళ్లు అతి కిరాతకంగా చంపేశారు. పలుమార్లు కత్తితో పొడవడంతో తీవ్రంగా గాయపడిన ఖదీర్.. సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. దాడి జరిగిన వెంటనే నిందితులు పరారయ్యారు. అడ్వకేట్ ఖదీర్‌కు రెండు పెళ్లిళ్లు జరిగాయి. రెండో పెళ్లి చేసుకోవడంతో.. ఖదీర్ మొదటి భార్య ఇంటికి రావడం మానేశాడు. ఈ కోపంతో బావ ఖదీర్‌పై.. ఇద్దరు బామ్మర్దులు ఈ దారుణానికి పాల్పడ్డారు. ఖదీర్ ఆఫీస్‌లో ఉన్న సమయంలో అక్కడకు వచ్చిన వారు.. మొదట రాడ్‌తో దాడి చేశారు. తలపై బలంగా కొట్టడంతో మహమ్మద్ ఖదీర్ కుప్పకూలిపోయాడు. ఆపై కత్తులతో ఆరుసార్లు పొడిచారు. దీంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న అత్తాపూర్ పోలీసులు.. తక్షణమే ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీమ్ ఆధారాల సేకరిస్తోంది. ఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. అడ్వకేట్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. నిందితుల కోసం విస్తృతంగా గాలిస్తున్నారు.

# మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు

## ఇవి స్థానిక రాజకీయాల ఆధారంగా జరిగినవే

## అయినా గణనీయంగా తమ బలాన్ని పెంచుకున్నాం

## మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల ప్రభావం రానున్న అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఫలితాల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫలితాలే దీనికి స్పష్టమైన ఉదాహరణ అని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నుంచి పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గణనీయంగా మెరుగుపడిందని కేటీఆర్ తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్స్‌అఫీషియో ఓట్ల నమోదు విషయంలో సీఎస్, రాష్ట్ర ఎన్నికల సంఘంతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ 30 మున్సిపాలిటీలకు పైగా సులువుగా గెలుచుకుంటుందని అనుకున్నప్పటికీ, కొంత తగ్గిందని కేటీఆర్ అన్నారు. హంగ్ వచ్చిన ప్రాంతాల్లో కూడా పరిస్థితి తమకు అనుకూలంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశించిన మేర మున్సిపాలిటీలు రాలేదని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాల్లో మినహాయించి బీజేపీ ప్రభావం ఎక్కడా అంతగా లేదని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి అక్కడి పరిస్థితులను బట్టే పొత్తులు ఉంటాయని తెలిపారు. ఊర్ములా కేసులో ఏమీ లేదని ఏసీబీ అధికారులే చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ములా-ఈ, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు ఐదుసార్లు విచారణకు పిలిచారని, మళ్లీ పిలిస్తే వెళ్తానని చెప్పారు. ప్రభుత్వం అరెస్టు చేయాలనుకుంటే అరెస్ట్ అవుతానని ఆయన వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులకు స్పష్టమైన సందేశం ఇవ్వాలనే ఆలోచనతోనే కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు ఇస్తామని చెప్పినట్లు కేటీఆర్ వెల్లడించారు.



# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్

## నైతిక విజయం తమదే అన్న వేముల



మామున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని హత్య చేసి గెలిచిందని మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత రెడ్డి తెలిపారు. ఈ ఎన్నికల్లో నైతిక విజయం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలదే అని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నామని నిబంధనలకు విరుద్ధంగా అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేశారని అన్నారు. రాత్రింబవళ్లు నోట్ల కట్టలు పంపిణీ చేశారని, మద్యాన్ని ఏరులై పారించారని ఆరోపించారు. కొన్నిచోట్ల రిగ్గింగ్ చేయడంవల్లే అక్కడ గెలిచారని తెలిపారు. అధికార బలాన్ని ఉపయోగించి ఎన్నికల్లో గెలిస్తే అది విజయం కాదని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ తీరును గమనిస్తున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించామని కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నప్పటికీ, ఆ పార్టీ సాంకేతికంగా విజయం సాధించిందే తప్ప నైతికంగా గెలిచింది బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కాంగ్రె స్ పార్టీ అధికార దుర్వినియోగం చేస్తూ, మద్యం, డబ్బులు, చీర లు పంపి ణీ చేసిందని, అన్ని అవాంతరాలను ఎదుర్కొని బీఆర్ఎస్ అభ్యర్థులు వీరోచితంగా పోటీలో నిలిచారన్నారు.ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ఓడినా, గెలిచినా తాము ఎప్పటికీ ప్రజల పక్షమేనని ఎమ్మెల్యే అన్నారు. అధికార పార్టీ అభ్యర్థులకు బీఆర్ఎస్ అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చారని పేర్కొన్నారు. అధికార దుర్వినియోగం, మద్యం, డబ్బు పంపకాలతో కాంగ్రెస్ పార్టీ ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిందని ఆరోపించారు. అయినప్పటికీ మెజార్టీ సీట్లు సాధించలేకపోయిందని తెలిపారు.

# చక్రం తిప్పిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

## కామారెడ్డిలో హంగ్‌తో అస్పష్టత

టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ సొంత మండలం భీంగల్‌లో చక్రం తిప్పారు. రెండు రోజుల ముందు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ అభివృద్ధి పనులను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దీంతో ప్రజాపాలనకు జనం జైకొట్టారు. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి భీంగల్ మున్సిపాలిటీని సవాల్‌గా తీసుకున్నా సక్సెస్ కాలేకపోయారు. బీఆర్ఎస్ నాలుగు స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఆర్మూర్ మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగరేయడానికి ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి సర్వశక్తులు ఒడ్డినా 8 చోట్ల మాత్రమే గెలుపు సాధించగలిగారు. 19 స్థానాలు దక్కించుకొని కాంగ్రెస్ మ్యాజిక్ ఫిగర్ సొంతం చేసుకుంది. రెబెల్స్ పోటీలో లేకుంటే మరో మూడు వార్డులు కాంగ్రెస్ కు దక్కేవి. బీఆర్ఎస్ 5 స్థానాలు, మజ్లిస్ ఒక చోట గెలువగా ఇండిపెండెంట్‌లుగా పోటీ చేసిన ముగ్గురు రెబెల్స్ విజయం సాధించారు. 38 వార్డులున్న బోధన్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ 17 వార్డులు కైవసం చేసుకుంది. రెబెల్స్‌తో కొన్ని వార్డుల్లో పార్టీకి నష్టం వాటిల్లింది. మజ్లిస్ గత వైభవాన్ని చాటుతూ 12 స్థానాలు గెలుచుకోగా, బీజేపీ 3 వార్డులకే పరిమితమైంది. బీఆర్?ఎస్? ఐదు వార్డులు గెలువగా కాంగ్రెస్ రెబెల్ ఒకచోట విజయం సాధించారు. బాన్సువాడ, ఎల్లారెడ్డి, బిచ్‌కుండ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజార్టీ వచ్చింది. బాన్సువాడలో 19 వార్డులకుగాను 11 , ఎల్లారెడ్డి వార్డులకు 10, బిచ్‌కుందలో 12 వార్డులకు 10 వార్డులను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. కామారెడ్డి మున్సిసాలిటీల్లో ఓటర్లు విలక్షణ తీర్పు ఇచ్చారు. మ్యాజిక్ ఫిగర్ చేరుకునేందుకు ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాలేదు. చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు ఆయా పార్టీలకు ఇండిపెండెంట్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు కీలకం కానున్నారు.

# సిపిఐ నేత గిరిప్రసాద్ సతీమణి కమలాదేవి మృతి

## సంతాపం ప్రకటించిన ఎమ్మెల్యే కూనంనేని

సీపీఐ అగ్ర నాయకులు, కామ్రేడ్ నల్లమల గిరిప్రసాద్ సతీమణి నల్లమల కమలాదేవి (87) ఇకలేరు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె శనివారం ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లో కన్నుమూశారు. కమలాదేవి భౌతిక కాయాన్ని బంధువులు, పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు, శ్రేయోభిలాషులు సందర్శనార్థం జూబ్లీహిల్స్‌లోని ఆమె పెద్ద కుమార్తె నివాసంలో ఉంచనున్నారు. సాయంత్రం 4 గంటల వరకు అక్కడే ఉంచి తరవాత సాయంత్రం 5-00 గంటలకు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. నల్లమల కమలాదేవి మృతిపట్ల సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సంతాపం ప్రకటించారు. నల్లమల కమలాదేవి తన భర్త గిరిప్రసాద్‌కు అనునిత్యం వెంట నడిచి ఆయన పోరాటంలో భాగస్వాములయ్యారని అన్నారు. వారి కుటుంబసభ్యులతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని అన్నారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# వ్యవసాయంతోనే ఆర్థికరంగం బలోపేతం

## దేశ వ్యవసాయ రంగంలో ఎపి వాటా 10 శాతం

## వ్యవసాయ రంగం వృద్ధి రేటు 7.83 శాతం సాధింపు

## పీఎం కిసాన్ పథకం కింద రూ.6,600 కోట్లు

## వ్యవసయా బడ్జెట్ ప్రవేశ పెట్టిన అచ్చన్నాయుడు

2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వ్యవసాయ బడ్జెట్‌ను మంత్రి అచ్చెన్నాయుడు ఏపీ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని, దాని ద్వారానే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని వివరించారు. రైతులను రాజులుగా చేయడమే లక్ష్యంగా 'రైతన్న మీ కోసం' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని అచ్చెన్నాయుడు తెలిపారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రి టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా వ్యవసాయ రంగాన్ని గుర్తించామన్నారు. యువత వ్యవసాయం వైపు మళ్లాలంటే రంగం లాభదాయకంగా మారాలని మంత్రి చెప్పుకొచ్చారు. అధిక పోషక విలువలు ఉండే పంటల సాగుతో రైతులకు మెరుగైన ఆదాయం కల్పిస్తామని చెప్పారు. దేశ వ్యవసాయ రంగంలో ఆంధ్రప్రదేశ్ వాటా 10 శాతం ఉందని, 11 పంటలను గ్రోత్ ఇంజిన్లుగా గుర్తించామని వెల్లడించారు. వ్యవసాయ రంగం వృద్ధి రేటు 7.83 శాతం సాధించిందని తెలిపారు. పంటలను కాపాడేందుకు రైతులకు అన్ని విధాలుగా సాయం అందిస్తామని తెలిపారు. సాగునీటి సౌకర్యాల కల్పనకు బిందు సేద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు మంత్రి. ప్రభుత్వం రైతులకు వివిధ రూపాల్లో సాయం అందిస్తోందని వివరించారు. 24 గంటల్లో 9 వేల కోట్ల రూపాయలకు పైగా రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. పీఎం కిసాన్ పథకం కింద రూ.6,309 కోట్లు చెల్లించామన్నారు. 2026-27లో దానిని రూ.6,600 కోట్లకు పెంచామని చెప్పారు. ధాన్యం సేకరణ బకాయిలుగా రూ.1,674 కోట్లు చెల్లించామని తెలిపారు. భూసార పరీక్షల ద్వారా 6 లక్షల భూసార పరీక్ష పత్రాలు అందజేశామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంతో 18 లక్షల మంది రైతులకు విస్తరణ సేవలు అందించామని పేర్కొన్నారు. పెట్టుబడి రాయితీ కింద రూ.310 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. యాంత్రీకరణలో 50 శాతం రాయితీతో రూ.136 కోట్లు కేటాయించామని వివరించారు. 80 శాతం రాయితీతో రూ.90.4 కోట్లతో.. 1,130 డ్రోన్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. గతేడాది రూ.182 కోట్ల రాయితీతో విత్తనాల సరఫరా చేశామని మంత్రి పేర్కొన్నారు.



# ప్రదోష కాలమే పరమశివుడికి ప్రీతికరం

## ఆ సమయంలోనే పూజలు చేస్తే మంచిది

తిథులలో త్రయోదశి, చతుర్దశి చాలా ప్రత్యేకమైనవి. శివరాత్రికి సంబంధించినంత వరకు 'ప్రదోష' కాలం చాలా ముఖ్యం. అంటే రాత్రి కాలం అని అర్థం. రాత్రి వేళ ప్రదోషంతో ప్రారంభమవుతుంది. అంటే... సాయంత్రం ఆరు నుంచి ఏడు గంటల మధ్య సమయం అన్నమాట. ఈ సమయంలో పరమేశ్వరుడిని పూజించినా, శివ పంచాక్షరీ ధ్యానం చేసినా మానసిక ప్రశాంతత లభిస్తుంది. విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఇక, త్రయోదశికి మన్మథుడు, చతుర్దశికి కలి పురుషుడు అధిపతులు. వీరిరువురినీ నియంత్రించే శక్తి ఒక్క పరమేశ్వరుడికే ఉంది. అలాగే బుధ, గురువారాలు బుద్ధికీ, మాటకీ సంకేతం గనక... రోజూ కాకపోయినా ఈ రోజుల్లో, ఆ తిథుల్లో ప్రదోషకాలంలో శివారాధన చేయాలని చెబుతారు. 'ఓం నమః శివాయ' అని స్మరిస్తే చాలు కరిగిపోతాడు పరమశివుడు. భక్తితో ఓ సుమం సమర్పించినా సంతుష్టుడవుతారు. ఇక స్వామికెంతో ప్రీతి కరమైన ప్రదోష కాలంలో పూజిస్తే విశేష ఫలితాలు ఉంటాయి. ప్రదోషమంటే పాప నిర్మూలన. తెలిసీ తెలీక చేసే పాపకర్మల వల్ల ప్రతిబంధకాలను కొని తెచ్చుకున్నట్లవుతుంది. దాంతో పురోభివృద్ధికి ఉన్న అవకాశాలు పరిమితమౌతాయి. ఆ పాపకర్మలు నిర్జీవం కావాలంటే, దానికి తగ్గ పుణ్యకర్మలు చేయాలి. పరమశివుడు ప్రమథ గణాలతో కొలువయ్యుండే ప్రదోషకాలంలో శివుని స్మరిస్తే మన పాప కర్మల ఫలాన్ని తాను స్వీకరించి కష్టాలను తొలగిస్తాడనేది భక్తుల నమ్మకం. అందుకే ఉపవాసంత తరావత ప్రదోష కాలంలో అభిషేకాలు చేయాలి.

# శివరాత్రి రుద్రుడికి ప్రీతకరం

## ఉపవాసంతో స్వామికి అర్చన మంచిది

శివుడికి ఎంతో ప్రీతికరమైన రోజు మహా శివరాత్రి. హిందువులు పెద్ద పండుగల్లో శివరాత్రి ఒకటి. పార్వతీదేవిని శివుడు పెళ్లాడిన రోజునే ఈ పండుగగా జరుపుకుంటారు. అలాగే శివపురాణంలో మహాశివరాత్రికి సంబంధించి ఇంకొన్ని కథలు కూడా ఉన్నాయి. మాఘమాసంలోని కృష్ణ పక్ష చతుర్దశి రోజున మహా శివరాత్రి వస్తుంది. ఈ రోజున శివుడిని భక్తి, పూజలతో కొలిస్తే అంతా మంచి జరుగుతుందని నమ్ముతారు. ఈ ఏడాది అలాంటి పవిత్రమైన రోజు ఫిబ్రవరి 15న వచ్చింది. దేశమంతటా శివాలయాల్లో పెద్ద ఎత్తున శివరాత్రి సంబరాలు జరుగుతుంటాయి. శివరాత్రి అనగానే అందరికీ వెంటనే గుర్తొచ్చేది. ఉపవాసం, జాగరణ. ఈ రోజున ఉపవాసం ఉండి, రాత్రి జాగరణ చేస్తే పుణ్యం దక్కుతుందని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు.శివరాత్రి నాడు తెల్లవారుజామునే లేచి, స్నానం చేసి ఆ తర్వాత శివరాత్రి వ్రతాన్ని మొదలుపెట్టాలి. ఈ వ్రతం చేసేటప్పుడు ఉపవాసం, జాగరణం, బ్రహ్మచర్యం అనే నియమాలు పాటించాలి. ఇంట్లోనే గానీ, ఆలయంలోగానీ వ్రతాన్ని ఆచరించవచ్చు. రాత్రంతా జాగరణం ఉండి, ఉదయాన్నే స్నానం చేశాక మళ్లీ పూజ చేసి వ్రతాన్ని విడవాలి. అన్నం లాంటి రోజూ తీసుకునే ప్రధాన ఆహారం కాకుండా పాలు, పండ్లు మాత్రమే, అదీ సాయంత్రం పూటనే తీసుకోవాలి. ఇతరులతో దైవ సంబంధమైన మాటలనే ఎక్కువగా మాట్లాడితే మంచిది. ఓం నమః శివాయ మంత్రాన్ని జపిస్తూ ఉండాలి. అనారోగ్యంతో ఉన్నప్పుడు ఉపవాసం ఉండకండి.మహా శివరాత్రి నాడు భక్తులు ఉపవాస దీక్షను పాటిస్తారు. చాలామంది కఠినంగా ఉండి.. కనీసం నీరు కూడా తాగరు. దీనిని నిర్జల ఉపవాసం అంటారు. కొంతమంది పాలు పండ్లు లాంటి సాత్విక ఆహారం తీసుకుంటారు. ప్రస్తుతం జీవన ప్రమాణాల దృష్ట్యా పెరుగు, మజ్జిగ, కొబ్బరి నీరు డ్రై ఫ్రూట్స్ వంటివి కూడా తినవచ్చు. శివరాత్రి మరుసటి రోజు సూర్యోదయం అయిన తరువాత ఉపవాస దీక్షను విరమించాలి. మహాశివరాత్రి ఉపవాస సమయంలో కొన్ని ఆహారాలను ఖచ్చితంగా తినకూడదు. వీటిలో గోధుమలు, బియ్యం, పప్పులు మరియు పప్పుధాన్యాలు వంటి ధాన్యాలు ఉన్నాయి. ఉల్లిపాయలు, వెల్లుల్లి , ఉడికిన పదార్థాలను తినకూడదు. ఇంకా వీటితో పాటుగా మద్యం, పొగాకు వంటి వాటికి దూరంగా ఉండాలని పండితులు చెబుతున్నారు. శివరాత్రికి చేసే జాగరణ మనలో ఉన్న శివత్వాన్ని జాగృతం చేస్తుంది. జాగరణం మనలో ఉన్న శివుడిని జాగృతం చేస్తుంది, తమస్సును తొలగిస్తుంది. సినిమాలు చూస్తునో, పిచ్చి కబుర్లు చెప్పుకుంటూనో, కాలక్షేపం చేస్తూనో చేసే జాగరణకు అది జాగరణ అవ్వదు, కాలక్షేపం మాత్రమే అవుతుంది. అప్పుడు పుణ్యం రాకపోగా, ఆ సమయంలో మట్లాడిన చెడు మాటల వలన పాపం వస్తుంది. శివరాత్రి మరునాడు ఉదయం శివాలయాన్నిసందర్శించి, ప్రసాదం తీసుకుని, ఇంటికి వచ్చి భోజనం చేసి ఉపవాస వ్రతం ముగించాలి. అందరూ గుర్తుపెట్టుకోవలసిన ముఖ్య విషయం, శివరాత్రి నాడు ఉపవాసం, జాగరణ చేసినవారు, తరువాత రోజు రాత్రి వరకు నిద్రించకూడదు. అప్పుడే సంపూర్ణఫలం దక్కుతుందని చెప్తారు.

# శ్రీశైలంలో వైభవంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

## పుష్పపల్లకిపై దర్శనమిచ్చిన మల్లికార్జునుడు



శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వైభవంగా జరుగుతున్నాయి. భ్రమరాంబా సమేత మల్లికార్జునస్వామి అమ్మవారు పుష్పపల్లకిలో భక్తులకు దర్శనమిచ్చారు. పుష్పపల్లకిలో శ్రీస్వామి అమ్మవారికి అర్చకులు వేదపండితులు ఆలయ చైర్మన్, సభ్యులు,ఈవో శ్రీనివాసరావు ప్రత్యేకపూజలు నిర్వహించి హారతులిచ్చారు. విద్యుత్ దీపకాంతుల నడుమ శ్రీశైలం పురవీధులలో శ్రీస్వామి అమ్మవార్లు గ్రామోత్సవానికి తరలుతుండగా... ఉత్సవం ముందు కోలాటాలు డమరక నాధాలతో పలు రకాల విన్యాసాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆలయం ఎదుట పలు రకాల పుష్పాలతో దేదీప్యమానంగా సర్వాంగ సుందరంగా తయారుచేసిన పుష్పపల్లకిలో శ్రీస్వామి అమ్మవార్లు గ్రామోత్సవంలో భక్తులను కనువిందు చేశారు గంగాధర మండపం దగ్గర పుష్పపల్లకిలో ఉన్న శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేక హారతులిచ్చి అనంతరం అంకాలమ్మ గుడి,నంది మండపం బయలు వీరభద్రస్వామి ఆలయం వరకు శ్రీస్వామి అమ్మవార్ల గ్రామోత్సవం కన్నులపండువగా సాగింది. గ్రామోత్సవాన్ని తిలకించేందుకు వేలాదిమంది భక్తులు తరలివచ్చారు పుష్పపల్లకిపై ఉన్న శ్రీస్వామి అమ్మవార్లను భక్తులు దర్శించుకుని కర్పూర నీరాజనాలర్పించారు శ్రీశైల క్షేత్రమంత శివనామస్మరణతో మారుమ్రోగింది....

# పార్టీ మారిన పలువురికి తప్పని ఓటమి

## ఓటుతో ప్రజలు దూరం పెట్టిన వైనం

పదవుల కోసం ఇష్టారీతిన పార్టీలు మారిన నేతలకు ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు గట్టిగా బుద్ధిచెప్పారు. పలు జిల్లాల్లో పార్టీ మారిన వారిని ప్రజలు తిరస్కరించారు. బీఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభవించి, అసవరాలు తీరగానే అవతలి పార్టీలకు వెళ్లిన పలువురికి ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు షాకిచ్చారు. నల్లగొండ జిల్లా చౌటుప్పల్‌కు చెందిన వేంరెడ్డి రాజు గతంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ నుంచి బీఆర్ఎస్ తరఫున కౌన్సిలర్‌గా గెలిచారు. దాంతో అతడికి బీఆర్ఎస్ పార్టీ ఛైర్మన్ పదవి కట్టబెట్టింది. పార్టీలో మున్సిపల్ ఛైర్మన్ పదవి అనుభవించిన అతను ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఆయన తన భార్య వేంరెడ్డి సంధ్యను కౌన్సిలర్‌గా బరిలో దించారు. 16వ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగిన ఆమెను ఏకంగా 374 ఓట్ల తేడాతో ఓడించి రాజుకు దిమ్మతిరిగేలా చేశారు. మెదక్ జిల్లా గజ్వేల్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ తరఫున కౌన్సిలర్‌గా గెలిచిన గాడిపల్లి భాస్కర్‌ను ఛైర్మన్ పదవి కూడా వరించింది. 2014 నుంచి 2020 వరకు ఏకంగా ఆరేళ్లు మున్సిపల్ ఛైర్మన్ పదవి అనుభవించాడు. అవసరం తీరిన తర్వాత బీఆర్ఎస్‌ను వదిలేసి బీజేపీలో చేరాడు. ఈ ఎన్నికల్లో ఆయన భార్య గాడిపల్లి కళ్యాణిని బీజేపీ అభ్యర్థిగా బరిలో దించాడు. కానీ ఓటర్లు కళ్లుబైర్లు కమ్మేలా షాకిచ్చారు. ఏకంగా 529 ఓట్ల తేడాతో ఓడించారు. బీఆర్ఎస్ అభ్యర్థి గోలి మమత ఆమెపై ఘన విజయం సాధించారు. ఎన్నికల్లో బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ప్రచారం చేసినా బీజేపీ అభ్యర్థికి ప్రయోజనం దక్కలేదు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు ఛైర్మన్ పదవి అనుభవించి, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆ పార్టీలోకి జంప్ అయిన వ్యక్తికి ఓటర్లు బుద్ధిచెప్పారు. నిజామాబాద్ జిల్లా భీంగల్ మున్సిపాలిటీలో మల్లెల రాజశ్రీ బీఆర్ఎస్ పార్టీ నుంచి కౌన్సిలర్‌గా గెలిచారు. ఆ తర్వాత ఛైర్‌పర్సన్ పదవి దక్కింది. బీఆర్ఎస్‌లో పదవి అనుభవించిన మల్లెల రాజశ్రీ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆ పార్టీలోకి జంప్ అయ్యారు.

# జీఎస్టీ ద్వారా 17,603 కోట్ల రాబడి

వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఆదాయార్జన పెరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లు రూ. 17,603 కోట్లుగా ఉంటుందని బడ్జెట్‌లో అంచనా వేసింది. గత బడ్జెట్ సవరించిన అంచనాల ప్రకారం 2025-26 ఆర్థిక సంవత్సరం ముగింపు సమయానికి రూ. 15,889.37 కోట్లు జీఎస్టీ వసూలవుతుందని భావిస్తున్నారు. 2024-25లో రూ. 15,210 కోట్లు జీఎస్టీ వసూలైంది. ఇక 2026-27లో ఐజీఎస్టీ రూ. 18,893.64 కోట్లుగా అంచనా వేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.16,755 కోట్లు వస్తుందని భావిస్తున్నారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ఆదాయం భారీగా పెరుగుతుందని ప్రభుత్వం లెక్కలు వేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ. 18,701.35 కోట్లు వస్తుందని అంచనా వేస్తున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరం పూర్తయ్యే నాటికి రూ. 11,024.60 కోట్లు వస్తాయని భావిస్తున్నారు. 2024-25లో రిజిస్ట్రేషన్ల శాఖకు రూ. 8,837 కోట్ల ఆదాయం వచ్చింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఎక్సైజ్ శాఖ నుంచి రూ. 30,066 కోట్ల ఆదాయం వస్తుందని బడ్జెట్‌లో అంచనా వేశారు. 2025-26 ముగిసే నాటికి రూ. 23,648 కోట్లు వస్తాయని భావిస్తున్నారు. అమ్మకాలు, వాణిజ్య పన్నుల ద్వారా రూ. 24,125 కోట్లు వస్తాయని బడ్జెట్‌లో అంచనాలు వేయగా, 2025-26లో రూ. 18,006 కోట్లు వచ్చాయి. ఇక విద్యుత్ పన్నుల ద్వారా వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ. 512 కోట్లు వస్తాయని భావిస్తున్నారు.

**మైనార్టీల సంక్షేమానికి రూ.6,090 కోట్లు** : రాష్ట్ర ప్రభుత్వం 2026-27 బడ్జెట్‌లో మైనార్టీల సంక్షేమానికి రూ.6,090 కోట్లు కేటాయించింది. గతేడాది బడ్జెట్‌లో రూ.5,434 కోట్లు కేటాయించగా.. ఈ ఏడాది 6,090 కోట్లు కేటాయించింది. గత ఏడాది కన్నా రూ.656 కోట్లు అదనంగా కేటాయించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ మైనార్టీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. మైనార్టీ సబ్‌ప్లాన్ ద్వారా ఇతర శాఖల ద్వారా మైనార్టీలు లబ్ధి పొందేందుకు వీలుగా సబ్‌ప్లాన్‌కు రూ.3,133 కోట్లు కేటాయించిందని తెలిపారు. మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇచ్చిన సీఎం చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యం ఇలా...** ప్రస్తుత బడ్జెట్‌లో మౌలిక వసతుల కల్పన కోసం ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద రూ.300 కోట్లు, స్వయం ఉపాధి, ఆర్థిక భరోసాకు రూ.183 కోట్లు, క్రిస్టియన్ మైనార్టీల స్వయం ఉపాధి, ఆర్థిక భరోసాకు రూ.21 కోట్లు, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల భవన నిర్మాణాలకు రూ.20 కోట్లు, హజ్ యాత్రికులకు రూ.లక్ష చొప్పున, ఇతరత్రా హజ్ యాత్ర నిర్వహణ కోసం హజ్ కమిటీకి రూ.6.97 కోట్లు, వివిధ పోటీ పరీక్షలకు కోచింగ్ ఇచ్చేందుకు సీఈడీయంకు రూ.3.97 కోట్లు, ఉర్దూ అకాడమీకి రూ.7.83 కోట్లు, ఉర్దూ ఘర్ కమ్ షాదీఖానాల నిర్మాణానికి రూ.2.85 కోట్లు, ఇమామ్‌లు, మౌజన్ల గౌరవ వేతనాలకు రూ.90 కోట్లు కేటాయించారు.

## రష్యా విపక్ష నేత నావల్నీని కప్ప విషంతో చంపారా?

రష్యన్ విపక్ష నేత అలెక్సీ నావల్నీ మృతిపై సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆయనను అత్యంత అరుదైన కప్ప విషం ఉపయోగించి హత్య చేశారని, దీని వెనుక రష్యా ప్రభుత్వ హస్తం ఉందని బ్రిటన్‌తో సహా ఐదు యూరోపియన్ దేశాలు తీవ్రంగా ఆరోపించాయి. ఈ మేరకు ఆ దేశాలు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. నావల్నీ శరీరం నుంచి సేకరించిన నమూనాలను పరిశీలించగా, 'ఎపిబాటిడిన్' అనే శక్తివంతమైన న్యూరోటాక్సిన్ ఆనవాళ్లు ఉన్నట్లు ఈ దేశాలు ధృవీకరించాయి. చర్మం నుంచి ఈ విషాన్ని సేకరిస్తారు.








మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు-2026

ప్రకటన

ముఖ్య కార్యక్రమాలు

| | | |
|---|---|---|
| 15.02.2026 మహాశివరాత్రి | సాయంత్రం : 5.30 గం.లకు | ప్రభోత్సవం |
| | రాత్రి : 7.00 గం.లకు | నందివాహన సేవ |
| | రాత్రి : 10.00 గం.ల నుండి | శ్రీ స్వామి వారికి లింగోద్భవకాలం మహాన్యాసపూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, పాగాలంకరణ |
| | రాత్రి : 12.00 గం.లకు | శ్రీ స్వామి అమ్మవార్ల దివ్య కల్యాణ మహోత్సవం |
| 16.02.2026 | సాయంకాలం: 5.00 గం.లకు | రథోత్సవం |
| | రాత్రి : 8.00 గం.లకు | తెప్పోత్సవం |
| 17.02.2026 | ఉదయం : గం.9.45 లకు | పూర్ణాహుతి, కలశోద్వాసన, అవభృథం, వసంతోత్సవం, త్రిశూలస్నానం. |
| | సాయంత్రం : గం.6.00 గం.లకు | సదస్యం, నాగవల్లి, ఆస్థానసేవ |
| | రాత్రి : గం.7.30 లకు | ధ్వజావరోహణ |
| 18.02.2026 | రాత్రి : గం.7.30 లకు | అశ్వవాహన సేవ |
| | రాత్రి : గం. 8.30 లకు | పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంతసేవ |

శ్రీ స్వామి అమ్మవార్ల సేవలో...

పోతుగుంట రమేష్ నాయుడు
ధర్మకర్తల మండలి అధ్యక్షులు

యం. శ్రీనివాసరావు, యం.ఎ.,యం.ఇడి.,
స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ మరియు
కార్యనిర్వహణాధికారి


# శ్రీశైలం దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు



**శ్రీశైలం ఫిబ్రవరి 14(నంది పత్రిక)** మహాశివరాత్రిని పురస్కరించుకుని నవాహ్నిక దీక్షతో పదకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఏడవ రోజైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పూజలు జరిపించబడ్డాయి. తరువాత యాగశాల యందు శ్రీ చండీశ్వర స్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు, పారాయణలు చేయబడ్డాయి. అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, శివపంచాక్షరి, నిత్యహవనాలు, రుద్రహోమం, చండీహోమం, కార్యక్రమాలు శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా (14.02.2026) రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు గజవాహనసేవ జరిపించబడుతుంది. ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో గజవాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడుతాయి.

అదే విధముగా ఈ సాయంకాలం ప్రదోష కాల పూజలు, జపానుష్ఠానాలు, రుద్రపారాయణలు, హోమాలు జరిపించబడుతాయి.

**గజవాహన సేవ** మహాశివరాత్రి గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య నృత్యం, ముంభాయ్ డోల్ థేష్, విళక్కు, స్వాగత నృత్యం, వీరభద్రడోలు కుణిత, జాంజ్ పథక్ ( కర్ణాటక డోలు) కాళికా నృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలు సేవ, గౌరవనృత్యం, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం, గిరిజన చెంచు నృత్యం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయి



# అమరావతికి రూ.6 వేల కోట్లు

మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖకు బడ్జెట్‌లో రూ.14,538 కోట్లు కేటాయించారు. గతేడాది కేటాయించిన రూ.11,252 కోట్లు కంటే 3,286 కోట్లు అధికంగా కేటాయించారు. అమరావతి రాజధాని నిర్మాణానికి గతేడాది రూ.3,200 కోట్లు కేటాయిస్తే.. ఈసారి రూ.6వేల కోట్లు కేటాయించారు. తాగునీటి సరఫరా కోసం ఏఐఐబీ రుణాలకు రాష్ట్ర వాటాగా రూ.205 కోట్లు కేటాయించారు. మున్సిపల్ వార్డ్ సెక్రటరీసకు రూ.1397 కోట్లు, మున్సిపాలిటీ/కార్పొరేషన్ల ఏర్పాటుకు రూ.1265.73 కోట్లు, అన్న క్యాంటీన్లకు రూ.50 కోట్లు, మున్సిపల్ పాఠశాలల్లో మౌలిక వసతులకు రూ.10 కోట్లు కేటాయించారు.

# అభివృద్ధి, అందరికీ సంక్షేమమే లక్ష్యం

ఇంటర్నెట్ డెస్క్: 'ప్రతి అడుగులోనూ అభివృద్ధి, అర్హులైన వారందరికీ సంక్షేమం... ఈ లక్ష్యమే కూటమి ప్రభుత్వానికి రథ చక్రాలు. దీనిని ప్రస్ఫుటించేలా బడ్జెట్ రూపుదిద్దుకుంది. అన్ని రంగాలకు ప్రాధాన్యమిస్తూ, రాష్ట్ర భవిష్యత్తుకు బాటలు వేసేదిగా ఉంది. గత పాలకుల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ చేస్తున్న కృషి, చూపుతున్న చొరవ బడ్జెట్‌లో కనిపించాయి. జనసేన తరపున అభినందనలు తెలుపుతున్నాం.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com